అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

గురువారం 18-1-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 17 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు వెల : 6.50

కార్పొరేట్లే కారణం

పేదరికం, అసమానతలపై ఆక్స్‌ఫామ్ నివేదిక

- పెరుగుతున్న సంపన్నుల ఆదాయం
- కడు పేదరికంలోకి 60శాతం జనాభా

ప్రపంచంలో అత్యంత ధనవంతులైన ఐదుగురి సంపద 2020 నుండి రెట్టింపునకు పైగా పెరిగింది. అదే సమయంలో 4.8 బిలియన్ల మంది... అంటే జనాభాలో 60శాతం మంది మరింత పేదలుగా మారారు. ఈ లెక్కన చూస్తే ప్రపంచంలో ఏ ఒక్కరూ పేదరికంతో బాధపడకుండా ఉండాలంటే 229 సంవత్సరాలు పడుతుంది. ఈ మేరకు ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ ప్రచురించిన నివేదికను దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సు సందర్భంగా విడుదల చేశారు. 'ఈ అంతరాలను మేం గమనిస్తున్నాం. కోవిడ్, ద్రవ్యోల్బణం, యుద్ధం వంటి ప్రతికూల పరిణామాలతో కోట్లాది మంది ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. మరోవైపు బిలియనీర్ల సంపద ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతోంది. అసమానత అనేది యాధృచ్ఛికం కాదు. కార్పొరేట్ సంస్థలు అందరి ప్రయోజనాలను ఫణంగా పెట్టి మరింత సంపదను తమకు అందజేయాలని సంపన్న వర్గం కోరుకుంటుంది' అని ఆక్స్‌ఫామ్ తాత్కాలిక ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమితాబ్ బెహర్ ఓ ప్రకటనలో తెలిపారు.



న్యూఢిల్లీ : అభివృద్ధి చెందిన దేశాలకు, వర్ధమాన దేశాలకు మధ్య అసమానతల వ్యత్యాసం విపరీతంగా పెరిగింది. ప్రపంచ సంపదలో 69శాతం అభివృద్ధి చెందిన దేశాల వద్దే ఉంది. అలాగే బిలియనీర్ల సంపదలో కూడా 74శాతం ఆ దేశాలదే. ఒకప్పుడు సంపద వలసవాద, సామ్రాజ్యవాద దేశాలకే పరిమితమై ఉండేది. అయితే ఇప్పుడు వలసవాదం అంతరించిపోవడంతో వర్ధమాన దేశాలతో నయా వలసవాద సంబంధాలు మొదలయ్యాయి. దీంతో ఆర్థిక అసమానతలు శాశ్వతంగా అలాగే ఉండిపోయాయి. సంపన్న దేశాలకు అనుకూలంగా ఆర్థిక నిబంధనలు రూపొందాయి. బహుళజాతి కార్పొరేట్ సంస్థలు సంపదను సృష్టించి, సంపన్నులకే అందిస్తున్నాయి. ఇదిలా ఉండగా అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం అసమానతలు తిరిగి ప్రారంభమయ్యాయి. అట్టడుగు వర్గాలు, జాతుల సమూహాలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నాయి.

కార్పొరేట్ శక్తుల దురాశే కారణం

కార్పొరేట్ సంస్థల దురాశ అసమానతలకు దారి తీస్తోంది. ప్రపంచంలోని పది అతి పెద్ద కార్పొరేట్ సంస్థల్లో ఏడు ...13లో

చాలీచాలని ఆదాయంతో...

ప్రపంచంలో మెజారిటీ ప్రజలు సురక్షితం కాని, అనిశ్చిత పరిస్థితుల్లో గంటల తరబడి పనిచేస్తున్నప్పటికీ చాలీచాలని వేతనాలతో బతుకులు నెట్టుకొస్తున్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా 79.1 కోట్ల మంది కార్మికులు మెరుగైన వేతనాలు పొందలేకపోయారు. గత రెండు సంవత్సరాల కాలంలో వారు 1.5 ట్రిలియన్ డాలర్ల ఆదాయాన్ని కోల్పోయారు. ఇది ప్రతి కార్మికుడికి ఇరవై ఐదు రోజుల వేతనానికి సమానమని ఆక్స్‌ఫామ్ తెలిపింది. ధనికుల సంపద, కార్మికుల వేతనాల మధ్య వ్యత్యాసం బాగా పెరిగిపోతోంది. ఆరోగ్య, సామాజిక రంగాల్లో పనిచేస్తున్న ఓ మహిళా కార్మికురాలు 1,200 సంవత్సరాల్లో సంపాదించే మొత్తాన్ని ఓ ఫార్చ్యూన్ 100 కంపెనీ సీఈఓ కేవలం ఒకే ఒక్క సంవత్సర కాలంలోనే సంపాదిస్తాడు.

ఇతర ప్రాంతాలు ఎంతో ఈశాన్యమూ అంతే

- భారత్ జోడో న్యాయ్ యాత్రలో రాహుల్ గాంధీ



వివరాలు 13లో..

సీట్ల సర్దుబాటులో సమస్యల్లేవు

ఆర్జేడీ, జేడీయూ ప్రకటన


- విభేదాలు బీజేపీ సృష్టేనని ఆగ్రహం



వివరాలు 6లో..

సాగర్‌కు సీఆర్‌పీఎఫ్ భద్రత కొనసాగింపు

- బోర్డు పరిధిలోకి ప్రాజెక్టుల నిర్వహణ
- ఏపీ, తెలంగాణ అంగీకారం
- సాంకేతికాంశాలపై మరోసారి భేటీ



వివరాలు 3లో..

కోలుకుంటున్న తమ్మినేని

ఆందోళన అవసరం లేదు




ఏఐజీ ఆస్పత్రివద్ద మీడియాతో మాట్లాడుతున్న బివి రాఘవులు

- ఏఐజీ డాక్టర్ల బృందం నిరంతర పర్యవేక్షణ
- హైదరాబాద్‌కు సందర్శకులు రావొద్దు : సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు రాఘవులు
- డిప్యూటీ సీఎం సహా పలువురి పరామర్శ

వివరాలు 3లో..

కేరళలో తొలిసారిగా పాఠ్యపుస్తకాల్లో రాజ్యాంగ పీఠిక

తిరువనంతపురం : కేరళలో మొదటిసారిగా, సవరించిన స్కూలు పాఠ్యపుస్తకాల్లో దేశ రాజ్యాంగ పీఠిక చేర్చనున్నారు. పిల్లల మనసులోకి రాజ్యాంగ విలువలను పాదుకొల్పేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఒకటవ తరగతి నుండి 10వ తరగతి వరకు పాఠ్యపుస్తకాల్లో దీన్ని చేర్చాలని సీపీఐ(ఎం) నేతృత్వంలోని వామపక్ష



ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికార వర్గాలు బుధవారం తెలిపాయి. రాష్ట్ర సిలబస్ కమిటీ ఛైర్మన్ కూడా అయిన విద్యా శాఖ ...13లో

టీమిండియా సూపరో..సూపర్..

రెండు సూపర్ ఓవర్‌లో ఆఫ్ఘన్‌పై భారత్ గెలుపు

- రోహిత్ సెంచరీ, రింకు అర్ధసెంచరీ
- టి20 సిరీస్ క్లీన్‌స్వీప్



వివరాలు ఆటలులో..

రాష్ట్రంపై పెట్టుబడిదారుల ఆసక్తి

వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా పలు కంపెనీల ప్రతినిధులతో సీఎం రేవంత్ భేటీ...

- రూ.2 వేల కోట్లతో తెలంగాణలో ఆరాజెన్ విస్తరణ
- గ్రీన్‌ఫీల్డ్ డేటాసెంటర్ ఏర్పాటుకు వెబ్ వెర్క్స్ అంగీకారం
- రూ.12,400 కోట్లతో ఆదానీ గ్రూప్ ఒప్పందాలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు వేదికగా రాష్ట్రానికి పెట్టుబడుల కోసం సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. వివిధ అంతర్జాతీయ సంస్థలు, కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో భేటీ అవుతున్న ముఖ్యమంత్రి... తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఉందనే విషయాన్ని వారి దృష్టికి తీసుకెళుతున్నారు. తద్వారా వారిని ఒప్పించి, మెప్పించటం ద్వారా రకరకాల ప్రాజెక్టులను రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు ఆయా కంపెనీలు ముందుకొస్తున్నాయి. తాజాగా ఔషదాల ఆవిష్కరణ, అభివద్ధి సేవలను విస్తరించేందుకు ఆరాజెన్ లైఫ్ సైన్సెస్ రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులకు ముందుకొచ్చింది. రూ.2 ...6లో

వంద రోజులు కాలేదని ఆగుతున్నాం..

లేకుంటే కాంగ్రెస్‌ను చీల్చి చెండాడే వాళ్లం

- కార్యకర్తల అభిప్రాయాల మేరకే పార్టీ : మాజీ మంత్రి హరీశ్ రావు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కార్యకర్తలు ఏది కోరుకుంటున్నారో రాబోయే రోజుల్లో అదే జరుగుతుందనీ, వారి అభిప్రాయం మేరకే పార్టీ పని చేస్తుందని మాజీ మంత్రి టి.హరీశ్‌రావు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో నాగర్‌కర్నూల్ పార్లమెంటు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు వచ్చి 45 రోజులే అయిందనీ, లేకుంటే కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు ఆ పార్టీని చీల్చి చెండాడే వారమని తెలిపారు. ఓటమి నుంచి తేరుకుని నెల రోజులకే సమావేశాలు నిర్వహిస్తున్నామనీ, ఇప్పటికే 11 సమావేశాలు నిర్వహించామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు మారడానికి బలమైన కారణాలు ఉండనక్కర్లేదనీ, సోషల్ మీడియా దుష్ప్రచారాల కాలంలో అందుకు ప్రజలకు పనికొచ్చే అంశాలు కూడా ఉండనక్కర్లేదని ...13లో

ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె,గ్రామీణ బంద్



కార్పొరేట్, మతతత్వ విధానాలను తిప్పికొట్టాలి

- కేంద్ర,రాష్ట్ర,కార్మిక, ఉద్యోగ సంఘాల రాష్ట్ర సదస్సు పిలుపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతతత్వ విధానాలను తిప్పికొట్టేందుకు ప్రతిఒక్కరూ పూనుకోవాలనీ, ఫిబ్రవరి 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె, గ్రామీణబంద్‌ను జయప్రదం చేయడంలో భాగంగా మోడీ ప్రభుత్వ వైఫల్యాలను లక్షలాది కుటుంబాలకు చేరేలా ప్రచారం చేయాలని కేంద్ర, రాష్ట్ర కార్మిక, ఉద్యోగ సంఘాల రాష్ట్ర సదస్సు పిలుపునిచ్చింది. జనవరి 26న రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలతో కలసి జిల్లా కేంద్రాల్లో ట్రాక్టర్, మోటర్ బైక్ ర్యాలీలు నిర్వహించాలనీ, జనవరి 30 నుంచి ఫిబ్రవరి ఐదో తేదీ వరకు జిల్లా కేంద్రాల్లో ఐక్య సదస్సులు నిర్వహించాలని నిర్ణయించింది. బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ, హెచ్‌ఎంఎస్, ఐఎఫ్‌టీయూ, బీఆర్‌టీయూ, ఐఎఫ్‌టీయూ, టీఎన్‌టీయూసీ, ఐఎఫ్‌టీయూ, ఏఐటీయూటీయూసీ), వివిధ రంగాల ఉద్యోగ సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్ల ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించారు. దీనికి ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్‌డీ యూసుఫ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయకుమార్ యాదవ్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి రామచంద్రారెడ్డి, హెచ్‌ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెబ్బా రామారావు, కె. నర్సయ్య, అంజాద్, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సూర్యం, ...13లో

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా మహేశ్ కుమార్, బల్మూరి వెంకట్





ప్రకటించిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పోటీ చేసే ఇద్దరు అభ్యర్థుల పేర్లను కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ పేర్లను అధిష్టానం ఖరారు చేసింది. ఈ మేరకు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా మహేశ్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్ పేర్లను పార్టీ చీఫ్ ఖర్గే ఆమోదించినట్టు అందులో పేర్కొన్నారు.

- అద్దంకి దయాకర్‌కు షాక్

మొదటి నుంచి పార్టీ సీనియర్ నేత అద్దంకి దయాకర్ పేరు ప్రముఖంగా వినిపించింది. మంగళవారం నాడు పార్టీ పెద్దలు సైతం అద్దంకి దయాకర్‌కు ఫోన్ చేసి నామినేషన్ పత్రాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. దీంతో ఆయన అనుచరులు సంబరాలు చేసుకున్నారు. చివరి నిమిషంలో అధిష్టానం ఆయనకు షాక్ ఇచ్చింది. కొంత మంది సీనియర్ నేతలు, మంత్రులు కూడా అద్దంకికి ఎమ్మెల్సీ పదవి రాకుండా అడ్డుకున్నారనే ప్రచారం జరుగుతున్నది. కాగా.. గురువారం(18)తో నామినేషన్ల ప్రక్రియ ముగియబోతున్నది. అయితే ...13లో

హైకోర్టు తీర్పు తర్వాతే..

- గవర్నర్ కోటా ఎమ్మెల్సీల భర్తీ
- గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ కీలక నిర్ణయం

వివరాలు 3లో..



ధరణి లోపాల పుట్ట

సమస్యల పరిష్కారానికి కసరత్తు

- నిపుణులతో పాటు పార్టీల అభిప్రాయాలు కోరతాం :ధరణి కమిటీ సభ్యులు కోదండరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ధరణి పోర్టల్ వల్ల లక్షలాది మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నేత కోదండరెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో జరిగిన కమిటీ సమావేశ వివరాలను ఆయన మీడియాకు తెలిపారు. భూముల రికార్డుల సవరణ పేరుతో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ పోర్టల్‌లో ఉన్న 33 సమస్యలు ఆరేండ్లలో వందకు పైగా చేరాయని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం మేమడిగిన సమాచారాన్ని ఈ రోజు జరిగిన సమావేశంలో సీసీఎల్‌ఏ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారని వెల్లడించారు.

కమిటీపై పెద్ద బాధ్యత ఉందనీ, పొరపాటు జరిగితే రైతాంగానికి మళ్ళీ ఇబ్బందులు వచ్చే అవకాశం ఉన్నందున ఆచితూచి అడుగు వేస్తున్నామని చెప్పారు. నిపుణులతో పాటు రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నట్టు తెలిపారు. ధరణి స్థానంలో అప్పటి యూపీఏ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రపోజల్‌పై అధ్యయనం చేయనున్నట్టు చెప్పారు. ఏండ్లుగా పెండింగ్‌లో భూసమస్యలను పరిష్కరించేందుకు తమ కమిటీ అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ నెల 22న సీసీఎల్‌ఏ జరిగే భేటీ తరువాత పూర్తి వివరాలు వెల్లడిసామన్నారు.

గుడిసెవాసులపై అక్రమ కేసులు ఎత్తేయాలి



గత సర్కారు మోసంతోనే కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరించారు

- ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చేవరకూ పోరాటం : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య
- కరీంనగర్ జైలులో నాయకులను పరామర్శించిన పార్టీ రాష్ట్ర నాయకత్వం
- జగిత్యాలలో పేదలు, కార్యకర్తలతో సమావేశం

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి/జగిత్యాల టౌన్

'జగిత్యాల జిల్లాలో ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారిపైనా.. వారికి అండగా నిలిచిన నాయకులపైనా అక్రమంగా నమోదు చేసిన కేసులను బేషరతుగా ఎత్తేయాలి. రిమాండ్‌కు పంపిన వారిని వెంటనే విడుదల చేయాలి' అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య డిమాండ్ చేశారు. కరీంనగర్ జైలులో ఉన్న నాయకులను, గుడిసెవాసులను బుధవారం ఉదయం నాగయ్య సహా రాష్ట్ర, జిల్లా నాయకులు పరామర్శించారు. అనంతరం నగరంలోని ముకుందలాల్‌మిశ్రా భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో నాగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ మాట్లాడారు.

జగిత్యాలలో ఆర్నెల్లుగా సీపీఐ(ఎం), ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భూపోరాటం సాగుతోందని, జిల్లా కేంద్ర శివారులోని ప్రభుత్వ భూముల్లో పేదలు గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారని తెలిపారు. నిరుపయోగంగా ఉన్న సర్కారు స్థలంలో నిలువనీడ లేని పేదలను సమీకరించి గుడిసెలు ...13లో

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



మనువాదాన్ని మట్టుబెట్టాలి

- ప్రజాస్వామిక విలువలను కాపాడుకోవాలి
- రోహిత్ వేముల వర్ధంతిలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మనువాదుల మానసిక వేధింపుల వల్లే భావి మేధావి రోహిత్ వేముల బలి కాబడ్డాడని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు అన్నారు. మతోన్మాదుల వ్యవస్థీకృత హత్యగానే దాన్ని పరిగణించాలని కోరారు. మనువాదాన్ని మట్టుబెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాస్వామిక విలువలను పరిరక్షించడమే రోహిత్ వేములకు అర్పించే నివాళి అని చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని చిక్కడపల్లిలో ఎస్ఎఫ్ఐ డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యాలయం వద్ద రోహిత్ వేముల ఎనిమిదో వర్ధంతి కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్రపటానికి వివిధ ప్రజాసంఘాల రాష్ట్ర నాయకులతో కలిసి స్కైలాబ్‌బాబు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క మెట్టు ఎక్కుకుంటూ ఉన్నత విద్యాలయాల్లోకి ప్రవేశించిన దళిత విద్యార్థులను చదువుకు దూరం చేసేలా మనువాదులు మానసిక వత్తిళ్లకు గురిచేసి ఆత్మహత్యలకు ఉసిగొల్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగానే దేశవ్యాప్తంగా భావి మేధావులను పొట్టన పెట్టుకున్నారని విమర్శించారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం మార్క్స్, పూలే, అంబేద్కర్ భావజాలాలకు కేంద్రబిందువుగా ఉందన్నారు దీన్ని జీర్ణించుకోలేని మతోన్మాద ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ, బీజేపీ నేతలు మానసిక ఒత్తిళ్లకు గురిచేసి రోహిత్ వేములను వ్యవస్థీకృత హత్యకు పాల్పడ్డారని విమర్శించారు ఉన్నత విద్యాసంస్థలన్నీ ప్రగతిశీల అభ్యుదయ సామాజిక ఉద్యమ భావజాలాలకు కేంద్రంగా ఉండడాన్ని మనువాదులు ఓర్వలేకపోయారని చెప్పారు. జాతీయ విద్యా విధానం ముసుగులో దళిత పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే కుట్రలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పాల్పడుతున్నదని విమర్శించారు ప్రపంచ తత్వవేత్తలైన కారల్ మార్క్స్, లెనిన్‌లను గుంటూరు కారం సినిమాలో విలన్‌గా చూయించి, నరమాంసభక్షకుడు హిట్లర్‌ను హీరోగా చూపిస్తారా?అని ప్రశ్నించారు. బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందనీ, అట్టడుగు పేదలకు విద్యను దూరం చేస్తుందని విమర్శించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గద్దె దించాలని ఆయన పిలుపునిచ్చారు. డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, ఆర్ఎల్ మూర్తి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షులు మూడ్ శోభన్ మాట్లాడుతూ మనువాద విష సంస్కృతి ఉన్నత విద్యారంగాన్ని కలుషితం చేస్తున్నదని విమర్శించారు. మూఢవిశ్వాసాలు చాందస భావాలకు కేంద్రాలుగా విద్యాలయాలను కేంద్రంలోని బీజేపీ మారుస్తున్నదని చెప్పారు. స్వాతంత్ర పోరాట వీరుల వారసత్వాన్ని తుంగలో తొక్కుతూ స్వామీజీలు, బాబాలకు పెద్దపీట వేస్తున్నదని అన్నారు. విద్యార్థులు మూఢత్వంలో కొట్టుకుపోతే దేశాన్ని మధ్యయుగాల కాలంలోకి తీసుకెళ్లాలని కుట్రలు కుతంత్రాలు చేస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగంలోని ప్రజాస్వామిక హక్కులను భావ ప్రకటన స్వేచ్ఛను రక్షించుకోవాల్సిన బాధ్యత నేటి విద్యార్థి యువతరంపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్, కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ బాలపీరు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ శ్రీనివాస్, నవ తెలంగాణ బుక్ హౌస్ మేనేజర్ వి రఘు తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

ఎన్‌కోర్-ఆల్కమ్ అత్యాధునిక ప్లాంట్

- దేశంలో తొలి ఆటో రోబోటిక్ కేంద్రం



హైదరాబాద్: అల్యూమినియం డోర్స్, విండోస్ తయారీలో ఉన్న హైదరాబాద్ కంపెనీ ఎన్‌కోర్-ఆల్కమ్ గుజరాత్‌లోని సూరత్ వద్ద 1,80,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక ప్లాంటు నెలకొల్పుతోన్నట్లు ప్రకటించింది. ఈ ప్లాంటు కోసం కంపెనీ సుమారు రూ.60 కోట్లు వెచ్చిస్తోన్నట్లు వెల్లడించింది. అల్యూమినియం డోర్స్, విండోస్ విభాగంలో భారత్‌లో తొలి ఆటో రోబోటిక్ ఫెసిలిటీ ఇదేనని ఎన్‌కోర్-ఆల్కమ్ ఫౌండర్, సిఎండి అవుతు శివ కోటి రెడ్డి తెలిపారు. జర్మనీ సాంకేతికతతో రోజుకు 30వేల చదరపు అడుగుల తయారీ సామర్థ్యంతో మార్చికల్లా ఈ కేంద్రం అందుబాటులోకి రానుందన్నారు. పోటీ కంపెనీలతో పోలిస్తే తమ ఉత్పత్తులు 300 శాతం మెరుగ్గా ఉంటాయన్నారు. తమకు 60 కంపెనీలు క్లయింట్లుగా ఉన్నాయన్నారు. హైదరాబాద్ హెచ్ఐసిసిలో జనవరి 19 నుంచి జరిగే ఏస్‌టెక్ ట్రేడ్ ఫెయిర్‌లో వినూత్న ఉత్పత్తులను ప్రదర్శిస్తామని ఆల్కమ్ డైరెక్టర్ జయంతి భాయ్ మనుభాయ్ తెలిపారు.

కరెన్సీల్లో కువైట్ దినార్ టాప్

- 15వ ర్యాంక్‌లో రూపాయి
- ఫోర్బ్స్ బలమైన కరెన్సీల జాబితా వెల్లడి



న్యూఢిల్లీ : ప్రపంచంలో అత్యంత బలమైన కరెన్సీల జాబితాలను ఫోర్బ్స్ విడుదల చేసింది. ఇందులో కువైటీ దినార్ అత్యధిక విలువతో అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఒక్క దినార్ విలువ భారత కరెన్సీలో రూ.270.23కు (3.25 డాలర్లు) సమానంగా ఉండటం విశేషం. 2024 జనవరి 10 నాటికి ఉన్న విలువల ఆధారంగా ఫోర్బ్స్ ఈ జాబితాను రూపొందించింది. భారత కరెన్సీ రూపాయి 15వ స్థానంలో ఉంది. ఒక్క డాలర్‌కు రూ.82.9 సమానంగా ఉంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ 5వ స్థానంలో ఉందని పాలక వర్గాలు గొప్పగా చెబుతున్నప్పటికీ రూపాయి విలువ మాత్రం రెండంకెల స్థాయి ర్యాంకింగ్‌లో ఉండటం గమనార్హం. బహ్రెయినీ దినార్ రూ.220.4 (2.65 డాలర్లు)తో రెండో స్థానంలో ఉంది. ఆ తర్వాత వరుస స్థానాల్లో ఒమన్ రియాల్ (రూ.215.84 లేదా 2.60 డాలర్లు), జోర్డాన్ దినార్ (రూ.117.10 లేదా 1.141 డాలర్లు), జిబ్రాల్టర్ పౌండ్ (రూ.105.52 లేదా 1.27 డాలర్లు), బ్రిటిష్ పౌండ్ (రూ.105.54 లేదా 1.27 డాలర్లు), కేమన్ దీవుల డాలర్ (రూ.99.76 లేదా 1.20 డాలర్లు), స్విస్ ఫ్రాంక్ (రూ.97.54 లేదా 1.17 డాలర్లు), యూరో (రూ.90.80 లేదా 1.09 డాలర్లు), అమెరికన్ డాలర్ (రూ.82.9)గా ఉన్నాయి. 1960 నుంచి కూడా కువైటీ దినార్ ప్రపంచంలోనే అత్యంత విలువైన కరెన్సీగా కొనసాగుతోంది. స్థిరమైన ఆర్థిక వ్యవస్థను కలిగి ఉండటం వల్లనే కువైట్ దినార్ అత్యంత విలువైన కరెన్సీగా కొనసాగుతోందని తెలిసింది. ఐక్యరాజ్యసమితి ప్రపంచంలోని 180 కరెన్సీలను అధికారికంగా గుర్తించింది. ఆయా దేశాల ఎగుమతులు, దిగుమతులు, ఫారెక్స్ రిజర్వులు, బంగారు నిల్వలు, రోజువారీ వాణిజ్యం ఆధారంగా నిత్యం కరెన్సీ విలువ మారుతోంది. ఈ జాబితాలో అమెరికా డాలర్ పదో స్థానంలో ఉండడం గమనార్హం.

సీపీఆర్ సంస్థ ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రద్దు

- కేంద్ర హోం శాఖ నిర్ణయం
- తప్పుపట్టిన విద్యావేత్తలు, పరిశోధకులు



న్యూఢిల్లీ : సెంటర్ ఫర్ పాలసీ రిజిస్ట్రేషన్ (సీపీఆర్) సంస్థకు గతంలో మంజూరు చేసిన విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సీఆర్ఏ) రిజిస్ట్రేషన్‌ను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అధికారికంగా రద్దు చేసింది. సీపీఆర్ సంస్థకు చెందిన ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్‌ను గత సంవత్సరం ఫిబ్రవరిలోనే సస్పెండ్ చేశారు. ఇప్పుడు రిజిస్ట్రేషన్ ను రద్దు చేశామని ఈ నెల 10న సీపీఆర్‌కు సమాచారం అందింది. అయితే ఈ విషయంలో తగిన న్యాయం పొందేందుకు చట్టపరమైన అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నామని సీపీఆర్ అధ్యక్షులు యామినీ అయ్యర్ తెలిపారు. 2022 సెప్టెంబరులో సీపీఆర్, ఆక్స్‌ఫామ్ ఇండియా సహా పలు ఎన్జీఓల కార్యాల యాలపై ఆదాయపన్ను శాఖ అధికారులు దాడులు చేశారు. సోదాల తర్వాత తనకు అందిన నోటీసుల న్నింటికీ తగిన రీతిలో స్పందించానని సీపీఆర్ తెలిపింది. అయితే విద్యా కార్యక్రమాల కోసం విదేశీ నిధులు పొందేందుకు సీపీఆర్‌ను అనుమతించా మని, కానీ ఎఫ్‌సీఆర్ఏ నిధులను ఆ సంస్థ దుర్వినియోగం చేసిందని గత సంవత్సరం ఫిబ్రవరి 27న కేంద్ర హోం శాఖ ఆరోపించింది. ఈ వ్యవహారంలో న్యాయపరమైన పోరాటాలు చేస్తున్నప్పటికీ సీపీఆర్‌పై కేంద్ర ప్రభుత్వం చర్యలకు దిగడాన్ని ప్రపంచవ్యాప్తంగా పలువురు విద్యావేత్తలు, పరిశోధకులు తప్పుపట్టారు. ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన, విశ్వసనీయమైన విధాన పరిశోధనా సంస్థల్లో సీపీఆర్ ఒకటని వారు గుర్తు చేశారు. సీపీఆర్‌కు వ్యతిరేకంగా ఆదాయపన్ను శాఖ చేపట్టిన చర్యలపై గతంలో జోక్యం చేసుకున్న ఢిల్లీ హైకోర్టు, సుప్రీంకోర్టు వాటిని తాత్కాలికంగా నిలిపివేశాయి. ఐటీ శాఖ ఆదేశాలకు వ్యతిరేకంగా సీపీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రస్తుతం ఢిల్లీ హైకోర్ట్ విచారణ జరుపుతోంది.

ఎలక్ట్రానిక్ ఆధారాల ప్రతులు ఇవ్వరేం ?: సుప్రీం

న్యూఢిల్లీ : భీమా కోరేగావ్ కేసులో నిందితుడైన మానవ హక్కుల కార్యకర్త గౌతమ్ నవ్‌లాఖాకు ఎలక్ట్రానిక్ ఆధారాలకు సంబంధించిన ప్రతులను ఎందుకు ఇవ్వడం లేదని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)ను సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఆ పత్రాల ఆధారంగానే ఎన్ఐఏ దర్యాప్తు జరుపుతోందని, అయితే వాటి ప్రతులను నిందితుడికి అందజేయడంలో ఆ సంస్థ విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు అనేక ఆదేశాలు జారీ చేసినప్పటికీ సీఆర్‌పీసీలోని సెక్షన్ 207ను దర్యాప్తు సంస్థ ఖాతరు చేయడం లేదని ప్రత్యేక న్యాయమూర్తి రాజేష్ కటారియా తప్పుపట్టారు. ప్రాసిక్యూషన్ ఏ ఆధారాలను బట్టి విచారణ జరుపుతోందో వాటి ప్రతులను నిందితులకు అందజేయాలని ఈ సెక్షన్ నిర్దేశిస్తోంది. పూనే సమీపంలోని ఓ గ్రామంలో 2018లో జరిగిన కుల ఘర్షణల కేసులో (భీమా కోరేగావ్ కేసు) నవ్‌లాఖాను నిందితుడిగా చేర్చారు. ఈ కేసులో ఆయనతో పాటు మొత్తం 16 మందిని చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద అరెస్ట్ చేశారు. గత సంవత్సరం డిసెంబర్ 19న బాంబే హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసినప్పటికీ దానిపై స్టే ఇచ్చింది. విచారణ అధికారులు తన వద్ద నుండి స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ పరికరాలకు సంబంధించిన ఆధారాల ప్రతులను తనకు అందజేసేలా ఎన్ఐఏను ఆదేశించాలని నవ్‌లాఖా కోర్టును అభ్యర్థించారు.

కోలుకుంటున్న తమ్మినేని

ఆందోళన అవసరం లేదు

- ఏఐజీ డాక్టర్ల బృందం నిరంతర పర్యవేక్షణ
- హైదరాబాద్‌కు సందర్శకులు రావొద్దు: సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు రాఘవులు
- డిప్యూటీ సీఎం సహా పలువురి పరామర్శ





నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వేగంగా కోలుకుంటున్నారని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. ఆయన ఆరోగ్యంపై ఎలాంటి ఆందోళన అవసరం లేదని చెప్పారు. గుండె, కిడ్నీ, ఊపిరితిత్తుల సంబంధిత సమస్యతో బాధపడుతున్న తమ్మినేనిని మంగళవారం హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చేర్పించిన విషయం తెలిసిందే. బుధవారం రాఘవులు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్యం గురించి డాక్టర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం రాఘవులు మీడియాతో మాట్లాడుతూ ఆయన ఆరోగ్యం వేగంగా మెరుగుపడుతున్నదని చెప్పారు. రెండు రోజుల్లో పూర్తిగా కోలుకుంటారని డాక్టర్లు చెప్తున్నారని అన్నారు. ఆయన కోలుకోవడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. బీపీ స్థిరంగా ఉందనీ, మూత్ర పిండాలు, గుండె సాధారణ స్థితిలో ఉన్నాయని వివరించారు. అయితే సందర్శకులు ఎక్కువగా వస్తున్నారనీ, అలా రావడం వైద్యులకు, ఆయనకు ఇబ్బందికరంగా మారిందని చెప్పారు. ఆయన త్వరగా కోలుకోవాలంటే సందర్శకుల సంఖ్య ఎంత తక్కువుంటే అంత మంచిదని అన్నారు. శ్రేయోభిలాషులు, మిత్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన ఆరోగ్యం గురించి ఆందోళన పడొద్దని అన్నారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ మాట్లాడుతూ తమ్మినేని త్వరగా కోలుకుంటారని అన్నారు. అందుకోసం ఏఐజీ డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చెప్పారు. తమ్మినేని ఆరోగ్యం గురించి సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాశ్‌కరత్, విజయరాఘవన్ అడిగి తెలుసుకుంటున్నారని వివరించారు. డాక్టర్లతో సంప్రదిస్తు న్నారని చెప్పారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ తమ్మినేని ఆరోగ్యం స్థిరంగా ఉందన్నారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. త్వరగా కోలుకుంటారనీ, ప్రజాజీవితంలోకి తిరిగి వస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

డిప్యూటీ సీఎం సహా పలువురి పరామర్శ

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, కాంగ్రెస్ సీనియర్ నేత, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి ఫోన్ చేసి తమ్మినేని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎంపీలు వి హనుమంతరావు, పి మధు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఏఐజీ ఆస్పత్రికి వచ్చి తమ్మినేనిని పరామర్శించారు. ఆస్పత్రికి వచ్చి పరామర్శించిన వారిలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, డిజి నరసింహారావు, పి ప్రభాకర్, మల్లు లక్ష్మితోపాటు పలువురు రాష్ట్ర నాయకులున్నారు.

ఆరోగ్య బులెటిన్ విడుదల

'తమ్మినేని వీరభద్రం ప్రాథమిక చికిత్సకు స్పందిస్తున్నారు. ఆయన ఆరోగ్యం స్థిరంగా ఉంది. కొద్దిపాటి మందుల సహాయంతో బీపీ స్థిరంగా ఉంది. మాట్లాడిస్తుంటే స్పందిస్తున్నారు. తదుపరి 24-48 గంటలు చాలా కీలకమైనవి. ఆస్పత్రి క్రాస్ ఫంక్షనల్ వైద్యుల బృందం ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూనే ఉన్నది. అందుకనుగుణంగా నిరంతర వెంటిలేటర్ అవసరంతో సహా భవిష్యత్ చికిత్సను కొనసాగిస్తారని వైద్యులు నిర్ధారించారు.'అని ఏఐజీ ఆస్పత్రి ఆరోగ్య బులెటిన్‌లో బుధవారం వెల్లడించింది.



హైకోర్టు తీర్పు తర్వాతే.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల భర్తీ

- గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ కీలక నిర్ణయం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైకోర్టులో వివాదం తేలే వరకు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేయకూడదని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ నిర్ణయించారు. ఖాళీల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు చేస్తే వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని గవర్నర్ స్పష్టంచేశారు. ఈమేరకు గవర్నర్ ప్రెస్ సెక్రటరీ పేరుతో బుధవారం ఒక ప్రకటన విడుదలైంది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్, కె. సత్యనారాయణను నామినేట్ చేయాలని గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రతి పాదించింది. అయితే, ఆ ఇద్దరికీ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియామకమయ్యేందుకు తగిన అర్హతలు లేవంటూ గవర్నర్ ఆ ప్రతిపాదనలను తిరస్కరించారు. గవర్నర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ వారిద్దరూ వేర్వేరుగా హైకోర్టులో రిట్ పిటిషన్లు వేశారు. ఈ పిటిషన్ల విచారణ అర్హతపై ఈనెల 24న హైకోర్టులో విచారణ జరగనుంది. హైకోర్టులో రిట్ పిటిషన్లు పెండింగ్‌లో ఉండటంతో పాటు పెద్దమనుషుల ఒప్పందంపై న్యాయస్థానం చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు రాజ్‌భవన్ వర్గాలు వెల్లడించాయి.



'గణతంత్ర' ఏర్పాట్లపై సీఎస్ రివ్యూ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 26వ తేదీ పబ్లిక్ గార్డెన్స్‌లో ఈ వేడుకలు జరగనున్నాయి. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె కోరారు. పబ్లిక్ గార్డెన్స్‌లో గవర్నర్ జాతీయ జెండాను ఆవిష్కరిస్తారని తెలిపారు. భద్రతా బందోబస్తుతో పాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజ్‌భవన్, సచివాలయం, శాసనసభ, హైకోర్టు సహా ముఖ్యమైన అన్ని ప్రభుత్వ భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఆర్‌అండ్‌బి శాఖను ఆదేశించారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులకు చెప్పారు.

అంబులెన్స్‌లు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ఆరోగ్యశాఖకు సూచించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణ, ఆహ్వానితులందరికీ తాగునీటి సరఫరా చేపట్టాలని పురపాలకశాఖ అధికారులకు చెప్పారు. సమావేశంలో డీజీపీ రవిగుప్తా, పొలిటికల్ సెక్రటరీ రఘునందన్‌రావు, హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జితేందర్, ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, గవర్నర్ సెక్రటరీ సురేంద్ర మోహన్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌తో పాటు ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యేపై కేసు

- ప్రజాభవన్ వద్ద బారీకేడ్లను ఢీకొట్టిన కేసు

నవతెలంగాణ-బంజారాహిల్స్

గతేడాది డిసెంబర్‌లో ప్రజాభవన్ వద్ద బారీకేడ్లను కారు ఢీకొట్టిన కేసులో బుధవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌పై కేసు నమోదైంది. తన కొడుకు సాహిల్ అలియాస్ రాహిల్‌ను కేసు నుంచి తప్పించేం దుకు.. అతను దుబాయ్‌కి పారిపోయేందుకు సహకరించినందుకు షకీల్ పేరును పోలీసులు ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. సాహిల్ దుబాయ్ పారిపో యేందుకు మొత్తం పది మంది సహాయం చేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. మరో ముగ్గురిని అరెస్టు చేశారు. ఇప్పటి వరకు మొత్తం ఐదుగురిని అరెస్టు చేశారు. ఇందులో షకీల్ కూడా తన కొడుకు కోసం సహకరించినట్టు దర్యాప్తులో గుర్తించారు. ఈ మేరకు అతనిపై కేసు నమోదు చేశారు. అలాగే రాహిల్‌పై ఇప్పటికే లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. అతన్ని దుబాయ్ నుంచి రప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిసింది.

దేశ ప్రజాస్వామ్య, లౌకిక స్వభావాన్ని కాపాడేందుకు పోరాటాలు

సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి

- 'జ్యోతిబసు సెంటర్ ఫర్ సోషల్ స్టడీస్ అండ్ రీసెర్చ్' భవనానికి శంకుస్థాపన

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశ ప్రజాస్వామ్య, లౌకిక స్వభావాన్ని కాపాడేందుకు పోరాటాన్ని ఉధృతం చేయాలని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ కమ్యూనిస్టు నేత, ప్రజా నాయకుడు జ్యోతిబసు 15వ వర్ధంతి సందర్భంగా బుధవారం జ్యోతిబసు నగర్ (న్యూటౌన్)లో 'జ్యోతిబసు సెంటర్ ఫర్ సోషల్ స్టడీస్ అండ్ రీసెర్చ్' భవనానికి శంకుస్థాపన చేశారు. సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీం, లెఫ్ట్ ఫ్రంట్ చైర్మెన్ బిమన్ బోస్, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు సూర్యకాంత్ మిశ్రా, రామచంద్రడోమ్ తదితరులు జ్యోతిబసు స్మృతికి నివాళులర్పించారు. అనంతరం నేతలంతా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ సందేశం పంపారు. అలాగే నోబెల్ బహుమతి గ్రహీత, ఆర్థికవేత్త అభిజిత్ బెనర్జీ, ఆర్థికవేత్తలు అమియా బాగ్చి, ప్రభాత్ పట్నాయక్, జర్నలిస్టు పి. సాయినాథ్ సందేశాలను పంపారు.

'లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణలో సవాళ్లు' అనే అంశంపై జరిగిన సదస్సులో సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మాట్లాడారు. లౌకిక ప్రజాస్వామ్య భారతదేశాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. "జ్యోతిబసు కలలుగన్న భారతదేశానికి వ్యతిరేకంగా దేశం నడుస్తోంది. జనవరి 22న సంఘ్ పరివార్ స్వతంత్ర భారత చరిత్రలో చక్రం తిప్పే ప్రయత్నం చేస్తుంది. రామ మందిరాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటుంది. ప్రజల విశ్వాసాలతో రాజకీయం చేస్తుంది. ఇది రాజ్యాంగానికి పూర్తిగా వ్యతిరేకం. అయినా రాజకీయ ప్రయోజనాలే లక్ష్యంగా చర్యలకు ఉపక్రమిస్తుంది" అని విమర్శించారు. యూఏపీఏ, ఈడీ, సీబీఐ వ్యతిరేకిస్తే ఎంపీలను సస్పెండ్ చేస్తున్నారని విమర్శించారు. మహ్మద్ సలీం మాట్లాడుతూ ప్రస్తుతం విద్య, చరిత్రపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా పరిశోధనల కోసం ఈ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రం వివిధ సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై పని చేస్తుందని ఆయన చెప్పారు. కేంద్రం, రాష్ట్రాలు రెండూ ఏకకేంద్ర పాలనా వ్యవస్థకు అనుకూలంగా ఉన్నాయని విమర్శించారు. కేంద్రీకరణకు వ్యతిరేకంగా వికేంద్రీకరణ ధ్యేయంగా జ్యోతిబసు నాయకత్వంలో రాష్ట్రం నడిచిందని గుర్తు చేశారు.





రాజ్యాంగ సంస్థల పరిరక్షణలో జ్యోతిబసు కీలక పాత్ర: పినరయి విజయన్

అనంతరం సమావేశాన్ని ట్రస్టు చైర్మెన్ బిమన్ బసు ప్రారంభిస్తూ కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పంపిన సందేశాన్ని ఆయన చదివి వినిపించారు.

ప్రధాని కేరళ పర్యటన కారణంగా విజయన్ ఈ కార్యక్రమానికి రాలేకపోయారని తెలిపారు. విజయన్ తన సందేశంలో జ్యోతిబసు రాజకీయ జీవితం నుండి పాఠాలు నేర్చుకోవాలని, వర్తమానానికి దిశానిర్దేశం చేయాలని పేర్కొన్నారు. దివంగత జ్యోతిబసు రాజకీయ జీవితాన్ని ప్రస్తావిస్తూ, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్య, బాబ్రీ మసీదు కూల్చివేత తరువాత బెంగాల్‌లో మతపరమైన హింసాత్మక సంఘటనలు జరగకుండా నిరోధించడంలో జ్యోతిబసు పాత్రను వివరించారు. ఇందిరాగాంధీ మరణానంతరం దేశమంతా అల్లర్లు చెలరేగినప్పుడు, బాబ్రీ విధ్వంసం తరువాత దేశమంతటా మతోన్మాద విషంవ్యాపించి నప్పుడు బెంగాల్ ముఖ్యమంత్రి జ్యోతిబసు వాటిని అడ్డుకున్నారని కేరళ ముఖ్య మంత్రి సందేశంలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒక్క మత హింసాకాండ జరగడానికి అనుమతిం చలేదని గుర్తు చేశారు. రాజ్యాంగ సంస్థలను పరిరక్షిం చడంలో ఆయన కీలక పాత్ర పోషిం చారని తెలిపారు.

జ్యోతిబసు మాకు రోల్ మోడల్: నితీష్ కుమార్

అనంతరం బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ పంపిన సందేశాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీమ్ చదివి వినిపించారు. ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోవడానికి గురుగోవింద్ సింగ్ జన్మదిన వేడుకలు కారణమని నితీష్ తన సందేశంలో పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లో జ్యోతిబసు నాయకత్వంలో పంచాయతీరాజ్, వెనుకబడిన ప్రజల సాధికారత గురించి ఆయన తన సందేశంలో ప్రస్తావించారు. బెంగాల్ ముఖ్యమంత్రిగా జ్యోతిబసు గ్రామాల అభివృద్ధికి, పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి త్రిస్టార్ పంచాయతీని నిర్వహించి యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. జ్యోతిబసు మాకు రోల్ మోడల్ అని తెలిపారు. నోబెల్ బహుమతి గ్రహీత ఆర్థికవేత్త అభిజిత్ బెనర్జీ, ఆర్థికవేత్తలు అమియా బాగ్చి, ప్రభాత్ పట్నాయక్, జర్నలిస్టు పి సాయినాథ్ పంపిన సందేశాలను సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు దేబాషిస్ చక్రవర్తి చదివి వినిపించారు.

సాగర్‌కు సీఆర్‌పీఎఫ్ భద్రత కొనసాగింపు

బోర్డు పరిధిలోకి ప్రాజెక్టుల నిర్వహణ

- ఏపీ, తెలంగాణ అంగీకారం
- సాంకేతికాంశాలపై మరోసారి భేటీ



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కృష్ణా బేసిన్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య ఉమ్మడిగా ఉన్న నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టును పూర్తిగా కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)కు అప్పగించాలని రెండు తెలుగు రాష్ట్రాలను కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆదేశించింది. నెల రోజుల్లోగా ప్రాజెక్టుల అప్పగింత ప్రక్రియను పూర్తి చేసేలా ఇరు రాష్ట్రాలు సహకరించాలని సూచించింది. ఇందుకు సంబంధించిన ప్రక్రియను వారం రోజుల్లోగా ప్రారంభించాలని స్పష్టం చేసింది. ఇకపై రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపిణీ వివాదాలకు ముగింపు పలికేలా ప్రాజెక్టుల నియంత్రణ, నిర్వహణ పూర్తిగా బోర్డు చేతుల్లోనే ఉంటుందని పేర్కొంది.

ఇటీవల ఏపి, తెలంగాణ రాష్ట్రాల మధ్య నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వహణ విషయంలో వివాదాలు తలెత్తిన నేపథ్యంలో ఇరు రాష్ట్రాల ముఖ్యకార్యదర్శులు, ఇంజినీర్లతో బుధవారం న్యూఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో జలశక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జలవనరుల శాఖల ముఖ్యకార్యదర్శులు శశిభూషణ్‌కుమార్, రాహుల్‌బొజ్జ, ఇంజినీర్ ఇన్ చీఫ్(ఈఎన్‌సి)లు బి నారాయణరెడ్డి, సి మురళీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండు ప్రాజెక్టుల నిర్వహణ, నియంత్రణ అంశాలపై మూడు గంటల పాటు చర్చించారు. రెండు రాష్ట్రాల ఇంజినీర్లు తమతమ అభిప్రాయాలు, వాదనలను కేంద్ర జలశక్తిశాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ ఎదుట వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు భద్రత సహా కార్యకలాపాలను సీఆర్‌పీఎఫ్‌కు అప్పగించాలని కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి ఆదేశించారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ అంతా ఏపీ ప్రభుత్వం చేతుల్లో ఉందని జలశక్తి శాఖ కార్యదర్శి దష్టికి తెలంగాణ అధికారులు తీసుకెళ్లారు. అయితే నాగర్జునసాగర్ వ్యవహారంపై చర్చించాలని జలశక్తి శాఖ కార్యదర్శి సూచించారు. నాగార్జునసాగర్ నిర్వహణ అంతా కేఆర్ఎంబీకి అప్పగించే విషయమై తమ,తమ రాష్ట్ర పభుత్వాలతో చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటామని ఇరు రాష్ట్రాల అధికారులు తెలిపారు. విద్యుత్ ప్రాజక్టులు సహా ప్రాజెక్టు పరిధిలో ఉన్న అవుట్‌లెట్స్, సాంకేతిక పరిమితులు తదితర అంశాలపై కూడా నిర్ణయం తీసుకోవాల్సి ఉందని ఇరు రాష్ట్రాల అధికారులు తెలిపారు.

ఏ ఏ అవుట్‌లెట్స్ ఎవరి పరిధిలో ఉండాలో కూడా తేలాల్సి ఉందని రెండు రాష్ట్రాల అధికారులు తెలిపారు. సాంకేతిక అంశాలపై ఇరు రాష్ట్రాల చీఫ్ ఇంజినీర్లతో కూర్చుని ఒక నిర్ణయానికి రావాలని జలశక్తి శాఖ కార్యదర్శి ఆదేశించారు. ప్రస్తుతం కొనసాగుతున్న సీఆర్‌పీఎఫ్ పెట్రోలింగ్‌ను యధాతథంగా ఉంచాలని రెండు రాష్ట్రాల అధికారులు, జలశక్తి అధికారులు ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. సాంకేతిక విషయాలపై ఇరు రాష్ట్రాలు ఏకాభిప్రాయంతో నివేదిక పంపిన తరువాత మరోసారి భేటీ ఉంటుందని జలశక్తి శాఖ కార్యదర్శి చెప్పినట్టు అధికారులు తెలిపారు.

నాగార్జునసాగర్‌లో నవంబర్ 29కి ముందున్న నిర్వహణ విధానాన్నే కొనసాగించాలని తెలంగాణ ఇంజినీర్లు కోరారు. అయితే ఈ ప్రతిపాదనను ఏపి ఇంజినీర్లు అభ్యంతరం వ్యక్తం చేసినట్టు తెలిసింది. గేట్ల నిర్వహణను తెలంగాణ చేతిలో పెడితే నీటి విడుదల అంశంలో ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారనీ, ఏపికి నీటి విడుదల సమయంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తేలా వ్యవహరిస్తున్నారని కేంద్ర కార్యదర్శి దష్టికి తీసుకెళ్లారు. దీనిపై జోక్యం చేసుకున్న జలశక్తి శాఖ కార్యదర్శి వివాదం సాగర్ నుంచి మొదలైనందున మొదటగా దానిని పూర్తిగా బోర్డు నియంత్రణకు అప్పగించాలన్నారు.

దీన్ని తెలంగాణ ఇంజినీర్లు వ్యతిరేకించారు. ఉంటే రెండు ప్రాజెక్టులు పూర్తిగా బోర్డు నియంత్రణలోనే ఉండాలనీ, కేవలం సాగర్ ఒక్కదాన్ని అయితే తాము అంగీకరించబోమని స్పష్టంచేశారు. దీనిపై జోక్యం చేసుకున్న కేంద్ర కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, 2021లో సవరించిన గెజిట్ మేరకు రెండు ప్రాజెక్టులు, కాలువలు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, సరఫరా చేసే వ్యవస్థలు, కార్యాలయాల ప్రాంగణాలు, సమగ్ర ప్రాజెక్టు నివేదికలు, ఫర్నీచర్‌తోసహా అన్నింటినీ బోర్డులు తన అధీనంలోకి తీసుకుని రోజు వారీ వాటి నిర్వహణ బాధ్యతలను చేపడుతాయనీ, వాటి పరిధిలో పనిచేసే రెండు రాష్ట్రాల ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో సహా అందరూ బోర్డు పర్యవేక్షణలోనే పనిచేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ ప్రాజెక్టులకు సీఐఎస్ఎఫ్ బలగాలతో భద్రత కల్పించబడుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టులను పూర్తిగా బోర్డుకు అప్పగించేందుకు ఇరు రాష్ట్రాలు సహకరించాలనీ, దీనికి సంబంధించిన ప్రక్రియ వారంలోనే శ్రీకారంచుట్టాలని ఆదేశించారు. నెల రోజుల్లోనే అప్పగింతల ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. దీనికి ఏపి, తెలంగాణ రెండు రాష్ట్రాలు సమ్మతించినట్టు తెలిసింది.

నేను రాలేను..

- అయోధ్యకు ఆహ్వానాన్ని తిరస్కరించిన అంబేద్కర్ మనవడు
- మత సంబంధమైన కార్యక్రమాన్ని రాజకీయ ప్రచారంగా మార్చారు..



ముంబయి : అయోధ్యలో ఈ నెల 22న జరగబోయే రామాలయ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి రావాల్సిందిగా వచ్చిన ఆహ్వానాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మనవడు, మాజీ ఎంపీ, ప్రముఖ న్యాయవాది ప్రకాశ్ అంబేద్కర్ తిరస్కరించారు. ఇది బిజెపి-ఆర్‌ఎస్ఎస్ కార్యక్రమమైనందున ఈ కార్యక్రమానికి తాను హాజరు కాలేనని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మత సంబంధమైన కార్యక్రమాన్ని రాజకీయ ప్రచారంగా మార్చారని ఆయన వ్యాఖ్యానించారు. దురాశ, స్వప్రయోజనాలు దేశ ప్రయోజనాల కన్నా మిన్న అని పార్టీలు భావించిన పక్షంలో మన స్వాతంత్ర్యం మరోసారి ప్రమాదంలో పడుతుందని, బహుశా శాశ్వతంగా కోల్పోయే ప్రమాదం కూడా వుంటుందని తన తాతగారు బి.ఆర్.అంబేద్కర్ ఆనాడే హెచ్చరించారని గుర్తు చేశారు. తన తాతగారు వ్యక్తం చేసిన భయాందోళనలు ఈనాడు నిజమయ్యాయని అన్నారు.

యూరియా కోసం క్యూలైన్లలో రైతులు

మార్పు అంటే ఇదేనా?: మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో యూరియా కోసం రైతులు క్యూలైన్లలో నిలబడుతున్నారనీ, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన మార్పు ఇదేనా? అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో విద్యుత్ సరఫరా సరిగ్గాలేక, రైతుకు పెట్టుబడి సాయం అందక, పంటలకు నీళ్లివ్వక సాగు విస్తీర్ణం తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కీలక విషయాలపై ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. యాసంగి వ్యవసాయ ప్రణాళిక ఏమిటో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. పోలీస్ పహారాలో యూరియా బస్తాలను పంపిణీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దావోస్‌లో సీఎం రేవంత్ తెలంగాణ పరువు తీసేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.





ఆ తీర్పు నిజమే..

జలియన్ వాలా బాగ్ ఉదంతం దేశ ప్రజానీకంలో రక్తం ఉరకలెత్తేలా చేసింది. జనరల్ డయ్యర్‌లు మాకూ ఉన్నారని రుజువు చేసింది మోడీ సర్కార్. రైతాంగ ప్రదర్శనపై కారు నడిపి లక్కింపూర్ ఖేరిలో నల్గురు రైతు ఉద్యమ కారుల్ని, ఒక ఫోటో జర్నలిస్టు జీవితాన్ని చిదిమేసిన వ్యక్తి సాక్షాత్తు కేంద్ర మంత్రి కుమార రత్నం. ఘటన జరిగి రెండేండ్లు గడిచిపోయినా అటు కేసూ పురోగమించదు. ఇటు కేంద్ర మంత్రి వర్గంలో నుండి అజయ్ మిశ్రాను మోడీ తొలగించదు. మొన్న జరిగిన ఎస్.కే.ఎమ్ సదస్సు ఆ మంత్రిని తొలగించాలన్న తన డిమాండును పునరుద్ఘాటించింది.

ఆ తీర్పిచ్చి వందేళ్ళయింది. తీర్పు చెప్పింది రంజన్ గొగోయో, ధనుంజయ్ చంద్రచూడో కాదు. ఆర్నాట్! రెండు శతాబ్దాలు మన దేశాన్నేలిన ఇంగ్లండ్‌కు చెందినోడు ఆ జడ్జి. "కింగ్ ఎంపరర్ వర్సెస్ రంప పితూరి" అని పిలువబడే మన్యం తిరుగుబాటు దారులపై బ్రిటీష్ ప్రభుత్వం నడిపిన కుట్ర కేసులో వాల్తేరులోని ఏజెన్సీ డివిజన్ అదనపు జిల్లా జడ్జి. 1923 జూన్ 25 న తాను ఇచ్చిన తీర్పులో 'గొప్ప' చారిత్రక సత్యాన్ని తెలిపాడు. "ప్రజా పోరాటాలు తమ రాజ్యాధికారాన్ని ఎంతవరకు ప్రశ్నిస్తున్నాయన్న విషయం తప్ప, పాలకులకు ఆ పోరాట కారణాలతో నిమిత్తం లేదు".

ప్రభుత్వరంగ పరిశ్రమలను రక్షించాలని ఆ పరిశ్రమల కార్మికులు పోరాడినా, ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఇన్సూరెన్స్ సంస్థల పరిరక్షణకు ఆ సంస్థల ఉద్యోగులు పోరాడినా నేటి పాలకులు "విధానాలతో మీకేం సంబంధం? మీకేమైనా జీతాలు పెంచాలంటే అడుక్కోండి" అని డైరెక్ట్‌గా బెదిరిస్తున్న సంగతి చూస్తూనే ఉన్నాం. ఈ విధమైన డైలాగులు మొన్నటి రైతు ఉద్యమం సందర్భంగా మోడీ శిష్యబృందమంతా విస్తృతంగా ప్రచారంలో పెట్టారు. పత్రికల్లో పుంఖానుపుంఖాలుగా వ్యాసాలొచ్చాయి. టీవీ చర్చల్లో ప్రభుత్వ తాబేదార్లంతా చర్చలతో హోరెత్తించారు. రైతుల ఉద్యమంలో రాజకీయాలు చొరబడ్డాయని, ప్రభుత్వ విధానాన్ని రైతులెలా ప్రశ్నిస్తారని ఊదరగొట్టారు.

సంపాదకీయం

మొన్ననే జలంధర్‌లో ఎస్.కే.ఎమ్ (సంయుక్త కిసాన్ మోర్చా) జాతీయ సదస్సు జరిగింది. 510 సంఘాల జాతీయ వేదిక ఎందుకేర్పడిందో, వారి డిమాండ్లు ఎందుకొచ్చాయో, వాటి కారణా లేమిటో మోడీ అండ్ కో కు అనవసరం. అసలు దేశంలో వ్యవసాయ సంక్షోభం మూల కారణాలేమిటో వాటి పుట్టు పూర్వోత్తరాలు మన పాలకులకు పట్టదు. రైతు ఆత్మహత్యల పరంపర గత శతాబ్ది చివర్లో ప్రారంభమై, నేటిదాకా ఎందుకు కొనసాగుతోందో ఆ కారణాలతో మన పాలకులకు నిమిత్తం లేదు. మూడు వ్యవసాయ చట్టాలను తమ మంద బలంతో ప్రతిపక్షం నోరునొక్కి మరీ ఎందుకు ప్యాస్ చేసుకున్నారో చెప్పరు పాలకులు. అసలు ప్రతిపక్షమే పార్లమెంటులో లేనపుడు నాలుగు కార్మిక కోడ్‌లను ఆమోదింప చేసుకోవడం, తప్పు... తప్పు... చేతులెత్తించేసుకోవడం మోడీ సర్కార్ ఎందుకు చెయ్యాల్సొచ్చిందో చెప్పగలదా? దేశ జనాభాలో దాదాపు సగం మందికి పైగా జీవితాలను దెబ్బతీసి వారిని బానిస బతుకుల్లోకి నెట్టే ప్రయత్నమిది. కారణం ఏమిటి? ఎవరిని మోయడానికి? దేశంలో ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.

జలియన్ వాలా బాగ్ ఉదంతం దేశ ప్రజానీకంలో రక్తం ఉరకలెత్తేలా చేసింది. జనరల్ డయ్యర్‌లు మాకూ ఉన్నారని రుజువు చేసింది మోడీ సర్కార్. రైతాంగ ప్రదర్శనపై కారు నడిపి లక్కింపూర్ ఖేరిలో నల్గురు రైతు ఉద్యమ కారుల్ని, ఒక ఫొటో జర్నలిస్టు జీవితాన్ని చిదిమేసిన వ్యక్తి సాక్షాత్తు కేంద్ర మంత్రి కుమార రత్నం. ఘటన జరిగి రెండేండ్లు గడిచిపోయినా అటు కేసూ పురోగమించదు. ఇటు కేంద్ర మంత్రి వర్గంలో నుండి అజయ్ మిశ్రాను మోడీ తొలగించడు. మొన్న జరిగిన ఎస్.కే.ఎమ్ సదస్సు ఆ మంత్రిని తొలగించాలన్న తన డిమాండును పునరుద్ఘాటించింది. ఈ సదస్సు కీలకమైన కార్మిక డిమాండ్లతో పాటు వ్యవసాయ కార్మికులకు ఉపాధిహామీ చట్టం కింద సంవత్సరానికి 200 పని దినాలుండాలని కూడా డిమాండు చేసింది. నేడు రైతాంగ మరో కీలక డిమాండు విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించాలని. ఇది దేశంలోని కోట్లాది సామాన్యులకు మేలు చేసే చర్య. విద్యుత్ రంగ ప్రయివేటీకరణే జరిగితే అంబానీ, టాటా వంటి వారి జేబులు నిండటమే కాదు కోట్లాది మంది సామాన్యుల బతుకులు చీకట్ల పాలౌతాయి.

ఈ పరిస్థితి శాశ్వతం కారాదు. పాలకులు అంత బరితెగించినపుడు చేతకానిది ప్రజలకేనా? దేశంలో గతంలో ఎప్పటికంటే శ్రమజీవులంతా ఐక్యమవుతున్నారు. పెట్టుబడిపై పోరుకు లంగోటాలు బిగించి, గోదాలోకి దిగారు. రిపబ్లిక్ డే రోజు ట్రాక్టర్ల పరేడ్‌కు, ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్‌కు ఉద్యుక్తులవుతున్నారు. అదే రోజు కార్మికులు దేశ వ్యాపిత ఆందోళనకు పిలుపునిచ్చారు.

1923 అదనపు జిల్లా జడ్జీ తీర్పు నేటి పరిస్థితికి దర్పణం. "జరిగే విషయాలను అర్థం చేసుకోవాలంటే, వర్తమాన వర్గపోరాటంతో మాత్రమే ప్రారంభించాలి. ఇంక ఏ విధంగా చరిత్రను అధ్యయనం చేసే క్రమమైనా గతించిన సంఘర్షణలతో గెలుపొందిన వారి ప్రభావానికి గురికాక తప్పదు. ఈ గత సంఘర్షణల శ్మశానాలలో కూచునే మన విశ్వవిద్యాలయ అకడమిక్ రాబందులు చరిత్రపేరుతో పాలకవర్గాల పుక్కిటి పురాణాల్ని ప్రచారం చేస్తున్నారం"టాండు సి వి సుబ్బారావు.

మానవాళి విముక్తి కోసం సాగే...

విప్లవప్రగతికి ధ్రువనక్షత్రం లెనిన్

కేవలం 54 సంవత్సరాల తన జీవితకాలంలో లెనిన్ ప్రపంచకార్మిక విప్లవ ప్రగతిపైన చెరగని ముద్రను వేశాడు. మార్క్సిజం అనే సృజనాత్మక శాస్త్ర సారాన్ని సమగ్రంగా అవగాహన చేసుకుని, దాన్ని సమకాలీన సమాజ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్ది రష్యన్ విప్లవాన్ని విజయ పథంవైపు నడిపించాడు. అలా ప్రపంచంలో మొట్టమొదటి సోషలిస్టు దేశంగా సోవియట్ యూనియన్ ఆవిర్భవించింది. మార్క్సిజంపైన జరుగుతున్న అన్నిరకాల వక్రీకరణలకు వ్యతిరేకంగా పోరాడుతూ, విప్లవోద్యమాన్ని పట్టాలు తప్పకుండా కాపాడి మార్క్సిజాన్ని సుసంపన్నం చేశాడు. విప్లవోద్యమ గమనంలో సంభవించే రకరకాల మలుపుల్లో సరియైన ఎత్తుగడలను అనుసరించటంలో తనకుతానే సాటి అని అనిపించుకున్నాడు. ఆయన ఒక మార్క్సిస్టు సిద్ధాంతకర్త, వ్యూహకర్త, గొప్ప ఎత్తుగడల రూపకర్త (ట్యాక్టీషియన్). ప్రపంచవ్యాప్తంగాను, ప్రపంచంలోని ప్రతిదేశంలోను విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకుపోవటానికి ఆయన రచనలను నిరంతరం అధ్యయనం చేయటం అవసరం.

మార్క్సిజం సారంపైన పట్టును సాధించటం

మార్క్సిస్టు ప్రాపంచిక దృక్పథంపైన, దాని సృజనశీలత, శాస్త్రీయతలపైన సమగ్రమైన అవగాహన ఏర్పరచుకుని లెనిన్ ప్రపంచ విప్లవోద్యమాన్ని నడిపించగలిగాడు. మార్క్సిజమనే అపూర్వ భాండాగారానికి ఆయన చేసిన అసమాన సేవలు, పథనిర్దేశన గురించి లోతుగా అర్థం చేసుకోవటానికి విడివిడిగా అధ్యయనం చేయవలసి ఉంటుంది. "రాజ్యం-విప్లవం", "సోషల్ డెమోక్రసీకి చెందిన రెండు ఎత్తుగడలు", "ఏమి చెయ్యాలి", "సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ వ్యవస్థ అత్యున్నత దశ" వంటి లెనిన్ ప్రముఖ రచనలను చాలామంది అధ్యయనం చేశారు. నిజానికి ఇలా చేయటం చాలా ముఖ్యం. వర్తమాన పరిస్థితులలో మానవాళి విముక్తి కోసం జరిగే పోరాటాలను ముందుకు తీసుకుపోవటానికి ప్రతి విప్లవకారుడు లెనిన్ రచనల సారాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవలసి ఉంటుంది. అయితే ప్రపంచ కార్మికోద్యమం, రష్యన్ విప్లవపథంలో సంభవించిన వివిధ మలుపుల్లో లెనిన్ ఈ రచనలను ఎందుకు చేయవలసి వచ్చిందనే విషయంపైన అవగాహన ఏర్పరచుకోవటం కూడా అంతే ముఖ్యం.



సీతారాం ఏచూరి

లెనిన్ మార్క్సిజాన్ని ఎంత గొప్పగా అంతర్లీనం చేసుకున్నాడో తెలియాలంటే ఆయన చేసిన రెండు సూత్రీకరణలను ఒక చోటకు చేరిస్తే ఉపయోగ కరంగా ఉంటుంది. మొదటగా ఆయన "ప్రజలకు స్నేహితులు ఎవరు...?" అని అడిగాడు. "లక్షలాది శ్రమజీవులు మార్క్సిజంవైపు ఆకర్షింపబడటానికి కారణం మార్క్సిజం ఏక కాలంలో విప్లవకర, అత్యంత శాస్త్రీయ పార్శ్వాలు కలిగిన ఏకైక తత్వశాస్త్రం కావటమే. మార్క్స్, ఎంగెల్స్ తమ జీవిత కాలంలో ఈ రెండింటినీ కలపటం వల్లనే ఇవి కలిసిలేవు. మార్క్సిజం ఈ రెండింటినీ తనలో విడదీయరాని బంధంలో ఉంచుతుంది. రెండవది, నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా విశ్లేషించటం మార్క్సిజానికి అత్యంత కీలకమైనది. అది మార్క్సిజానికి సజీవ ఆత్మ.

> మార్క్సిజంలోని విప్లవకర, అత్యంత శాస్త్రీయ పార్శ్వాలను కలిపివుంచటం ద్వారానే విప్లవలక్ష్యమైన మానవాళి విమోచన నెరవేరటం సాధ్యం. ఒక పార్శ్వానికి ఎక్కువ, మరొక పార్శ్వానికి తక్కువ ప్రాధాన్యతనిస్తే అది వక్రీకరణలకు దారితీస్తుంది. విప్లవ సాధ్యతను విస్మరించి పరిస్థితిని కేవలం శాస్త్రీయంగా విశ్లేషించటంపైనే దృష్టిని కేంద్రీకరిస్తే అది సంస్కరణవాద వక్రీకరణకు దారితీస్తుంది. అలాగే పరిస్థితిని శాస్త్రీయంగా విశ్లేషించటాన్ని విస్మరించి విప్లవ నినాదాలను ఇవ్వటానికి పాల్పడితే అది వామపక్ష దుందుడుకు వాద వక్రీకరణకు దారితీస్తుంది. అటువంటి వక్రీకరణలు జరగకుండా చూడాలంటే మార్క్సిజంలోని ఈ రెండు పార్శ్వాలను సరియైన రీతిలో కలిపి ఉంచటం అవసరం.

మార్క్సిజంలోని విప్లవకర, అత్యంత శాస్త్రీయ పార్శ్వాలను కలిపివుంచటం ద్వారానే విప్లవలక్ష్యమైన మానవాళి విమోచన నెరవేరటం సాధ్యం. ఒక పార్శ్వానికి ఎక్కువ, మరొక పార్శ్వానికి తక్కువ ప్రాధాన్యతనిస్తే అది వక్రీకరణలకు దారితీస్తుంది. విప్లవ సాధ్యతను విస్మరించి పరిస్థితిని కేవలం శాస్త్రీయంగా విశ్లే షించటంపైనే దృష్టిని కేంద్రీకరిస్తే అది సంస్కరణవాద వక్రీకరణకు దారితీస్తుంది. అలాగే పరిస్థితిని శాస్త్రీయంగా విశ్లేషించటాన్ని విస్మరించి విప్లవ నినాదాలను ఇవ్వటానికి పాల్పడితే అది వామపక్ష దుందుడుకువాద వక్రీకరణకు దారితీస్తుంది. అటువంటి వక్రీ కరణలు జరగకుండా చూడాలంటే మార్క్సిజంలోని ఈ రెండు పార్శ్వాలను సరియైన రీతిలో కలిపి ఉంచటం అవసరం.

'నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా విశ్లేషించటం' అంటే నిర్దిష్ట పరిస్థితులను వస్తుగతంగా అంచనావేసి దాని ఆధారంగా సరియైన విప్లవ విశ్లేషణ చేయటం. ఆత్మగత కారణాలతో నిర్దిష్ట పరిస్థితులను తప్పుగా అంచనావేస్తే అది లోపభూయిష్టమైన, తప్పుడు రాజకీయ విశ్లేషణకు దారితీసి విప్లవోద్యమాన్ని వక్రమార్గం పట్టిస్తుంది. కాబట్టి మార్క్సిజంలోని రెండు పార్శ్వాలను కలిపివుంచి నిర్దిష్ట పరిస్థితులను విప్లవకారుడు సమర్థవంతంగా వస్తుగతంగా చేసే విశ్లేషణ ఆధారంగానే విప్లవోద్యమం ముందుకు సాగగలుగుతుంది. ఒకవేళ సమగ్ర విశ్లేషణ ఆధారంగా చేసిన అంచనాతో విప్లవోద్యమం సరియైన రాజకీయ-ఎత్తుగడల పంథాను రూపొందించి, అనుసరించినా దాని ఫలితం పార్టీ బలంపైనే ఆధారపడి ఉంటుంది. రాజకీయ పంథా నూటికి నూరుశాతం సరియైనదైనప్పటికీ దాన్ని ప్రజల వద్దకు తీసుకు పోగలిగే పార్టీ లేనప్పుడు దాని ప్రభావం అంతగా ఉండదని స్టాలిన్ లెనినిస్టు అవగాహనతో చెప్పాడు. ఆవిధంగా విప్లవోద్యమం పురోగమించటానికి పార్టీ ఆర్గనైజేషన్, దాని శక్తిసామర్థ్యాలు... వీటినే లెనిన్ 'ఆత్మగత కారకం (సబ్జెక్టివ్) అని అన్నాడు- ప్రధానమైన పాత్రను పోషిస్తాయి.



వీటన్నింటిలో సంస్కరణ, వామపక్ష దుందుడుకువాద (దీన్నే లెనిన్ 'శైశవ రుగ్మత' ('an infantile disorder') అని అన్నాడు) లక్షణాలకు సంబంధించిన అన్ని రకాల వక్రీకరణలపైన లెనిన్ అలుపెరుగని పోరాటం చేశాడు. విప్లవప్రగతి కీలక తరుణాలలో వక్రమార్గం పట్టకుండా చూడటానికి వీటికి చెందిన ప్రతి వక్రీకరణను ఎండగట్టి, కార్మికోద్యమ స్పష్టత కోసం లెనిన్ అనేక గొప్ప రచనలను చేశాడు. విప్లవోద్యమానికి సరియైన దిశానిర్దేశం చేయటానికి, అంతిమంగా విజయం సాధించటానికి, భావజాలపరంగా కార్మికోద్యమంలో పేరొందిన అనేకమంది నాయకులతో ఆయన పోరాటం చేయవలసి వచ్చింది.

మార్క్సిజాన్ని తాజాపర్చటం

రష్యన్ విప్లవాన్ని విజయవంతం చేయటం

దేశంలోని పరిస్థితులు, వాటి వైరుధ్యాల విశ్లేషణతో పాటు ప్రపంచ పరిస్థితులను, వాటి వైరుధ్యాలను సరియైన రీతిలో విశ్లేషించకుండా రష్యా విప్లవంతో సహా ఏ విప్లవము విజయవంతం కాజాలదనే విషయాన్ని మార్క్స్‌ని, మార్క్సిజాన్ని సమగ్రంగా అర్థం చేసుకున్న తరు వాత లెనిన్ గ్రహించాడు. ప్రపంచస్థాయి పెట్టుబడిదారీ వ్యవస్థలో వస్తున్న మార్పులను గమనిస్తూ పెట్టుబడి దారీ వ్యవస్థపైన, దానిలోని ధోరణులపైన మార్క్స్ చేసిన సునిశిత విశ్లేషణ ఆధారంగా పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి కొనసాగుతుండగా దానిలో కేంద్రీకరణ, సాంద్రీకరణ ధోరణి నూతన స్థాయికి చేరుకుని గుణాత్మక మార్పుకు లోనైందని లెనిన్ విశ్లేషించాడు. మార్క్స్ తన జీవిత చరమాంకంలో గుత్త పెట్టుబడిదారీ ధోరణులను గమనించాడు. మార్క్స్ మరణానంతరం ఎంగెల్స్ దీన్ని పెట్టుబడి గంథం మూడవ సంపుటిలో పొందుపరిచాడు. గుత్త పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధితో పెట్టుబడి పాలన యావత్ ప్రపంచాన్ని తన ఆధీనంలోకి తీసుకుందని, అది సామ్రాజ్యవాద దశ అని, ఇదే పెట్టుబడిదారీ వ్యవస్థ అత్యున్నత దశ అని 20వ శతాబ్దం ప్రారంభంలో లెనిన్ సూత్రీకరించాడు. సామ్రాజ్యవాదంతో ఆవిర్భవించిన వైరుధ్యాలను సరియైన రీతిలో అంచనావేసి, విశ్లేషించి సామ్రాజ్యవాదదశలో పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రపంచాన్ని గొలుసులతో బంధించిందని లెనిన్ చెప్పాడు. సామ్రాజ్యవాద దేశాల మధ్య వైరుధ్యాలను ఉపయోగించుకుని ఈ సామ్రాజ్యవాద గొలుసులో అత్యంత బలహీనంగా వున్న లింక్‌ని తెగ్గొట్టాలి. ఆనాటి మానవ చరిత్రలో రష్యా అటువంటి బలహీనమైన లింక్‌గా ఉంది. సామ్రాజ్యవాద దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని (కొనసాగుతున్న మొదటి ప్రపంచ యుద్ధాన్ని)అంతర్యుద్ధంగా మార్చాలని, శాంతి, తిండి, భూమి నినాదాన్ని రష్యన్ ప్రజల ముందుంచాలని లెనిన్ పిలుపునిచ్చాడు. అటువంటి నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా చేసిన విశ్లేషణ ఆధారంగా రష్యాలో విప్లవోద్యమానికి ఆయన నాయకత్వం వహించి అంతిమంగా 1917 అక్టోబర్‌లో విప్లవాన్ని విజయ పథంవైపు నడిపాడు.

సామ్రాజ్యవాదం పైన లెనినిస్టు అవగాహన, విశ్లేషణ, సామ్రాజ్యవాద దేశాల మధ్య ఆవిర్భవించిన వైరుధ్యాలు రెండవ ప్రపంచ యుద్ధానికి దారితీశాయి. దీనిలో జర్మనీ పాత్రతో ఒక నూతన ప్రపంచక్రమం ఏర్పడటానికి దారితీసింది. సామ్రాజ్యవాద దేశాల మధ్య వైరుధ్యాలను ఉపయోగించుకోవటం వల్ల ఫాసిజం ఓటమిపాలైంది. అది తూర్పు ఐరోపా ఖండం విమోచనకు దారితీసింది. తత్ఫలితంగా సోషలిజానికి అనుకూలంగా వర్గ పొందికలో అంతర్జాతీయ స్థాయిలో జరిగిన మార్పునకు ప్రతిస్పందనగా సంక్షేమ రాజ్య భావన అనే ఒక గుణాత్మకమైన నూతన దశలోకి పెట్టుబడిదారీ దేశాలు ప్రవేశించాయి.

నేడు మనం మన పార్టీని మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీగా పిలుచుకుంటున్నామంటే మనం ఉద్దేశ పూర్వకంగా లెనిన్ మార్క్సిజాన్ని అన్నివిధాలుగా సంపద్వంతం చేసిన విషయాన్ని, అన్ని రకాల వక్రీకరణలకు (ముఖ్యంగా సంస్కరణవాద, వామపక్ష దుందుడుకు వాద వక్రీకరణలకు) వ్యతిరేకంగా పోరాడిన విషయాన్ని, కార్మిక, కర్షక మైత్రి అక్షం చుట్టు దోపిడీకి గురౌతున్న వర్గాలను సమీకరించే ఎత్తుగడలను రూపొందించిన విషయాన్ని, మానవాళి విమోచనకు చరిత్ర గమనాన్ని ప్రభావితం చేయగలిగే, విప్లవోద్యమాన్ని ప్రగతిపథంలో సాగేలా చేసే ఎత్తుగడలను రూపొందించే కార్మికవర్గ పార్టీని నిర్మించిన విషయాన్ని పరిగణనలోకి తీసుకున్నామని అర్థం. లెనినిజం అంటే "సామ్రాజ్యవాద శకంలో మార్క్సిజం" అని స్టాలిన్ నిర్వచించాడు.

ప్రపంచ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం

ప్రపంచ కార్మిక విప్లవానికి లెనిన్ నాయకుడు. రష్యాలో సోషలిజం విజయవంతం కావటం, సోవియట్ యూనియన్ ఏర్పడటం, ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న విప్లవ పోరాటాలు ముందుకు సాగటానికి ప్రేరకంగా ఉంటాయని ఆయనకు తెలు సు. ఈ అవగాహనతోనే ప్రపంచంలో దాదాపు అన్ని దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలు తమతమ దేశాలలో జరుగుతున్న ప్రజాపోరాటాలను సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ స్థాయిలో జరుగుతున్న పోరాటాలతో అనుసంధానం చేశాయి. "జాతీయ, వలస సమస్య"పైన లెనిన్ ప్రతిపాదనలు (థీసెస్) అన్ని వలసదేశాలలో కొనసాగుతున్న జాతీయ విమోచన పోరాటాలను సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచస్థాయిలో జరుగుతున్న పోరాటాలతో అనుసంధానం చేయటానికి కావలసిన పునాదిని వేశాయి.

> పెట్టుబడిదారీ వ్యవస్థ స్వతస్సిద్ధంగా పతనం కానేకాదు. దాన్ని కూలదోయవలసిన అవసరం ఉంది. పెట్టుబడి పాలనపైన రాజకీయ దాడిని వాడిగా చేయటానికి ప్రజా పోరాటాలను నిర్వహించటం ద్వారా వర్గ పోరాటాలను తీవ్రతరం చేసే కార్మిక వర్గ నేతృత్వంలో సమాజంలోని భౌతికశక్తిని బలోపేతం చేయటంపైన పెట్టుబడిదారీ వ్యవస్థను కూలదోయటమనే విప్లవ కార్యాచరణ నిర్ణయాత్మకంగా ఆధారపడి ఉంటుంది. ఇటువంటి భౌతిక శక్తిని నిర్మించటం, 'కర్తృత్వ కారకం'గావుండే దీని బలాన్ని అనివార్యంగా బలోపేతం చేయవలసి ఉంటుంది. సంక్షోభానికి చెందిన నిర్దిష్ట పరిస్థితులు 'వస్తుగత కారకం' (ఆబ్జెక్టివ్)గా ఉంటాయి.

ప్రపంచ వ్యాప్తంగా ఈ థీసిస్ జాతీయ, వలస వ్యతిరేక పోరాటాలపైన బలమైన ప్రభావాన్ని చూపింది. దీని ప్రభావంతో చరిత్రగతినే మార్చేంతగా విప్లవోద్యమం పురోగమించింది. ఆ కాలంలో వియత్నాంలో ఫ్రెంచ్ వలస పాలకులు పాల్పడుతున్న నేరాలపైన ఫ్రాన్స్‌లో నివసిస్తున్న హోచిమిన్ కరపత్రాలను పంచి పెడుతుండేవాడు. లెనిన్ తమను ఎంతగా ప్రభావితం చేశాడో ఆయన మాటల్లోనే..."అప్పట్లో నేను అక్టోబర్ విప్లవ చారిత్రక ప్రాధాన్యతను తెలుసుకోకముందే స్వభావరీత్యా దానికి మద్దతు పలికాను. తన దేశ ప్రజలను విముక్తి చేసిన గొప్ప దేశ భక్తుడైన లెనిన్ అంటే నాకు చాలా ఇష్టం. అప్పటివరకు నేను ఆయన రచనలను ఏవీ చదవలేదు. ఆ తరువాత హ్యుమనైట్‌లో ప్రచురింపబడిన లెనిన్ 'థీసిస్ ఆన్ ద నేషనల్ అండ్ కలోనియల్ క్వశ్చన్స్‌'ను చదవమని ఒక కామ్రేడ్ ఇచ్చాడు. ఆ థీసిస్‌లోని రాజకీయ పరిభాషను అర్థం చేసుకోవటం కష్టమనిపించింది. అయితే పదేపదే చదవటంవల్ల అంతిమంగా దాని ప్రధాన భాగాన్ని అర్థం చేసుకోగలిగాను. అది నాలో ఎంతో ఉద్వేగాన్ని, ఉత్సాహాన్ని, స్పష్టతను, ఆత్మవిశ్వాసాన్ని నింపింది! ఆ సంతోషంలో నా కళ్ళ నుంచి ఆనంద భాష్పాలు రాలాయి. నా గదిలో ఒక్కడినే ఏకాంతంగా కూర్చున్నప్పటికీ ఒక మహాసభలో ప్రసంగిస్తున్నట్టుగా పెద్దగా అరుస్తూ ఇలా మాట్లాడాను. 'ప్రియమైన యోధులారా, నా దేశ వాసులారా! మనకు కావలసింది ఇదే. మన విమోచనకు ఇదే మార్గం!

తూర్పు దేశాలకు చెందిన శ్రామికుల కోసం లెనిన్ ఒక విశ్వవిద్యాలయాన్ని స్థాపించాడు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల నుంచి ఈ విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించిన విప్లవకారులు సిద్ధాంతం, ఆచరణలపైన సమగ్రమైన అవగాహనతో విప్లవోద్యమాన్ని బలోపేతం చేయటానికి తమ తమ దేశాలకు తిరిగి వెళ్ళారు. ఆవిధంగా కార్మిక వర్గ ఉద్యమానికి, కమ్యూనిస్టు అంతర్జాతీయతకు అంతర్జాతీయ సంఘీభావాన్ని అందించటానికి లెనిన్ మార్గదర్శక పాత్రను పోషించాడు... 'ప్రపంచ కార్మికులారా ఏకంకండి, మీకు పోయేదేమీ లేదు సంకెళ్లతప్ప'. కర్తృత్వ కారకం (సబ్జెక్టివ్)

పెట్టుబడిదారీ వ్యవస్థ స్వతస్సిద్ధంగా పతనం కానే కాదు. దాన్ని కూలదోయవలసిన అవసరం ఉంది. పెట్టుబడి పాలనపైన రాజకీయ దాడిని వాడిగా చేయటానికి ప్రజా పోరాటాలను నిర్వహించటం ద్వారా వర్గ పోరాటాలను తీవ్రతరం చేసే కార్మికవర్గ నేతృత్వంలో సమాజంలోని భౌతికశక్తిని బలోపేతం చేయటంపైన పెట్టు బడిదారీ వ్యవస్థను కూలదోయటమనే విప్లవ కార్యాచరణ నిర్ణయాత్మకంగా ఆధారపడి ఉంటుంది. ఇటువంటి భౌతిక శక్తిని నిర్మించటం, 'కర్తృత్వ కారకం'గా వుండే దీని బలాన్ని అనివార్యంగా బలోపేతం చేయవలసి ఉంటుంది. సంక్షోభానికి చెందిన నిర్దిష్ట పరిస్థితులు 'వస్తుగత కారకం' (ఆబ్జెక్టివ్)గా ఉంటాయి. 'వస్తుగత కారకం'గా వుండే నిర్దిష్ట పరిస్థితులు ఎంత అనుకూలంగా ఉన్నప్పటికీ 'కర్తృత్వ కారకం'గా వుండే శక్తులను బలోపేతం చేయకుండా పెట్టుబడి పాలనను తుద ముట్టించటం సాధ్యపడదు. వర్గపోరాటానికి పదును పెట్టటానికి, 'కర్తృత్వ కారకం'ను బలోపేతం చేసేందుకోసం, వాస్తవ పరిస్థితులనుంచి ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కోవటం కోసం కార్మికవర్గం అనేక మధ్యస్థ నినాదాలను, చర్యలను, ఎత్తుగడలను ఉపయోగించవలసి ఉంటుంది. ఆవిధంగా తమతమ దేశాలలో విప్లవ పరివర్తనను వేగవంతం చేయటం జరుగుతుంది.

> భారతదేశంలో ప్రస్తుతమున్న పరిస్థితిలో ఈ దిశలో ముందుకు పోవాలంటే బీజేపీని ఒంటరిని చేసి ఓడించటం తక్షణ కర్తవ్యంగా ఉండాలి. భారత రాజ్యాంగాన్ని నాశనం చేయటానికి, లౌకిక గణతంత్ర ప్రజా స్వామ్యాన్ని ఆర్ఎస్ఎస్ భావజాలానికి అనుగుణంగా ఒక తీవ్ర అసహన, పాసిస్టు "హిందుత్వ రాజ్యం"గా పరివర్తించటానికి ఉపయోగిస్తున్న రాజ్యాధికారంపైన బీజేపీకి నియంత్రణ లేకుండా చేయాలి. దీన్ని సాధించాలంటే లెనినిస్టు విప్లవ ఎత్తుగడల నియమాల ఆధారంగా సరియైన ఎత్తుగడలను అనుసరించి తీరాలి.

విప్లవ ఎత్తుగడలు

ఈ ప్రక్రియను ముందుకు తీసుకుపోవటానికి తగిన ఎత్తుగడలు అవసరం అవుతాయి. ఇప్పుడు కూడా లెనిన్ కార్యాచరణ, బోధనలు మార్గనిర్దేశం చేస్తాయి. లెనిన్ శత జయంతి సందర్భంగా స్వర్గీయ మాకినేని బసవ పున్నయ్య పీపుల్స్ డెమోక్రసీలో ఒక వ్యాసం రాశాడు. ఆ వ్యాసానికి ఆయన పెట్టిన శీర్షిక పేరు 'రాజ్యాధికారం కోసం, దాన్ని స్థిరీకరించటం కోసం చేసే పోరాటంలో కార్మికవర్గ ఎత్తుగడల ప్రవీణుడు'. చాలామంది చాలా తరచుగా లెనిన్ ఎత్తుగడల ప్రావీణ్యతను, రష్యన్ విప్లవం అంతిమంగా విజయం సాధించేవరకు ప్రతి మలుపులో ఆయన వేసిన ఎత్తుగడలు పోషించిన పాత్రను పట్టించుకోరు. ప్రపంచస్థాయిలో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా విప్లవోద్యమాన్ని ముందుకు నడిపేందుకు అనుసరించవలసిన ఎత్తుగడల గురించి ఆయన దిశా నిర్దేశం చేశాడు.

స్టాలిన్ తన "లెనినిజం పునాదులు" గ్రంథంలో లెనిన్ ఎత్తుగడల నియమాలు మూడు విషయాల మీద ఆధారపడి ఉంటాయని రాశాడు. వాటిని ఆయన ఇలా సంక్షిప్తీకరించాడు: (1) జాతీయ ప్రత్యేక లక్షణాలు, స్వభావాలు, (2) విప్లవ పోరాటాన్ని ముందుకు తీసుకుపోవటానికి కార్మిక వర్గానికి మిత్ర పక్షాలను కలిపేందుకుగల అవకాశం ఎంత చిన్నదైనా వదులుకోరాదు. ఈ ప్రయత్నంలో సదరు పక్షాలు తాత్కాలికంగానే కలుస్తాయా, నిలకడ లేకుండా ఉన్నాయా, నమ్మదగినవి కావా అనే విషయాలను పట్టించుకోనవసరం లేదు, (3) ప్రజా సమూహాలకు ఆచరణాత్మకమైన రాజకీయ అనుభవం రావటానికి కావలసిన రాజకీయశిక్షణకు ప్రచారం, ఉద్యమించటం మాత్రమే సరిపోవు.

వర్తమాన పరిస్థితి

భారతదేశంలో ప్రస్తుతమున్న పరిస్థితిలో ఈ దిశలో ముందుకు పోవాలంటే బీజేపీని ఒంటరిని చేసి ఓడించటం తక్షణ కర్తవ్యంగా ఉండాలి. భారత రాజ్యాంగాన్ని నాశనం చేయటానికి, లౌకిక గణతంత్ర ప్రజా స్వామ్యాన్ని ఆర్ఎస్ఎస్ భావజాలానికి అనుగుణంగా ఒక తీవ్ర అసహన, పాసిస్టు "హిందుత్వ రాజ్యం"గా పరివర్తించటానికి ఉపయోగిస్తున్న రాజ్యాధికారంపైన బీజేపీకి నియంత్రణ లేకుండా చేయాలి. దీన్ని సాధించాలంటే లెనినిస్టు విప్లవ ఎత్తుగడల నియమాల ఆధారంగా సరియైన ఎత్తుగడలను అనుసరించి తీరాలి.

లెనినిజం వర్ధిల్లాలి!

(జనవరి 21 లెనిన్ శత వర్ధంతి)

అనువాదం : నెల్లూరు నరసింహారావు,

సెల్ : 8886396999

> సామ్రాజ్యవాదం పైన లెనినిస్టు అవగాహన, విశ్లేషణ, సామ్రాజ్యవాద దేశాల మధ్య ఆవిర్భవించిన వైరుధ్యాలు రెండవ ప్రపంచ యుద్ధానికి దారితీశాయి. దీనిలో జర్మనీ పాత్రతో ఒక నూతన ప్రపంచక్రమం ఏర్పడటానికి దారితీసింది. సామ్రాజ్యవాద దేశాల మధ్య వైరుధ్యాలను ఉపయోగించుకోవటం వల్ల ఫాసిజం ఓటమిపాలైంది. అది తూర్పు ఐరోపా ఖండం విమోచనకు దారితీసింది. తత్ఫలితంగా సోషలిజానికి అనుకూలంగా వర్గ పొందికలో అంతర్జాతీయ స్థాయిలో జరిగిన మార్పునకు ప్రతిస్పందనగా సంక్షేమ రాజ్య భావన అనే ఒక గుణాత్మకమైన నూతన దశలోకి పెట్టుబడిదారీ దేశాలు ప్రవేశించాయి.



పీచే ముడ్

(Back to pavilion)

గుంపుల నుండి గూడెంల దాకా
జనపదాల నుండి రాచరికాల దాకా
నియంతృత్వాల నుండి ప్రజాస్వామ్యాల దాకా
పురోగమించామనుకున్నామిన్నాళ్ళు
మానవ వికాస చరిత్రను
గొప్పగా చెప్పుకున్నామిన్నేళ్ళు

మళ్లీ వెనక్కి మరలుతున్నామా!
తిరోగమనమే పురోగమనమనే
భ్రమల్లో తూగుతున్నామా!
ప్రజాస్వామ్యాల్లో మొలుచుకొస్తున్న నియంతలు
నియంతృత్వాల్లో పేట్రేగుతున్న జీహాదీలు
మధ్యయుగాల ఆలోచనా


పునాదులపై వెలుస్తున్న కొత్త భవంతులు
ఉన్మాద అక్షింతలుగా
గడపగడపను పలకరిస్తున్న వైనాలు

రాజ్యమే మతమై
మతమే రాజ్యమై
లౌకికత్వం సమాధై
సహనం ఆవిరై
ప్రజాస్వామ్యం అపహాస్యమై
పెచ్చరిల్లుతున్న వికలిత గీతికల హోరు

యోధులెందరో ముసుగుతన్నారు
భక్తి రక్తిలో తడిసి ముసిరారు
అక్షింతలు నెత్తిన జల్లుకొని పునీతులయ్యారు
మెజారిటీ వాదంలో ఓట్ల వేటకు తెడ్లు పట్టారు
గెలుపు బాటకు నామ జపం తప్పదని నమ్మారు

అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ
మతం అధికార సాధనాలకైందుకు
అంది వచ్చిన ఆయుధం
మతం మార్పిడించిన ఉన్మాద కేంద్రం
మతం ప్రజల పాలిట మత్తు మందు
మతం శస్త్ర చికిత్సకు లొంగని రాచ పుండు

- వి.ఆర్. తూములూరి





మావోయిస్టుల మెరుపు దాడి

- సీఆర్పీఎఫ్ క్యాంపులపై తుపాకీ గుండ్ల వర్షం
- జవాన్ల ఎదురు కాల్పులు
- క్యాంపుల నిర్మాణాలకు నిరసనగానే !
- 9 మంది జవాన్లకు గాయాలు

నవతెలంగాణ-చర్ల

పోలీసు క్యాంపులపై మావోయిస్టులు మెరుపు దాడికి దిగారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రానికి సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా పామేడు పోలీసు స్టేషన్ పరిధిలో గల ధర్మారం, చింతవాగు, పామేడు పోలీసు క్యాంపులపై మంగళవారం రాత్రి దాడి చేశారు. వివరాలిలా ఉన్నాయి.

భద్రతా సిబ్బంది మకర సంక్రాంతి పండుగ సందర్భంగా పూజా కార్యక్రమాల్లో నిమగ్నమై ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న మావోయిస్టులు పథకం ప్రకారం ఒకేసారి, ఒకే సమయానికి మూడు పోలీసు క్యాంపులపై తుపాకీ గుండ్ల వర్షంతో పాటు బీజీఎల్ అనే దేశీయ లాంచర్ బాంబుల వర్షం కురిపించారు. ముందుగా పామేడు శివారు ప్రాంతంలో చెట్లను నరికి గ్రామాల్లోకి ఎవరూ వెళ్లకుండా, రాకుండా రహదారి దిగ్బంధనం చేశారు. పామేడు శివారులో భారీ మందు పాతర పేల్చి అటు దిక్కుగా ఎవరూ రాకుండా చేశారు. మూడు దిక్కుల పామేడును చుట్టుముట్టిన మావోయిస్టులు మంగళవారం రాత్రి 6.30 గంటల నుంచి బుధవారం తెల్లవారుజామున 3 గంటల వరకు కాల్పులు జరిపారు. మావోయిస్టు కాల్పులను సీఆర్పీఎఫ్ బెటాలియన్ జవాన్లు తిప్పి కొట్టారని తెలిసింది.

రాత్రి పూట కావడంతో సీఆర్పీఎఫ్ జవాన్లు పారా బాంబులను గాలిలోకి విసిరి ఆ వెలుతురులో.. మావోయిస్టులపై ఎదురు కాల్పులు జరిపారని సీఆర్పీఎఫ్ పోలీస్ అధికారులు తెలిపారు. పామేడును ఆనుకొని ఉన్న మూడు క్యాంపులను మావోయిస్టులు మూడు వైపులా చుట్టుముట్టి కాల్పులు జరపడంతో పామేడు పోలీసు స్టేషన్ సిబ్బంది చీకట్లో బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. బయటకు వస్తే కాల్పులు జరిపి హాని కలిగించే విధంగా మావోయిస్టులు పన్నిన కుట్రను పోలీసులు భగ్నం చేయడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని సీఆర్పీఎఫ్ అధికారులు తెలిపారు. సుమారు 9 మంది జవాన్లకు స్వల్ప గాయాలయ్యాయని తెలిసింది.

మావోయిస్టులకు భారీగా నష్టం వాటిల్లిందని పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే, బీజాపూర్ జిల్లా పామేడ్ పోలీస్ స్టేషన్ పరిధి ధర్మారం గ్రామంలో నిర్మిస్తున్న సీఆర్పీఎఫ్ క్యాంపు సహా.. సీఆర్పీఎఫ్ క్యాంపుల నిర్మాణానికి నిరసనగా ఈ కాల్పులు జరిగినట్టు తెలుస్తోంది. చెట్లపై నుంచి మావోయిస్టులు గెరిల్లా యుద్ధం చేసినట్టు స్పష్టమవుతోంది. సుమారు 300 మంది మావోయిస్టులతోపాటు పెద్దఎత్తున సానుభూతిపరులు, కొరియర్లు ఈ క్యాంపుల ఎటాక్ ఆపరేషన్‌లో పాల్గొన్నట్టు సమాచారం. ఎక్కువమంది సాయుధులైన మహిళా మావోయిస్టులు పాల్గొన్నట్టు తెలిసింది.

20 ఏండ్ల కిందట పామేడు పోలీస్ స్టేషన్‌పై దాడి

సుమారు 20 ఏండ్ల కిందట ఇదే తరహాలో పామేడు పోలీస్ స్టేషన్‌పై మావోయిస్టులు దాడి చేసి పెద్దఎత్తున తుపాకులు, మందుగుండు సామగ్రిని పట్టుకెళ్లారు. అదే తరహాలో మళ్లీ మంగళవారం రాత్రి సీఆర్పీఎఫ్ 151వ క్యాంపుపై మావోయిస్టులు దాడి చేశారు.

ఈ దాడిలో పీఎల్‌జీఏ బలగాలు పెద్దఎత్తున పాల్గొన్నట్టు స్థానికులు చర్చించుకుంటున్నారు. కాగా సుమారు పది గంటలపాటు ఎదురుకాల్పులు జరిగాయి. సీఆర్‌పీఎఫ్ జవాన్లకు స్వల్ప గాయాలు అయినట్టు 151 బెటాలియన్ కమాండెంట్ ప్రధమన్ కుమార్ ధృవీకరించారు. కాగా పామేడ్ దండకారణ్యంలో యుద్ధ మేఘాలు అలుము కున్నాయి. ఏ క్షణాన ఏమి జరుగుతుందోనని గ్రామస్తులు వణికిపోతున్నారు.

కోలుకుంటున్న కేసీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తుంటి శస్త్రచికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ క్రమంగా కోలుకుంటున్నారు. డిసెంబర్ 8న కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌లో కాలు జారి కింద పడగా తుంటి ఎముక విరిగిపోయిన సంగతి తెలిసిందే. దాంతో వైద్యులు ఆయనకు శస్త్ర చికిత్స చేసి తుంటి ఎముక రీప్లేస్ చేశారు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తరువాత 8 వారాల పాటు రెస్ట్ అవసరం అని వైద్యులు చెప్పగా, హైదరాబాద్ నందినగర్‌లోని తన ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. వైద్యుల సూచనల మేరకు ఆరువారాలుగా సంబంధిత వ్యాయామం చేస్తున్నారు. తాజాగా కేసీఆర్ ఆరోగ్యానికి సంబంధించి వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. తమ అధినేత త్వరగా కోలుకుని, ప్రజల్లోకి రావాలని బీఆర్ఎస్ శ్రేణులు కామెంట్లు పెడుతున్నారు.

తమపై తాము దృష్టి పెడితే విజయం : అనిల్ స్వరూప్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తమపై తాము దృష్టి పెట్టే వారు జీవితంలో విజయం సాధిస్తారని కేంద్ర మాజీ విద్యా కార్యదర్శి అనిల్ స్వరూప్ తెలిపారు. ఇలాంటి వారు ఇతరుల తప్పులను వెతికే పని పెట్టుకోరని చెప్పారు. విజయులుగా నిలిచిన వారి జీవితాలు గమనిస్తే ఇదే విషయం అవగతమవుతుందని వివరించారు. అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (అస్కీ) పీజీడీఎం మూడో బ్యాచ్ పీజీడీఎం(హాస్పిటల్ మేనేజ్‌మెంట్) 16వ బ్యాచ్ స్నాతకోత్సవం బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ స్వరూప్ మాట్లాడుతూ గతాన్ని మార్చే శక్తి లేనందున దాన్ని గురించి చింతి ంచకుండా వర్తమానం గురించి ఆలోచించాలని సూచించారు. నియంత్రించలేని విషయాలను గురించి ఆందోళన వీడి ప్రభావితం చేయగలిగిన సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. ఆందోళన మనిషికి ప్రతికూల ప్రభావాన్ని ఇస్తుందని హెచ్చరించారు. చుట్టూ ఉన్న వ్యక్తులను విశ్వసించాలనీ, తద్వారా వారికి పనులు అప్పగించడం సులభమవుతుందన్నారు. తప్పుల నుంచి నేర్చుకునే అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సర్టిఫికెట్లు, ప్రత్యేక పతకాలు, అవార్డులను ఆయన అందజేశారు. కార్యక్రమంలో అస్కీ చైర్మెన్ కె.పద్మనాభయ్య తదితరులు పాల్గొన్నారు.



24 క్యారెట్లు	62,950	▼	380
22 క్యారెట్లు	57,700	▼	350
కిలో వెండి	77,400	▼	600



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ.	107
రిటైల్ (లైవ్)	రూ.	129
స్కిన్‌తో	రూ.	187
స్కిన్‌లెస్	రూ.	213

మేడారం పనుల నాణ్యతపై రాజీలేదు

జాతీయ హోదాకు మంత్రి కిషన్‌రెడ్డి కృషి చేయాలి :

- మంత్రులు డాక్టర్ ధనసరి సీతక్క కొండా సురేఖ



జాతరకు 'ఉచిత బస్సు'

నవతెలంగాణ - ములుగు

మేడారంలో అభివృద్ధి పనుల విషయంలో రాజీపడేది లేదని, కాంట్రాక్టర్లు నాణ్యత పాటించేలా అధికారులు చూడాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. జాతరలో అభివృద్ధి ఉచిత బస్సు సౌకర్యాన్ని మేడారం జాతరకు వచ్చే మహిళలందరికీ వర్తింపజేస్తామని చెప్పారు. బుధవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో మేడారం మహా జాతరపై అధికారులతో దేవాదాయ, అటవీశాఖ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ముందుగా మేడారం సమ్మక్క-సారలమ్మలకు మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు. ఆసియా ఖండంలో అతిపెద్ద జాతర అయిన మేడారం జాతర నిర్వహణ కోసం ప్రభుత్వం ఏర్పడిన పది రోజుల్లోనే రూ.75కోట్లు మంజూరు చేసినట్టు చెప్పారు. మేడారం ప్రాంతంలో వరదల కారణంగా భారీ నష్టం వాటిల్లిందని, మేడారం నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నామని చెప్పారు. మరిన్ని నిధుల కోసం ప్రభుత్వాన్ని కోరగా రూ.35కోట్లు మంజూరు చేసిందన్నారు. భిన్నాభిప్రాయాలు లేకుండా అందరూ సహకరించి జాతరను విజయవంతం చేయాలని కోరారు. అభివృద్ధి పనుల విషయంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులు చూడాలని సూచించారు. కాంట్రాక్టర్లకు వంత పాడే అధికారులపై చర్యలు చేపడుతామని హెచ్చరించారు. రాబోయే జాతరలో మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామన్నారు. మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను వరంగల్ ఉమ్మడి జిల్లా ఆడబిడ్డలుగా మంత్రి సురేఖతో పాటు తాను దిగ్విజయం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం మేడారం మహాజాతరకు జాతీయ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మంత్రిగా కొనసాగుతున్న కిషన్‌రెడ్డి జాతీయ హోదా కోసం కృషి చేయాలని కోరారు.

జాతర విజయవంతానికి కృషి

మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. వరంగల్ ఆడబిడ్డలుగా జాతరను విజయవంతం చేస్తామన్నారు. అభివృద్ధి పనులన్నింటినీ 100 శాతం నెలాఖరు వరకు పూర్తి చేస్తామని చెప్పారు. పనుల నాణ్యత విషయంలో రాజీపడేది లేదని, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా పనులు పూర్తి చేయిస్తామన్నారు. దేవాలయ శాఖ నుంచి రూ.కోటి 50లక్షలతో పూజారుల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశామని చెప్పారు. ప్రతిపక్షాలకు విమర్శించే హక్కు లేదని, సలహాలు, సూచనలు అందించి జాతర విజయవంతానికి సహకరించాలని అన్నారు. గిరిజన జాతరలో పూజారుల పాత్ర కీలకమని, వారి కోసం ప్రభుత్వం 10గదులతో అతిథిగృహ నిర్మాణం చేపడుతుందని అన్నారు. వచ్చే మినీ జాతర నాటికి అతిథి గృహాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శభరిష్, అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, ఐటీడీఏ పీఓ అంకిత్, అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి.శ్రీజ, అదనపు కలెక్టర్(రెవెన్యూ) వేణుగోపాల్, దేవాదాయశాఖ కమిషనర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ఫిబ్రవరి 16 ఆందోళనకు భారీ సమీకరణ

ఎస్‌కెఎం, కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త పిలుపు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఫిబ్రవరి 16న రైల్ రోకో, రాస్తారోకో, జైల్ భరో, గ్రామీణ్ బంద్, ప్రదర్శనలు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ముందు పికెటింగ్‌ల రూపంలో ఆందోళనకు దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులను భారీగా సమీకరించాలని ఎస్‌కెఎం, కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్తంగా పిలుపునిచ్చాయి. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం), కేంద్ర కార్మిక సంఘాలు, ఫెడరేషన్లు, అసోసియేషన్ల ఉమ్మడి వేదిక ఆధ్వర్యంలో బుధవారం ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా (పీసీఐ)లో జరిగిన విలేకరుల సమావేశంలో సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్ సేన్, హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి హర్భజన్ సిద్ధూ, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి అమర్జీత్ కౌర్, ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షులు అశోక్ సింగ్, ఏఐకేఎస్ ప్రధాన కార్యదర్శి విజూకృష్ణన్, ఏఐకేకేఎంఎస్ నేత సత్యవాన్, ఏఐకేఎం నేత ప్రేమ్‌సింగ్ గెహ్లావత్, ఎస్‌కెఎం నేత సునీలం మాట్లాడారు. దేశంలో కార్మిక సమ్మెలతో సహా రంగాలవారీ ఉద్యమాలు, ఆందోళనలు కొనసాగుతున్నాయని, కార్మిక సంఘాలు, ఎస్‌కెఎం ఐక్యంగా ఆమోదించిన ఫిబ్రవరి 16 దేశవ్యాప్త ఆందోళనతో తమ ఆందోళనలను అనుసంధానం చేయాలని తాము వారిని అభ్యర్థిస్తున్నామని అన్నారు. విద్యార్థులు, యువకులు, ఉపాధ్యాయులు, మహిళలు, సామాజిక ఉద్యమాలు, కళా, సాంస్కృతిక సాహిత్య రంగాలలో ఉన్నవారు కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఉమ్మడి ప్రచారానికి మద్దతివ్వాలని తాము విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

కార్పొరేట్, మతోన్మాద బంధం విధ్వంసక, విభజన, నిరంకుశ విధానాలను ప్రతిఘటించాలని, వాటి స్థానంలో కార్మిక అనుకూల, రైతు, ప్రజా పక్ష విధానాలను తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రజల నిజమైన జీవనోపాధి సమస్యలను జాతీయ ఎజెండాలోకి తీసుకురావడానికి క్రూరమైన మతపరమైన మతోన్మాదం, జింగోయిజాన్ని ఎదుర్కోవాలన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రజాస్వామ్యం, సమాఖ్యవాదం, లౌకికవాదం, సోషలిజం ప్రాథమిక సూత్రాలను కాపాడాలని పిలుపునిచ్చారు.

"ఈ ప్రభుత్వం మొత్తంగా శ్రమిస్తున్న ప్రజల జీవితాలపై, జీవనోపాధిపై దాడులను నిరంతరం కొనసాగిస్తోంది. వివిధ చట్టాలు, కార్యనిర్వాహక ఉత్తర్వులు, విధానపరమైన డ్రైవ్‌లతో కార్మిక, రైతు వ్యతిరేక, ప్రజా వ్యతిరేక చర్యలను వేగవంతం చేస్తోంది. ఇది రాజ్యాంగ విరుద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాలరాస్తోంది. ఇది వివిధ వర్గాల ప్రజల అన్ని ప్రజాస్వామ్య వాదనలను, అన్ని అసమ్మతి స్వరాలను అణిచివేస్తోంది. పరిపాలనా అధికారాలు, ఏజెన్సీలను పూర్తిగా దుర్వినియోగం చేయడం, రాజకీయాలను, రాజ్యాంగ సంస్థలను వర్గీకరించే ప్రమాదకరమైన గేమ్ ప్లాన్‌తో ఇది కొనసాగుతోంది. కేంద్ర ప్రభుత్వం మీడియా స్వేచ్ఛపై దాడి చేస్తోంది. బాధితులచే లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న నేరస్థులను సిగ్గు లేకుండా రక్షిస్తోంది. తద్వారా శాంతిభద్రతలపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీస్తుంది" అని వారు విమర్శించారు.

"జనవరి 26న జిల్లా కేంద్రాల్లో ట్రాక్టర్, వాహన కవాతు కోసం ఎస్‌కెఎం ఇప్పటికే ఇచ్చిన పిలుపునకు మేము మద్దతు ఇస్తున్నాము. కార్మికులు తమ వాహనాలతో అందులో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేస్తున్నాము" అని తెలిపారు.

"ప్రజా వ్యతిరేక, దేశ వ్యతిరేక నిరంకుశ విధానాలను ప్రతి ఘటించ దానికి, ఓడించడానికి ఈ బృహత్తర ప్రజా ఆందోళన లో పాల్గొనాలని కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువత, విద్యార్థులు, ఇతర అన్ని వర్గాల ప్రజలకు మేము పిలుపునిస్తున్నాం. ప్రజలను రక్షించడానికి, ప్రజాస్వామ్యాన్ని, మన దేశాన్ని రక్షించడానికి ఈ పోరాటానికి మద్దతు ఇవ్వాలని మేము అన్ని లౌకిక, ప్రజాస్వామ్య శక్తులను అభ్యర్థిస్తున్నాం" అని అన్నారు.

'మేడారం'లో ముందస్తు మొక్కులు



ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతర అయిన ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం మహా జాతర వచ్చే నెల ఫిబ్రవరి 21 నుంచి 24వ తేదీ వరకు జరగనుంది. ఈ నేపథ్యంలో ముందస్తు మొక్కులు చెల్లించుకునేందుకు జనం భారీగా తరలొస్తున్నారు. బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి సందర్శకులు భారీగా తరలొచ్చారు. దీంతో సమ్మక్క-సారలమ్మ గద్దెల ప్రాంగణం జనంతో కిటకిటలాడింది. ఇదే రోజు మంత్రులు దనసరి సీతక్క, కొండా సురేఖ వనదేవతలను సందర్శించుకుని మొక్కులు చెల్లించారు.

నవతెలంగాణ - ములుగు

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ హామీని నిలబెట్టుకోవాలి

- రైతుబంధును వెంటనే జమచేయాలి : శ్రీధర్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రైతులకు రూ.2 లక్షల లోపు వ్యవసాయ రుణాన్ని మాఫీ చేస్తామన్న వాగ్దానాన్ని సీఎం రేవంత్‌రెడ్డి నిలబెట్టుకోవాలని బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి సూచించారు. రైతుల ఖాతాల్లో రైతుబంధు పైసలు జమ చేయాలని విజ్ఞప్తి చేశారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ బుధవారం హైదరాబాద్‌లో వ్యవసాయ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సోనియా గాంధీ పుట్టిన రోజు డిసెంబర్ 9 అయిపోయి నెల దాటినా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం పదేండ్లుగా వ్యవసాయ యాంత్రిక పరికరాలకు సబ్సిడీ ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పాలు చేసిందనీ, పంటల బీమా యోజనను తెలంగాణలో అమలు చేయలేదని విమర్శించారు. కొత్త ప్రభుత్వమైనా రైతులకు మేలు చేసే నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్ రెడ్డి, పాపయ్య గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి రెడ్డి, కార్యదర్శులు నరసింహారెడ్డి, నిరంజన్, అలేందర్ పాల్గొన్నారు.

గవర్నర్ ఎక్స్ ఖాతా హ్యాక్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఎక్స్(ట్విటర్) ఖాతా హ్యాకింగ్‌కు గురైంది. మంగళవారం గవర్నర్ ఎక్స్ అకౌంట్‌లో సంబంధం లేని పోస్టులు దర్శనమిచ్చాయి. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. విషయాన్ని తక్షణమే సైబర్ క్రైమ్ పోలీసుల దృష్టికి రాజ్‌భవన్ అధికారులు తీసుకెళ్లారు. దీనిపై ఫిర్యాదు చేశారు.

ఎమ్మెల్సీ కవిత సోషల్ మీడియా ఖాతాలు హ్యాక్

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ ఖతాలు హ్యాక్ అయ్యాయి. సైబర్ నేరగాళ్లు మంగళవారం రాత్రి 10 నుంచి బుధవారం ఉదయం 11 గంటల వరకు వరసగా పలు సార్లు వాటిని హ్యాక్ చేసేందుకు ప్రయత్నించారని కవిత పేర్కొన్నారు. దుండగులు అనుమానాస్పదంగా లాగిన్ అయ్యి తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో సంబంధం లేని ఒక వీడియోను పోస్టు చేశారని తెలిపారు. విషయాన్ని గుర్తించిన ఆమె డీజీపీకి, సైబర్ సెక్యూరిటీ విభాగానికి వాటిని ట్యాగ్ చేస్తూ ఫిర్యాదు చేశారు.

తెలంగాణ గళం..దళం మేమే : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నాడు..నేడు..ఏనాడైనా తెలంగాణ గళం, దళం మేమేననీ, పార్లమెంట్‌లో తెలంగాణ వాణి బలంగా వినిపించాలంటే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటేయాలని ఆ పార్టీ కార్యానిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు కోరారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 16,17 లోక్‌సభల్లో బీఆర్ఎస్ ఎంపీలు 4,754 ప్రశ్నలు అడిగితే..కాంగ్రెస్ 1271, బీజేపీ 190 ప్రశ్నలు మాత్రమే అడిగారని తెలిపారు. తెలంగాణ హక్కులు, ప్రయోజనాల కోసం కేంద్రాన్ని డిమాండ్ చేసేది బీఆర్ఎస్ ఎంపీలు మాత్రమేనని పేర్కొన్నారు.

ఇంజినీరింగ్ శాఖల్లోనే రిటైర్డ్ అధికారులెక్కువ !

ఇరిగేషన్, ఆర్అండ్‌బీ,

- ఎంబీలో ఎనిమిది మందిపైనే
- పీఆర్‌లో ఒక్కరే



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ప్రభుత్వ శాఖల్లోని రిటైర్డ్ అధికారుల గుర్తింపు ప్రక్రియ ఆయా వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పంపిన 'మెమో' అధికారుల్లో సంచలనం రేపింది. ఎక్స్‌టెన్షన్‌లో ఉన్న అధికారులను ఉన్న ఫలంగా ఇంటికి పంపుతారా ? లేక కేవలం సమాచారం సేకరిస్తున్నారా ? అనే విషయమై కూడా జోరుగానే మంతనాలు సాగుతున్నాయి.

అన్ని ప్రభుత్వ శాఖల్లో కంటే ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్లల్లో రిటైర్డ్ అధికారులు అధికంగా ఉన్నారనే ప్రచారం ఇప్పటికే ఉంది. అయితే అందులోనూ సాగునీటిపారుదల, రోడ్లు, భవనాలు, మిషన్ భగీరథ శాఖల్లో ఎక్కువ మంది రిటైర్డ్ అధికారులు ఎక్స్‌టెన్షన్‌లో కొనసాగుతున్నట్టు అధికారిక సమాచారం. వీరంతా ఏడాది లేదా రెండేండ్ల కొనసాగింపు ఉత్తర్వులతోపాటు మరికొందరు 'అన్‌టిల్ పర్‌దర్ ఆర్డర్స్' పేర దీర్ఘకాలికంగా సర్వీసులో కొనసాగుతున్నారు. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం బీఆర్ఎస్ సర్కారు తమకు నచ్చిన ఉన్నతాధికారులను ఏండ్లతరబడి కొనసాగిస్తూ వస్తున్నది. ఇరిగేషన్ ప్రాజెక్టులు, భగీరథ, రోడ్లు, భవనాల శాఖ పనుల్లో వీరి సేవలను వాడుకుంటూ వచ్చింది. దీంతో రోస్టర్‌లో ఉద్యోగోన్నతుల కోసం ఎదురుచూస్తున్నవారికి తీవ్ర నిరాశే మిగిలింది. కొత్త ప్రభుత్వం రాకతో అర్హత కలిగిన ఆయా శాఖలకు చెందిన పలువురు సీనియర్ అధికారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. తమకూ ఉన్నత పదవులు లేదా ఉద్యోగోన్నతులు వస్తాయని భావిస్తున్నారు. ఈమేరకు సాగునీటి పారుదల, ఆర్అండ్‌బీ, మిషన్ భగీరథచ పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖల్లో సీనియర్ అధికారులు చర్చోపచర్చలు చేస్తున్నారు.

ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకునే పరిస్థితులు శాఖల్లో కనిపిస్తున్నాయి. సాగునీటి పారుదల శాఖల్లో ఇంజినీర్ ఇన్ చీఫ్ నుంచి మొదలు సీఈ, ఎస్ఈ, డీఈ దాకా ఎక్స్‌టెన్షన్లపై కొనసాగుతున్నారు. దాదాపు ఎనిమిది మంది రిటైర్డ్ అధికారులు ఉన్నారు. ఇందులో నలుగురు 'అన్‌టిల్ పర్‌దర్ ఆర్డర్స్' పేర అధికారాలను చెలాయిస్తున్నారు. మరో ఇద్దరు వచ్చేమార్చి 31 దాకా, ఒకరికి ఈనెలాఖరు వరకు, ఇంకొకరికి జులై 31వరకు ఎక్స్‌టెన్షన్ సర్వీస్‌పై కొనసాగనున్నారు. ఈమేరకు ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి పంపిన నివేదికలో సాగునీటి శాఖ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. అలాగే ఆర్అండ్‌బీలోనూ సుమారు ఎనిమిది మంది ఎక్స్‌టెన్షన్‌పై బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. మిషన్ భగీరథలో ఎనిమిది మంది రిటైర్డ్ అధికారులకు ఎక్స్‌టెన్షన్ అవకాశమిచ్చారు. కాగా పంచాయితీరాజ్ ఇంజినీరింగ్ శాఖలో మాత్రం ఒక్కరే ఉన్నారు. ఇందులో కొందరు ప్రభుత్వ అవసరాల కోసం నియమించుకున్న అధికారులు కాగా, మరి కొందరు పైరవీ చేసుకుని పోస్టులు సాధించుకున్న వారు. సమాచార సేకరణ పేర సీఎస్ పంపిన ఉత్తర్వులు, ఇప్పుడు పైరవీ అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. అయితే కొందరు మమ్మల్నీ 'రిలీవ్'చేయాలని ఇప్పటికే దరఖాస్తు సైతం పెట్టుకున్నారు. ఇందులో రోడ్లు, భవనాల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ గణపతిరెడ్డి తదితరులు ఉండటం గమనార్హం. అయితే మంత్రిగా ఛార్జీ తీసుకున్న క్రమంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ 'పాత అధికారులను అవసరమైతే కొనసాగిస్తాం..మాకు విషయాలు తెలియాలి కదా ? కొంతకాలం వారి సేవలు వాడుకుంటాం..తర్వాత సమీక్ష చేసి ఉంచాలా ? పక్కనపెట్టాలా అనేది నిర్ణయిస్తాం' అని వ్యాఖ్యానించారు. ఇదిలావుండగా ఈ నాలుగు శాఖల్లో ఉద్యోగోన్నతుల కోసం ఎదురుచూస్తున్న అధికారుల్లో మాత్రం సంతోషం కనిపిస్తుండటం గమనార్హం.

అదనపు ఆదాయ సమీకరణపై దృష్టి సారించండి

బకాయిలను సమకూర్చుకునే కార్యాచరణ రూపొందించండి

- ఉన్నతాధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అదనపు ఆదాయ వనరుల సమీకరణపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆర్థిక శాఖ ప్రధాన ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి పరిశ్రమలు, గనులు, భూగర్భ వనరులు, హౌజింగ్ కార్పొరేషన్, హౌజింగ్ బోర్డ్, హెచ్‌ఎండిఏ, టీఎస్ ఐఐసీ శాఖల్లోని ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల వారీగా ప్రభుత్వానికి రావాల్సిన పెండింగ్ బకాయిలపై చర్చించారు. పరిశ్రమలు, టీఎస్ఐఐసీ, హెచ్ఎండిఏ శాఖల పరిధిలో ఇప్పటివరకు జరిగిన భూ అమ్మకాలు, వాటి ద్వారా ప్రభుత్వానికి సమకూరిన ఆదాయం, ఇంకా రావాల్సిన నిధులు, బకాయిల సమీకరణ కోసం ఆయా శాఖలు రూపొందించే కార్యాచరణపై డిప్యూటీ సీఎం వివరాలను అడిగి తెలుసుకున్నారు. బకాయిలను ఎట్టి పరిస్థితుల్లోనైనా రాబట్టాలని ఆయన ఈ సందర్భంగా ఆదేశించారు. ప్రభుత్వానికి రావాల్సిన ఏ ఒక్క పైసానూ వదలొద్దని సూచించారు. ఇండస్ట్రియల్ పార్కులను వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. తూప్రాన్‌లో ఇండస్ట్రియల్ పార్కుకు ప్రభుత్వం 325 ఎకరాలను కేటాయించగా, ఇప్పటివరకు 139 ఎకరాలను ఆ పార్కుకు అప్పగించారని తెలిపారు. మిగతా భూమిని సేకరించాల్సి ఉందన్నారు. పరిశ్రమల శాఖ పరిధిలో ఉన్న జాయింట్ వెంచర్ల నుంచి ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయ వనరుల గురించి డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా ఆరా తీశారు. సంబంధిత అంశాలపై సమగ్ర నివేదికను సమర్పించాలంటూ అధికారులను ఆదేశించారు. హౌజింగ్ బోర్డ్ ఆధ్వర్యంలో చేపట్టిన 12 జాయింట్ వెంచర్ల ప్రాజెక్టుల్లో ఇప్పటికే ఆరు పూర్తయ్యాయని అధికారులు వివరించారు. ఈ ప్రాజెక్టు నుంచి ప్రభుత్వానికి రూ.955 కోట్లు రావాల్సి ఉండగా ఇప్పటికే రూ.430 కోట్ల వచ్చాయని వారు తెలిపారు. మిగతా రూ.525 కోట్లను రాబట్టేందుకు రూపొందించుకున్న కార్యాచరణ ప్రణాళిక గురించి హౌజింగ్ బోర్డ్ అధికారులు మంత్రికి వివరించారు. మిగిలిన భూములను గుర్తించి వాటిని కాపాడాలని భట్టి వారిని ఆదేశించారు. రాయల్టీ ద్వారా రావాల్సిన ఆదాయంలో ఉన్న బకాయిల గురించి మైనింగ్ అధికారులు వివరించారు. ఆదాయ సమీకరణపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలంటూ భట్టి ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇసుక కొరత లేకుండా చూడాలన్నారు. సమావేశంలో గనులు భూగర్భ వనరుల శాఖ ముఖ్య కార్యదర్శి మహేష్ దత్ ఎక్క, ఆర్థిక శాఖ సంయుక్త కార్యదర్శి హరిత, పరిశ్రమల శాఖ సంచాలకులు మల్సూర్, గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎమ్‌డీ విజయేంద్ర బోయి, హౌసింగ్ బోర్డ్ ఎమ్‌డీ మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ సిబ్బంది సమస్యలను పరిష్కరించండి


- ఉప ముఖ్యమంత్రికి టీఎస్‌జీహెచ్‌ఎంఏ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీ)ల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం (టీఎస్‌జీహెచ్‌ఎంఏ) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను బుధవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రాజభాను చంద్రప్రకాశ్, ప్రధాన కార్యదర్శి ఆర్ రాజగంగారెడ్డి, కోశాధికారి బి తుకారాం కలిసి వినతిపత్రం సమర్పించారు. గురుకుల సీఆర్టీ, కేజీబీవీ సిబ్బందిని రెగ్యులరైజ్ చేస్తామన్న హామీని బీఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చలేదని తెలిపారు. అమానవీయంగా ఉన్న పనివేళలను మార్చాలని విజ్ఞప్తి చేశారు. నెలలో రెండుసార్లు మాత్రమే రాత్రి విధులకు పరిమితం చేయాలని సూచించారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టళ్ల నిర్వహణకు పూర్తిస్థాయి వార్డెన్లను నియమించాలని కోరారు. ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేసిన కేజీబీవీల్లో పనిచేసే ప్రత్యేక అధికారిణిలకు కనీసం రూ.పది వేల అలవెన్సును అదనంగా చెల్లించాలని తెలిపారు. కేజీబీవీ ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేయాలనీ, టైంస్కేల్ వర్తింపచేయాలనీ, ఉద్యోగ భద్రత కల్పించాలని పేర్కొన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయులు, సిబ్బందికి, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న సీఆర్పీలు, ఎంఐఎస్, సీసీవో, ఐఈఆర్పీ తదితర కాంట్రాక్టు ఉద్యోగులకు ఆరోగ్య కార్డులివ్వాలనీ, పీఎఫ్, ఉద్యోగ విరమణ తర్వాత జీవితానికి భరోసా కల్పించాలని తెలిపారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల అనధికార డిప్యూటేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణకు ఆరుగురు కొత్త ఐపీఎస్‌లు

- కేటాయించిన కేంద్ర హోంశాఖ



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రానికి కొత్తగా ఆరుగురు ఐపీఎస్ అధికారులను కేటాయిస్తూ కేంద్ర హోం శాఖ బుధవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆరుగురు ఐపీఎస్ అధికారులలో ఒకరు మహిళ ఉన్నారు. 2022వ బ్యాచ్‌కు చెందిన ఈ ఆరుగురు ఐపీఎస్ అధికారులలో ఇద్దరు తెలంగాణ రాష్ట్రానికి చెందినవారే. ఇటీవలన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను కలిసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమకు ఐపీఎస్ అధికారుల కొరత ఉన్నదనీ, మొత్తం 29 మంది ఐపీఎస్ అధికారులను తమకు కేటాయించాలని ఆయన కోరారు. అయితే, పది మంది ఐపీఎస్ అధికారులను కేటాయించటానికి ఆ సమయంలో అమిత్‌షా అంగీకరించారు. ఇందులో తాజాగా ఆరుగురు ఐపీఎస్‌లను కేటాయించినట్టు తెలుస్తున్నది. రాష్ట్రానికి కేటాయించిన ఐపీఎస్ అధికారులలో మధ్యప్రదేశ్‌కు చెందిన అయేషా ఫాతిమా, మహారాష్ట్రకు చెందిన మంధరే సోహమ్ సునీల్, జమ్మూకాశ్మీర్‌కు చెందిన మనన్ భట్, తెలంగాణకు చెందిన పత్తిపాక సాయికిరణ్, రుత్విక్ సాయ్ కొట్టె, జార్ఖండ్‌కు చెందిన రాహుల్ కాంత్‌లు ఉన్నారు.

నేటినుంచి బడులు పునఃప్రారంభం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ పాఠశాలలకు బుధవారంతో సంక్రాంతి సెలవులు ముగిశాయి. గురువారం నుంచి బడుల్లో తరగతులు పునఃప్రారంభమవుతాయి. జూనియర్ కాలేజీల్లో తరగతులు బుధవారం నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈనెల 12 నుంచి 17 వరకు బడులకు, 13 నుంచి 16 వరకు జూనియర్ కాలేజీలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ప్రకటించిన సంగతి విదితమే.

మేడిగడ్డకు విజిలెన్స్ బృందం

- మేడిగడ్డ కంట్రోల్ రూమ్ కార్యాలయంలో తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం మేడిగడ్డ బ్యారేజీ, కన్నెపల్లి పంప్ హౌస్ పరిశీలనకు బుధవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిజి రాజీవ్ రతన్ బృందం వచ్చింది. అనంతరం మేడిగడ్డ బ్యారేజీ ఈఈ, డీఈలతో కలిసి స్థానిక హరిత హోటల్‌లో సమావేశమయ్యారు. బ్యారేజ్ వద్ద కంట్రోల్ రూమ్ కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు.

స్మార్ట్ మీటర్ల కోసం వికాస్‌లైఫ్ కేర్ కొత్త సంస్థ ఏర్పాటు

హైదరాబాద్ : స్మార్ట్ మీటర్ల తయారీ కోసం రీసైక్లింగ్ సంస్థ వికాస్ లైఫ్‌కేర్ కొత్త భాగస్వామ్యంలో అనుబంధ సంస్థను ఏర్పాటు చేసింది. తన సబ్సిడరీ జెనీసెస్ గ్యాస్ సొల్యూషన్స్‌తో ఇంద్రప్రస్థ గ్యాస్ లిమిటెడ్ భాగస్వామ్యంతో కొత్తగా ఐజీఎల్ జెనీసెస్ టెక్నలాజీస్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీన్ని 49:51 నిష్పత్తితో ఏర్పాటు చేసింది. ఈ భాగస్వామ్యంలో స్మార్ట్ మీటర్ల తయారీ యూనిట్‌ను నెలకొల్పడానికి రూ.108 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడించింది. ఏడాదికి 10 లక్షల స్మార్ట్ మీటర్ల సామర్థ్యంతో 2024 జులై నుంచి అందుబాటులోకి తేనున్నట్లు పేర్కొంది.

కొత్త ఉద్యోగంపై 89 శాతం మంది దృష్టి

- లింక్డ్ ఇన్ అధ్యయనంలో వెల్లడి

న్యూఢిల్లీ : ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో నిపుణులు తమ కెరీర్ భద్రతపై మరింత దృష్టి కేంద్రీకరిస్తున్నారని లింక్డిఇన్ వెల్లడించింది. దేశంలోని ప్రతీ 10 మందిలో దాదాపు 9 మంది (88%) నిపుణులు 2024లో కొత్త ఉద్యోగాన్ని పరిశీలిస్తున్నారని లింక్డ్ఇన్ తాజా 'జాబ్స్ ఆన్ ది రైజ్ లిస్ట్' అధ్యయనంలో పేర్కొంది. ఇది ఏడాదికేడాదితో పోల్చితే 2023లో 4 శాతం పెరిగిందని పేర్కొంది. లింక్డ్ఇన్ డాటా దాని ప్లాట్‌ఫారమ్‌లో జాబ్ సెర్చ్ యాక్టివిటీ 2022తో పోలిస్తే 2023 సంవత్సరంలో 9 శాతం పెరిగిందని పేర్కొంది.

సామ్‌సంగ్ ఫ్యూచర్ ఫెస్ట్ ఆఫర్లు

న్యూఢిల్లీ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ తన టెలివిజన్లపై అద్భుత ఆఫర్లను అందిస్తున్నట్లు తెలిపింది. నియో క్యూఎల్ఇడి4కె, 8కె, క్యుఎల్ఇడి, క్రిస్టల్ 4కె యుహెచ్‌డి తదితర 55 అంగుళాల పైబడిన పెద్ద టివిలపై క్యాష్‌బ్యాక్‌ను ప్రకటించింది. ఆయా టివిలపై రూ.1,24,999 విలువ గల గెలాక్సీ ఎస్23 అల్ట్రా స్మార్ట్‌ఫోన్, రూ,37,990 విలువ చేసే వైర్‌లెస్ సౌండ్‌బార్‌లను ఉచితంగా ఇస్తోన్నట్లు పేర్కొంది.

రాష్ట్రంపై పెట్టుబడిదారుల ఆసక్తి

(మొదటిపేజీ తరువాయి)

వేల కోట్ల కొత్త పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వంతో ఆ కంపెనీ ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ద్వారా 1,500 కొత్త ఉద్యోగాలను ఇచ్చేలా అది తన ప్రాజెక్టులను విస్తరించనుంది. రాష్ట్రంలోని మల్లాపూర్‌లో ప్రస్తుతమున్న సదుపాయాన్ని మరింత పెంచుకోవడానికి వీలుగా ఆ సంస్థ కొత్తగా పెట్టుబడులు పెడుతోంది. దీంతో ఆసియాలోనే ఔషధ పరిశ్రమకు హబ్‌గా పేరొందిన హైదరాబాద్ స్థానం ఆ రంగంలో మరింత సుస్థిరం కానుంది. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో భాగంగా ఆరాజెన్ లైఫ్ సైన్సెస్ సీఈవో మణి కంటిపూడి... సీఎం రేవంత్‌తో బుధవారం భేటీ అయ్యారు. ఫార్మా రంగంలో గ్లోబల్ లీడర్‌గా ఉన్న ఆ సంస్థ హైదరాబాద్‌లో భారీ పెట్టుబడికి ముందుకు రావటంపై సీఎం ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. రాబోయే ఐదేండ్లలో తెలంగాణలో తమ సంస్థ పెట్టుబడులను, కార్యకలాపాలను ప్రకటించటం సంతోషంగా ఉందని మణి కంటిపూడి అన్నారు. మరోవైపు తెలంగాణలో డేటా సెంటర్లను నెలకొల్పేందుకు వెబ్ వెర్క్స్ కంపెనీ రూ.5,200 కోట్ల పెట్టుబడులకు సిద్ధపడింది. డేటా సెంటర్ల నిర్వహణలో అగ్రగామి సంస్థల్లో ఒకటైన ఐరన్ మౌంటెన్ అనుబంధ సంస్థే వెబ్ వెర్క్స్. ముఖ్యమంత్రి రేవంత్ ఆ కంపెనీ సీఈవో విలియం మీనీ, వెబ్ వెర్క్స్ సీఈవో నిఖిల్ రాఠీతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటు, నిర్వహణపై ఆయన వారితో చర్చించారు. ఈ సందర్భంగా రూ.5,200 కోట్ల పెట్టుబడులకు వెబ్ వెర్క్స్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. హైదరాబాద్‌లో 10 మెగావాట్ల నెట్ వర్కింగ్-హెవీ డేటా సెంటర్‌లో ఇప్పటికే ఈ కంపెనీ రూ.1,200 కోట్లు పెట్టుబడిని పెట్టింది. దీనికి అదనంగా మరో రూ.4,000 కోట్లకు పైగా పెట్టుబడులతో రాబోయే సంవత్సరాల్లో గ్రీన్ ఫీల్డ్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ విస్తరించేందుకు తాజాగా ఒప్పందం చేసుకుంది. రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటును ముఖ్యమంత్రి స్వాగతించగా... రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయటం, దేశంలో తమ డేటా సెంటర్ కార్యకలాపాలను విస్తరించడంపై ఐరన్ మౌంటెన్ ఆనందం వ్యక్తం చేసింది.



రూ.వెయ్యి కోట్లతో కెమికల్ ప్లాంట్‌కు గోద్రెజ్ ఆసక్తి...

దీంతోపాటు సీఎం రేవంత్... గోద్రెజ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ చైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ నాదిర్ గోద్రెజ్‌తో కీలక సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో పరిశ్రమలకు అపారమైన అవకాశాలున్నాయని ఈ సందర్భంగా నాదిర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో పామ్ ఆయిల్ మిషన్‌ను నడపడంలో గోద్రెజ్ ఇప్పటికే కీలక పాత్ర పోషిస్తున్నదని గుర్తు చేశారు. ఖమ్మం జిల్లాలో మొదటి దశలో రూ. 270 కోట్ల పెట్టుబడితో దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మలేషియాకు చెందిన అతి పెద్ద పామాయిల్ కంపెనీ సిమ్ డార్బీతో గోద్రెజ్ జాయింట్ వెంచర్ కుదుర్చుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రూ.వెయ్యి కోట్లతో కెమికల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు గోద్రెజ్ అంగీకరించింది. దీంతోపాటు స్కిల్ డెవెలప్ మెంట్, రియల్ ఎస్టేట్, క్రీమ్‌లైన్ డెయిరీ తదితర రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై కంపెనీ ప్రతినిధులు సీఎంతో చర్చించారు. ఈ సమావేశానికి పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యారు.

రూ.8 వేల కోట్లతో గోడి ఇండియా భారీ ప్రాజెక్టు

గోడి ఇండియా ప్రయివేటు లిమిటెడ్ కంపెనీ రాష్ట్రంలో గిగా స్కేల్ బ్యాటరీ సెల్ తయారీ కేంద్రాన్ని నెలకొల్పనుంది. అందుకు సంబంధించి రూ.8 వేల కోట్ల మేర భారీగా పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఈ ప్రాజెక్ట్ మొదటి దశలో ఆరు వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయని ఆ కంపెనీ పేర్కొంది. ముందుగా 2.5 గిగావాట్ల కెపాసిటీ సెల్ అసెంబ్లింగ్ లైన్‌ను తయారు చేస్తారు. రెండో దశలో 10 గిగావాట్లకు దాన్ని విస్తరిస్తారు. ఒప్పందం సందర్భంగా గోడి ఇండియా కంపెనీ వ్యవస్థాపకుడు, సీఈవో మహేష్ గోడి... సీఎం రేవంత్‌తో పలు అంశాలపై చర్చించారు.

త్వరలోనే స్కిల్ యూనివర్సిటీ
సీఎం రేవంత్ రెడ్డితో గౌతమ్ అదానీ భేటీ

వీటితోపాటు రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు అదానీ గ్రూప్ ముందుకొచ్చింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో అదానీ గ్రూప్ చైర్మెన్ గౌతమ్ అదానీ, సీఎం రేవంత్‌తో భేటీ అయ్యారు. మొత్తం రూ.12,400 కోట్ల పెట్టుబడులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అదానీ గ్రూప్ అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. సీఎంతోపాటు మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో గౌతమ్ అదానీ, ఏరోస్పేస్, డిఫెన్స్ సీఈవో ఆశిష్ రాజ్‌వంశీ ఆయా ఒప్పందాలపై సంతకాలు చేశారు. అగ్రిమెంట్‌లో భాగంగా రాష్ట్రంలో అదానీ కంపెనీ గ్రీన్ ఎనర్జీ కింద 1,350 మెగావాట్ల సామర్థ్యంతో రెండు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులను ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం రూ. 5 వేల కోట్ల మేర పెట్టుబడి పెట్టనుంది. అదే అదానీ కంపెనీ రాష్ట్రంలోని చందన్‌వల్లిలో డేటా సెంటర్లను ఏర్పాటు చేయనుంది. 100 మెగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటుకు రూ.5 వేల కోట్ల పెట్టుబడులకు ముందుకొచ్చింది. ఇవిగాక అదానీ ఏరోస్పేస్, డిఫెన్స్ పార్క్‌లో కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్, క్షిపణి అభివద్ధి, తయారీ కేంద్రాలకు ఆ కంపెనీ రూ.వెయ్యి కోట్ల మేర పెట్టుబడులు పెట్టనుంది.

మరోవైపు ప్రజా పాలనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాను ఎంచుకున్న ప్రాధాన్యాల్లో ఒకటిగా చెబుతున్న స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై గౌతమ్ అదానీతో చర్చించారు. దీంతో యువతీ యువకుల నైపుణ్యాలు అభివద్ధి చెందుతాయని.. పోటీ ప్రపంచంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని ఈ సందర్భంగా సీఎం అన్నారు. స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటుకు అదానీ ఈ సందర్భంగా తన సంసిద్ధతను వ్యక్తం చేశారు. త్వరలోనే 'ఇంటిగ్రేటెడ్ స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ స్కిల్లింగ్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేస్తామని అన్నారు. పూర్తి వివరాలను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. అదానీ నిర్ణయాన్ని సీఎం స్వాగతించారు.

రూ.9 వేల కోట్లతో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్

జేఎస్ డబ్ల్యూ ఎనర్జీ అనుబంధ సంస్థ నియో ఎనర్జీ... రాష్ట్రంలో రూ.9 వేల కోట్ల పెట్టుబడితో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. జేఎస్ డబ్ల్యూ గ్రూప్ చైర్మెన్ సజ్జన్ జిందాల్, ముఖ్యమంత్రితో సమావేశమై ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అనేకాంశాలపై చర్చలు జరిపారు. ఈ కొత్త ప్రాజెక్ట్ 1,500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని వివరించారు. వీటితోపాటు అంబుజా సిమెంట్స్ లిమిటెడ్ రాష్ట్రంలో రూ.1,400 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకుంది. ఏడాదికి 6 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో సిమెంట్ గ్రైండింగ్ యూనిట్‌ను ఆ కంపెనీ ఏర్పాటు చేయనుంది.

సీట్ల సర్దుబాటులో సమస్యల్లేవు

- ఆర్జేడీ, జేడీయూ ప్రకటన
- విభేదాలు బీజేపీ సృష్టేనని ఆగ్రహం

పాట్నా : బీహార్‌లో అధికారంలో ఉన్న మహా కూటమిలోని సంకీర్ణ భాగస్వామ్య పక్షాల మధ్య సీట్ల సర్దుబాటు విషయంలో ఎలాంటి విభేదాలు, సమస్యలు లేవని ఆర్జేడీ, జేడీయూ పార్టీల నేతలు స్పష్టం చేశారు. ఈ రెండు పార్టీలు జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలో భాగస్వాములుగా ఉన్న విషయం తెలిసిందే. ఆర్జేడీ నేత, ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ తమ మధ్య విభేదాలు లేవని ప్రకటించారు. జేడీయూ సీనియర్ నేత, రాష్ట్ర మంత్రి విజయ్ కుమార్ చౌదరి కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుకు సంబంధించి అధికార కూటమిలో భాగస్వామ్య పక్షాల మధ్య...ముఖ్యంగా కీలక పార్టీలైన ఆర్జేడీ, జేడీయూ మధ్య విభేదాలు పెరిగాయంటూ మీడియాలో వార్తలు వస్తున్నాయి. దీనిపై చౌదరి స్పందిస్తూ అంతా సజావుగా సాగుతోందని, అధికార కూటమి బలంగా ఉన్నదని చెప్పారు. 'ఈ కథనాలు, ఊహాగానాలు అన్నీ మీడియా సృష్టే. ఎలాంటి సమస్యలు లేవు' అని జేడీయూ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు సన్నిహితుడు అయిన చౌదరి వ్యాఖ్యానించారు. మహా కూటమిలో ఎవరికీ అసంతృప్తి లేదని కూడా ఆయన చెప్పారు. సీట్ల సర్దుబాటును సాధ్యమైనంత త్వరగా ఖరారు చేయాలని, లేకుంటే ఎన్నికల అవకాశాలపై ప్రభావం పడుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా తమ ప్రభుత్వం సాధించిన విజయాలను ఆయన వివరించారు. కాగా సంక్రాంతి పండుగ సందర్భంగా చౌదరి సోమవారం ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీదేవిల అధికార నివాసానికి వెళ్లి వారితో కలిసి అల్పాహారం తీసుకున్నారు. తద్వారా మహా కూటమిలో విభేదాలు లేవని సంకేతాలు పంపారు. కూటమిపై మీడియాలో వస్తున్న వార్తల వెనుక బీజేపీ ప్రమేయం ఉన్నదని ఈ రెండు పార్టీలు ఆరోపిస్తున్నాయి. రాష్ట్రంలోని లోక్‌సభ స్థానాల్లో ఈ రెండు పార్టీలు కలిసి మెజారిటీ స్థానాల్లో పోటీ చేస్తాయని వార్తలు వస్తున్నాయి. కూటమిలో భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, వామపక్షాలకు మిగిలిన స్థానాలు వదిలిపెడతారని సమాచారం. బీహార్‌లో ఎన్డీఏని నిలువరించేందుకు ఈ రెండు పార్టీలు ఓ ఫార్ములాను కూడా రూపొందించాయి. దీని ప్రకారం రాష్ట్రంలో మొత్తం 40 లోక్‌సభ స్థానాలు ఉండగా ఆర్జేడీ, జేడీయూ కలిసి 16 లేదా 17, కాంగ్రెస్ 4-6, వామపక్షాలు 1-2 సీట్లకు పోటీ చేస్తాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీతో జట్టు కట్టి బరిలో దిగిన జేడీయూ 17 స్థానాల్లో పోటీ చేసి 16 చోట్ల గెలిచింది. ఈ కూటమి మొత్తంమీద 39 స్థానాల్లో విజయం సాధించింది. కాంగ్రెస్‌కు ఒక సీటు రాగా ఆర్జేడీకి ఒక్కటి కూడా అది కూడా దక్కలేదు.

ప్రజల ఓట్లపైనే బీజేపీకి ప్రేమ

- రామునిపై కాదు : వీహెచ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీజేపీకి రామునిపై కంటే హిందువుల ఓట్లపైనే ఎక్కువ ప్రేమ ఉందని మాజీ ఎంపీ వి. హనుమంతరావు విమర్శించారు. రాముడిని కూడా రాజకీయాల్లో లాగి ఆపార్టీ ఓట్లు పొందాలని చూస్తోందన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. 'అయోధ్యలో రాముడి గుడి కట్టారు.అందరూ పోతారు.ఇవ్వాలో రేపో మేము పోతాం. దేవుడి మీద అందరికి భక్తి ఉంటది. నువ్వు పిలిచినప్పుడే రావాలి అంటే ఎలా?' అంటూ మోడీని ప్రశ్నించారు.

ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి

- ఆదివాసీ కాంగ్రెస్ విస్తృత సమావేశంలో : బెల్లయ్య నాయక్ పిలుపు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి కార్యకర్తా కృషి చేయాలని ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మెన్ బెల్లయ్యనాయక్ పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా చాటాలని కోరారు. 17 పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకునేందుకు శక్తివంచన లేకుండా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని సూచించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఇందిరాభవన్‌లో ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర విస్తృత సమావేశంలో బెల్లయ్యనాయక్ మాట్లాడారు. రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర ఉద్దేశాలను ప్రతి గిరిజన కుటుంబానికి చేరవేయాలనీ, అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన డిక్లరేషన్ అమలు చేయాలనీ, రాష్ట్రంలో ఉన్న 54 కార్పొరేషన్లలో చైర్మెన్, డైరెక్టర్ పదవులు ఇవ్వాలంటూ సమావేశంలో తీర్మానించారు.

బీసీ టీచర్లకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలి

- బీసీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణుడు
- క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన మంత్రి పొన్నం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీసీ ఉపాధ్యాయులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని బీసీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు కె కృష్ణుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు క్రీమీలేయర్‌ను తొలగించాలని కోరారు. బీసీటీఏ నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీని మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య బుధవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఎఫ్ఎల్ఎన్, ఉన్నతిని రద్దు చేయాలని కృష్ణుడు కోరారు. నెట్‌వర్క్ సౌకర్యం లేని పాఠశాలల్లో ఎఫ్ఆర్ఎస్‌ను మ్యానువల్‌గా తీసుకోవాలని సూచించారు. మల్టీజోన్-1 పరిధిలో మిగిలిపోయిన, మల్టీజోన్-2లో పదోన్నతులను, బదిలీలను వెంటనే చేపట్టాలని తెలిపారు. ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనం కార్మికులకు రూ.పది వేల పారితోషికాన్ని చెల్లించాలని తెలిపారు. ప్రతి పాఠశాలకూ ఒక స్వీపర్‌ను కేటాయించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీటీఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎస్ విజయకుమార్, రాములు, రాఘవేందర్, మల్లేష్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు పెండింగ్ పాల బిల్లులు చెల్లించండి

- సమాఖ్య జాయింట్ రిజిస్ట్రార్‌కు తెలంగాణ రైతు సంఘం వినతి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

విజయ డెయిరీకి పాలు పోస్తున్న రైతులకు సంబంధించిన పెండింగ్ పాల బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం కోరింది. పాడి రైతులకు పెట్టుబడి, పశుపోషణ, దాణా ఖర్చులు విపరీతంగా పెరిగాయని పేర్కొంది. పాల ఉత్పత్తిని పెంచేందుకు పాడి రైతులను ప్రోత్సహించేందుకు లీటర్‌కు రూ. 5 ఇన్సెంటివ్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిందని గుర్తు చేసింది. ఈమేరకు బుధవారం హైదరాబాద్‌లోని లాలాపేటలోని తెలంగాణ పాడి పరిశ్రమ అభివృద్ధి సమాఖ్య జాయిట్ రిజిస్ట్రార్ ఏ.మనోజ్‌కు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్, ఉపాధ్యక్షులు పి. జంగారెడ్డి, సహాయ కార్యదర్శి మూడ్‌శోభన్, రాష్ట్ర నాయకులు రామకృష్టారెడ్డి, ముసిలయ్య, జే. యాదయ్య, కె. జంగయ్య జి. యాదయ్య, ఎస్. ప్రశాంత్, కె. లాలు తదితరులు వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వం ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలను 2021 జనవరి నుంచి ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. డబ్బులు ఇవ్వకపోవడంతో ఆయా గ్రామాల్లో రైతులు ప్రయివేటు డెయిరీలను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో 26.82 లక్షల కుటుంబాలు పశుపోషణపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నాయని గుర్తు చేశారు.

రైతు డిక్లరేషన్ అమలు చేస్తాం

- నెలాఖరులోపు రైతుబంధు జమ : వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఆంధ్రానగర్‌లో ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణ

నవతెలంగాణ-నందిపేట్/డిచ్‌పల్లి

ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సరే.. రైతు డిక్లరేషన్‌ను అమలు చేసి తీరుతామని వ్యవసాయ, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలం ఆంధ్రానగర్‌లో నందమూరి తారకరామారావు విగ్రహాన్ని బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తాము ఎక్కడ ఉన్నా, ఏ పదవిలో ఉన్నా రైతాంగ సంక్షేమమే ఎజెండాగా పని చేస్తున్నామన్నారు. నందమూరి తారకరామారావు ఆశీస్సులతో రాజకీయాల్లోకి వచ్చిన తామంతా, ఆ మహానుభావుని ఆశయాలకు అనుగుణంగా అదే నిబద్ధతతో, నిజాయితీగా ముందుకెళ్తున్నామని చెప్పారు. ఎన్టీఆర్ శ్రీకారం చుట్టిన సంక్షేమ పథకాలను నేడు దేశమంతటా అన్ని రాజకీయ పార్టీలు అమలు చేస్తున్నాయని గుర్తు చేశారు. తెలుగు ప్రజల కీర్తిని నలుదిశలా చాటిన దార్శనికుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. రైతాంగ అవసరాలు, కష్టాలు తెలిసిన వ్యక్తిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని తెలిపారు.



ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతాంగ ప్రయోజనాల విషయంలో ఎంతమాత్రం రాజీ పడబోమని, ఎన్నికల సమయంలో రైతాంగ డిక్లరేషన్‌లో పొందుపర్చిన ప్రతి హామీనీ నెరవేరుస్తామని భరోసా ఇచ్చారు. ఎప్పటికీ రైతు సగర్వంగా తలెత్తుకుని నిలబడాలన్నదే తమ సంకల్పమని అన్నారు. ఇప్పటికే రెండెకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన 29 లక్షల మంది రైతులకు రైతు బంధు అందించామని, మిగతా రైతులకు కూడా రేపటి నుండే ఖాతాల్లో రైతుబంధు డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ నెలాఖరు లోపు రైతులందరి ఖాతాల్లో రైతుబంధు నిధులు పడతాయని చెప్పారు. రైతులకు రుణమాఫీ అమలు చేసే విషయంలో కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంతో పట్టుదలతో కృషి చేస్తున్నారన్నారు. అంతకు ముందు డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) గ్రామానికి చేరుకున్న మంత్రి తుమ్మలకు బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి తదితరులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మెన్ దాదన్నగారి విఠల్‌రావు, ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి తొలివారంలోనే ఏపీ బడ్జెట్!

- రెండుమూడ్రోజులే అసెంబ్లీ సమావేశాలు

అమరావతి : ఏపీ రాష్ట్ర శాసనసభ వార్షిక బడ్జెట్ సమావేశాలను వచ్చే ఫిబ్రవరి నెల తొలి వారంలోనే నిర్వహించేందుకు ప్రభుత్వం యోచిస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఎన్నికల ప్రచారానికి అడ్డంకులు లేకుండా ఈ సమావేశాలు ఉండేలా రెండుమూడ్రోజులే నిర్వహించనున్నారు. ఈ మేరకు ఇప్పటికే ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వద్ద చర్చలు జరిగాయి. కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి ఒకటినే ప్రవేశపెట్టనున్నారు. ఈ బడ్జెట్ ప్రవేశపెట్టిన కొద్ది రోజుల్లోనే శాసనసభ, శాసనమండలిని సమావేశపరిచి రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. ఓట్ ఆన్ అక్కౌంట్ విధానంలో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో భాగంగా తొలి రోజు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. మరుసటి రోజు బడ్జెట్‌ను ప్రవేశపెట్టి..నామమాత్రపు చర్చతో మూడో రోజు బడ్జెట్‌ను ఆమోదింపజేస్తారు. అయితే అనేక మంది వైసిపి ఎమ్మెల్యేలను ప్రస్తుత సిట్టింగ్ స్థానాల్లో కాకుండా వేరే నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జీలుగా మార్చడం, కొందరికి సీటు నిరాకరించిన నేపథ్యంలో అధికార పార్టీలో కొంచెం గందరగోళం నెలకొంది. ఈ కారణంగా అసెంబ్లీ సమావేశాలకు ఎంతమంది ఎమ్మెల్యేలు వస్తారనేదానిపైనా ప్రభుత్వం దృష్టి సారించింది.

ఎమ్మెల్యే మల్ రెడ్డికి శుభాకాంక్షలు



నవతెలంగాణ - తుర్కయంజాల్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని బుధవారం ఆయన నివాసంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.

పూజలు చేసిన సీఎం సతీమణి గీతారెడ్డి



నవతెలంగాణ - సంతోష్ నగర్

సంక్రాంతి పండుగ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సతీమణి గీతారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించారు. తర్వాత వారు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస శర్మ ఆలయ పాలక మండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, సీఎం సోదరుడు కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

'భవన' కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



- సీఐటీయూ డిమాండ్

నవతెలంగాణ - ధూల్ పేట్

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు ఎం మీనా, ఎం శ్రావణ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. గోల్కొండ లేబర్ అడ్డా దగ్గర సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులకు యూనియన్ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు అడ్డాల వద్ద సరైన సౌకర్యాలు లేకపోవడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండ, వాన అనే తేడా లేకుండా పని కోసం పడి కాపులు కాస్తున్నారని అన్నారు. కార్మికులకు పని సరిగా దొరకకపోవడంతో ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం వాళ్లపై దృష్టి పెట్టి, పని కల్పించాలని కోరారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణంలో కూడా నిర్వహించి, కార్మికులకు పని కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గోల్కొండ అడ్డా మీద కార్మికులకు తాగునీటి, బాత్రూం వంటి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ అడ్డా వద్ద ఐదు రూపాయలు భోజనాన్ని కూడా ఏర్పాటు చేయాలన్నారు. కార్మిక సంక్షేమ బోర్డులో అనేక నిధులు ఉన్నా ఖర్చు చేయడం లేదని మండిపడ్డారు. లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని కార్మికులని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నగర నాయకులు జి.విఠల్, కార్వాన్ జోన్ కన్వీనర్ కళ్యాణ్, పి.గోల్కొండ లేబర్ అడ్డా నాయకులు రాజేష్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధులే భూ బకాసురులు

ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి బొర్ర రవిమాదిగ

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజా ప్రతినిధులే భూ కబ్జాదారులుగా మారుతున్నారని రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ మాజీ అధికార ప్రతినిధి బొర్ర రవి మాదిగ ఆరోపించారు. ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా చూడాలని కోరుతూ బాలాపూర్ తహసీల్దార్ మాధవి రెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుమన్ రావులకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో అధికారుల సహకారంతో ప్రజాప్రతినిధులే ప్రభుత్వ చెరువులను, కుంటలను, ఎఫ్‌టీఎల్ శిఖం భూములను స్వాధీనం చేసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ కోట్లాది రూపాయలు గడిస్తున్నారని మండిపడ్డారు.

అధికారుల అండదండలతోనే ప్రజా ప్రతి నిధులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు అందిన కాడికి చెరువులు, కుంటలను మా యం చేస్తున్నారని ఆరోపించారు. బాలాపూర్ కొంతమోని కుంటకు సంబం ధించిన అక్రమ వెంచర్ గృహ నిర్మాణాలు జరపబోతున్నారని కమిషనర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, అందులో మేయర్, డిప్యూటీ మేయర్, స్థానిక బాలా పూర్ కార్పొరేటర్లు చెరువుకుంటల పరిరక్షణ కమిటీ ఇలాకాలోనే చెరువు కుం టలు మాయం అయ్యాయని ఆరోపించారు. ఈ విషయంపై ఇరిగేషన్ ఏఈకి సమాచారం ఇస్తే.. తహసీల్దార్‌కు చెప్పాలని, తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తే.. కమిషనర్‌కు ఇవ్వాలని అన్నారని చెప్పారు. ఇలా ఒకరి మీద ఒకరు ప్రభుత్వ అధికారులు చెప్పుకుంటూ కాలం గడుపుతున్నారు కానీ..సమస్యను పరిష్కరించడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

సమయానికి బస్సులు నడపాలి



- ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యార్థుల సమయానికి అనుగుణంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఎస్ఎఫ్ఐ సిటీ కాలేజీ కార్యదర్శి బి.చంటి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం నగర్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిటీలో ప్రభుత్వ ప్రయివేటు కాలేజీలకు వెళ్లే విద్యార్థులకు అనుగుణంగా బస్సులు నడపాలని, వచ్చిన ఒకటి రెండు బస్సుల్లో వందల సంఖ్యలో విద్యార్థులు, మహిళలు ఉండడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వీరికితోడు ప్రభుత్వ, ప్రయివేట్ ఉద్యోగులు అధిక సంఖ్యలో ఉండడంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదని చంటి వాపోయారు. తక్షణమే సిటీలోని ఉస్మానియా యూనివర్సిటీ, నిజాం కాలేజీల రూట్లో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థి యువజన సంఘాలను ఐక్యం చేసి ఆర్టీసీ డిపో ముందు పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన ఆర్టీసీ అధికారులకు హెచ్చరించారు.

చెరువు శిఖం

భూమిని కాపాడాలంటూ ఫిర్యాదు



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

కబ్జాకు గురైన చెరువు శిఖం భూమిని కాపాడా లంటూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహ సీల్దార్ రవీందర్ దత్తుకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ మాట్లాడుతూ మండల పరిధిలోని తారమతిపేట గ్రామ రెవెన్యూ పరిధిలోని పోల్కమ్మ చెరువు శిఖం భూమిని స్థానిక రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసి ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ఈ శిఖం భూమిలో నిబంధనలకు విరుద్ధంగా రోడ్లు వేశారన్నారు. గతంలో కూడా ఈ విషయాన్ని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని ఆరోపించారు. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా అనేక చెరువులు, కుంటలు, శిఖం, బఫర్ జోన్, ఎఫ్‌టిఎల్ పరిధిలోని భూములు అన్యాక్రాంతమవుతున్నాయని ఆరోపించారు. ఫిర్యాదు చేసిన వారిలో శివ కుమార్, యాదయ్య, శివ తదితరులు ఉన్నారు.

భూదాన్ భూమిని కాపాడకపోతే..

పేదలతో గుడిసెలు వేయిస్తాం

- సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు యాదయ్య



నవతెలంగాణ-తుర్కయంజాల్

భూదాన్ భూమిని రెవెన్యూ అధికారులు కాపాడకపోతే..పేదలతో గుడిసెలు వేయిస్తామని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఓరుగంటి యాదయ్య అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, తుర్కయంజాల్ రెవెన్యూ సర్వే నెంబర్ 206 ఏ.4-29 గుంటల భూదాన్ భూమి ఉందన్నారు. ఈ భూమిని భూ కబ్జాదారుల నుంచి కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 2016 నుండి సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసిందని గుర్తుచేశారు. రెవెన్యూ అధికారుల అలసత్వం, మున్సిపాలిటీ పట్టణ ప్రణాళిక అధికారుల అక్రమ దందా కారణంగా భూదాన్ భూమి కబ్జాకు గురవుతుందని ఆరోపించారు. మున్సిపాలిటీ ఏర్పడిన అనంతరం భూదాన్ భూమిలో ఒక రియాల్టర్ ఒక ప్రజా ప్రతినిధిని అడ్డం పెట్టుకొని అక్రమ లేఔట్ చేశారని ఆరోపించారు. తదానంతరం కొందరు ప్రజాప్రతినిధులు, రియల్ ఎస్టేట్ వ్యాపారితో కుమ్మక్కై ఆ భూమిలో నిర్మాణ అనుమతులు ఇప్పించడం ద్వారా భూదాన్ భూమిని కబ్జా చేస్తున్నారని అన్నారు. ఈ విషయం అనేక పత్రికలలో వచ్చినప్పటికీ ప్రజా ప్రతినిధుల ముసుగులో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం ద్వారా కొందరు భూదాన భూమిని కాజేయాలని ప్రయత్నం చేయడం చాలా సిగ్గుచేటని అని అన్నారు. ఇప్పటికైనా భూదాన్ భూమికి హద్దురాళ్లను ఏర్పాటు చేసి, అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం తోపాటు నిర్మాణంలో ఉన్న అన్ని అక్రమ కట్టడాలను తొలగించాలని డిమాండ్ చేశారు. అక్రమ లేఔట్ ద్వారా భూదాన్ భూమిని కబ్జా చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారిపైన, ఒక కన్వెన్షన్ హాల్ యజమాని పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీపీఐ డిమాండ్ చేస్తుందన్నారు. బుధవారం జరిగిన సర్వే ఆధారంగా రెవెన్యూ అధికారులు వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఒకవేళ భూదాన్ భూమిని కాపాడకపోతే..కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం తోపాటు పేదలతో గుడిసెలు వేయిస్తామని హెచ్చరించారు. నిర్మాణ అనుమతులు ఇచ్చిన మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

యోగ ఒక గొప్ప ఔషధం : ఉప్పల



నవతెలంగాణ -నాగోల్

మానసిక ఒత్తిళ్లతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ యోగ ఒక గొప్ప ఔషధం అని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. సత్య సాయి ధ్యానమండలి బ్రహ్మయ్య గురూజీ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలలో ఈ నెల 21 నుండి 25 వరకు నిర్వహించే ఉచిత అంతర్ముఖ యోగ శిక్షణా తరగతుల గోడపత్రికను బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈనెల 21న ఎల్బీనగర్‌లోని చిత్రాలు లేఅవుట్ లో, 23న హస్తినాపురంలోని పద్మ స్వామి ఆచార్య కమ్యూనిటీ హాలో, 25న దిల్‌సుఖ్‌నగర్‌లోని లోటస్ ల్యాప్స్‌ల్లో నిర్వహించనున్నట్లు వివరించారు. అనంతరం ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యానికి మించినటువంటి సంపద మరొకటి లేదన్నారు. అటువంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మన భారతీయ సనాతన ఋషులు అందించిన గొప్ప జీవన విధానం యోగ సాధన అని అన్నారు. ఈ యోగ శిక్షణా తరగతులను పూర్తిగా ఉచితంగా అందజేయనున్నట్లు ప్రముఖ యోగ గురువు, యోగ రత్న అవార్డు గ్రహీత ఇస్మాయిల్ గురూజీ తెలిపారు. ఈ శిక్షణలో పాల్గొనేవారు 9603256572 ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాగృతి అభ్యుదయ సంఘం భావన శ్రీనివాస్, ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ఫౌండేషన్ లయన్ రామచంద్రరావు, తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూర మల్సూర్ గౌడ్, ప్రముఖ యోగ మాస్టర్ శ్రీనివాసులు, నరేందర్ గురూజీ, పొనగాని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మైనర్ మృతి



నవతెలంగాణ-హయత్ నగర్

రోడ్డు ప్రమాదంలో మైనర్ మృతి చెందాడు. ఈ ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ చందర్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం..పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని పసుమాముల గ్రామానికి చెందిన నడికుడి మనోజ్(13). కుంట్లూర్‌లో ఉన్న సన్ రైజ్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. సంక్రాంతి పండుగ సందర్భంగా మనోజ్ తన అమ్మమ్మ ఊరు అయిన పోచంపల్లికి వెళ్లాడు. తిరిగి వస్తున్న క్రమంలో హయత్ నగర్ బస్ స్టాండ్ వద్ద దిగి తన ఇంటికి వెళ్లేందుకు గాను ఓ ద్విచక్ర వాహనదారుడిని లిఫ్ట్ అడగ్గా..అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాచారం గ్రామానికి చెందిన గండిపల్లి సంజీవ అనే యువకుడు లిఫ్ట్ ఇచ్చాడు. సరిగ్గా పసుమాముల గ్రామానికి రాగానే ఎదురుగా బొలేరా వాహనం వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో వెనుక కూర్చున్న మనోజ్ అక్కడికక్కడే మృతిచెందాడు. సంజీవ్ తలకు బలమైన గాయాలయ్యాయి. ప్రస్తుతం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చందన చెరువు

కబ్జాదారులపై చర్యలు తీసుకోండి



- కార్పొరేటర్ బైగళ్ల బాలమణి

నవతెలంగాణ - మీర్ పేట్

జిల్లెల్లగూడ చందన చెరువులో కబ్జా చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకొని, చెరువు శిఖం భూమిని కాపాడాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ కార్పొరేటర్ బైగళ్ల బాలమణి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కందుకూరు రెవెన్యూ డివిజన్ అధికారి(ఆర్డీఓ), బాలాపూర్ మండల్ ఉప తహసీల్దార్‌ను కలిసి, వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లెల్లగూడ గ్రామం చందన చెరువు సర్వే నెంబర్ 155 శిఖం భూమిని ఆక్రమించి, ఎస్వైఆర్ ఫంక్షన్ హల్ నిర్మాణం చేయడమే కాకుండా..రోడ్డు నిర్మాణం చేస్తున్నారని ఆరోపించారు. ఆ చెరువు శిఖం భూమిని అంబేద్కర్ నగర్ బస్తీ మాదిగలకు (డప్పు వాని భూమి) చాలా ఏళ్ల కిందట ప్రభుత్వం ఇచ్చిందని గుర్తుచేశారు. చాలా సంవత్సరాలు వ్యవసాయం కూడా చేశామని చెప్పారు. ఈ విషయంపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. 155 సర్వే నెంబర్ మొత్తం సర్వే నిర్వహించి, హద్దులు పాతించి అక్కడ ఉన్న అక్రమ రేకుల షెడ్ కూడా తీసేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో జాలిగం మల్లేష్, కాల కుమార్, డి బాలయ్య, బైగళ్ల ఓంప్రకాశ్, జంగయ్య, వెంకటేష్, మహేందర్, సహదేవ్, శ్రీనివాస్, కుమార్, విక్రమ్, కృష్ణా, దర్శన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆవిష్కారమవుతోన్న చారిత్రాత్మకమైన ఘట్టం



- లతామా ఫౌండేషన్ నిర్వాహకురాలు, చైర్మన్ మాధవీలత

నవతెలంగాణ - ధూల్‌పేట్

అయోధ్యలో ప్రస్తుతం ఎంతో చారిత్రాత్మకమైన ఘట్టం ఆవిష్కారమవుతోందని లతామా ఫౌండేషన్ నిర్వాహకురాలు, చైర్మన్ మాధవీలత కొంపెల్ల అన్నారు. అయోధ్యలో రామమందిర ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని హైదరాబాద్ పార్లమెంటు పరిధిలో ఆరు రోజుల పాటు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాతబస్తీలో వివిధ ప్రాంతాలలో భాగంగా మొట్ట మొదటి కళ్యాణాన్ని గత రాత్రి చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని చార్‌కమాన్, మామాజుమ్లా ఫాటక్, మహావీర్ దళ్ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఆమె చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం వద్ద పూజలు నిర్వహించి, సీతా రాముల విగ్రహాలను పల్లకిలో ఉంచి కళ్యాణ వేదిక వద్దకు ఊరేగింపుగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..అయోధ్యలో ప్రస్తుతం ఎంతో చారిత్రాత్మకమైన ఘట్టం ఆవిష్కారమవుతోందని, ఇంతటి మహోత్తర సమయాన్ని పురస్కరించుకొని దేశమంతా వేడుకలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో లతామా ఫౌండేషన్ వారి తోపాటు, స్థానిక నిర్వాహకులు డాక్టర్ సరితా అగర్వాల్, పవన్ మిశ్రా, అనిల్ బజాజ్, నీరజ్ అగర్వాల్, పంకజ్ అగర్వాల్, గౌరి శంకర్ సోని, రేణు సోని, కాళీ చరణ్, సోహన్ లాల్, విష్ణు సోని, అనూప్ బన్సల్, ముఖేష్ అగర్వాల్, మేఘారాణి అగర్వాల్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

బకాయిల చెల్లింపులకు

సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు

నవతెలంగాణ- నాగోల్

సింగరేణి సంస్థలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో పని చేసి రిటైర్డ్ అయిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు బకాయిల చెల్లింపుల కోసం సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసి నట్లు సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉప ప్రధాన కార్యదర్శి ఆలవందారు వేణుమాధవ్, ఉపాధ్యక్షులు కంచ బీర య్య, ఎర్ర ప్రభాకర్‌లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. చెల్లిం పుల్లో భాగంగా ఈ నెల 19న 32 శాతం లాభాల వాటా, ఏప్రిల్ నుండి అక్టోబర్ 2023 వరకు పని చేసి రిటైర్డ్ అయిన కార్మికులకు ఈ నెల 21 నుండి పీఎల్ఆర్ (దీపావళి బోనస్) 85000 చెల్లిం చనున్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నట్లు వారు తెలిపారు. సింగరేణి విశ్రాంత ఉద్యోగుల బకాయిలు చెల్లించేందుకు కృషిచేసిన సింగరేణి సంస్థ యజమాన్యానికి, కార్మిక సంఘ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.





ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- సౌత్ జోన్ ఆర్టీఓ సదానందం

నవతెలంగాణ - ధూల్ పేట్

వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సౌత్ జోన్ ఆర్టీవో సదానందం అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని బండ్లగూడలోని సౌత్ జోన్ ఆర్టీవో కార్యాలయంలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ వాహనాదారులు విధిగా నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చు అని అన్నారు. వాహనాదారులు తప్పకుండా లైసెన్సు కల్గిఉండాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని కోరారు. సెల్ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలను నడపవద్దని హెచ్చరించారు. ఆర్టీఓ ఇన్స్‌పెక్టర్ టి. వెంకటేశ్వరరావు, సొలొమోన్ ఏఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
గురువారం | జనవరి 18, 2024 | www.navatelangana.com

వైకల్యాలున్న పిల్లలకు మద్దతుగా మారథాన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రొక్టర్ అండ్ గ్యాంబుల్ ఇండియా-టైడ్, ఏరియల్ మొదలైన బ్రాండ్‌ల తయారీ కర్మాగారం నుంచి 300 కంటే ఎక్కువ మంది ఉద్యోగులు, ఇటీవల వైకల్యాలున్న వ్యక్తులను ప్రోత్సహించడానికి కంపెనీ నిబద్ధతకు అనుగుణంగా వైకల్యాలున్న పిల్లలకు మద్దతుగా మారథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఉద్యోగి కోసం, వారి సహకారానికి గాను కంపెనీ కొంత మొత్తాన్ని ప్రకటించింది. సమిష్టిగా, ఈ ప్రయత్నం రూ.3లక్షలను సేకరించింది. ఈ సందర్భంగా సుమిత్ రాణా, ప్లాంట్ హెడ్-హైదరాబాద్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్, పీఅండ్‌జీ ఇండియా మాట్లాడుతూ ' పీఅండ్‌జీలో మేం చేసే సేవ కమ్యూనిటీలు, మేం పని చేసే చోట సానుకూల ప్రభావం చూపడం మా బాధ్యతగా బావిస్తున్నాం. మా కంపెనీ, బ్రాండ్, సేవలను మరింత కలిపి మేం చేరుకునే విభిన్న వినియోగదారులకు అందుబాటులో ఉండేలా చేయడానికి మేం చేయాల్సిన పని చాలా ఉందని గుర్తించాం" అని తెలిపారు.

నవతెలంగాణ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జేటీసీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

నవతెలంగాణ తెలుగు దినపత్రిక నూతన డైరీ, క్యాలెండర్‌ను హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) సి.రమేష్ బుధవారం ఆవిష్కరించారు. అనంతరం జేటీసీ మాట్లాడుతూ నవతెలంగాణ తెలుగు సమగ్ర దినపత్రిక దినదినాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.



ఎమ్మెల్యేను కలిసిన శాలివాహన కుమ్మరి సంఘం నాయకులు

నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ శాలివాహన కుమ్మరి సంఘం వారు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలను వివరించారు. 2018లో శాలివాహన కుమ్మరి సంఘానికి అలాట్మెంటయింది. ఇందుకు సంబంధించి అభివృద్ధి చేయించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అభివద్ధి కార్యక్రమాలను తప్పకుండ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం అధ్యక్షులు కె. బాలరాజు ,సెక్రటరి డి. నాథం, కె.రాజు , నరేష్, రవి, మహేష్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, బొడిగా రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దమ్మ తల్లి దేవాలయంలో అన్నదానం

నవతెలంగాణ-శామీర్‌పేట

తుంకుంట మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పర్ పల్లి శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో బుధవారం దాతల సహకారంతో ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదానానికి బొమ్మరాసి పేట గ్రామానికి చెందిన మాచన్న గారి బిక్షపతి రెడ్డి ధర్మపత్ని లక్ష్మి కుమారుడు శ్రీకాంత్ రెడ్డి ధర్మపత్ని శ్వేతలు 5వేల రూపాయలు, అలాగే తిమ్మాయిపల్లికి చెందిన భూపాల్ రెడ్డి ధర్మపత్ని విమల ఒక వెయ్యి ఇరవై ఒకటి రూపాయలు, రాహుల్ దాత్విక్ వెయ్యి రూపాయల నగదు విరాళంగా అందజేశారు. ఉప్పర్ పల్లి వాస్తవ్యులైన చీకోటి నరసింహ ధర్మపత్ని యశోద 25 కిలోల బియ్యం, కాల్లకల్ వాస్తవ్యులైన కీర్తిశేషులు మహంకాళి ధర్మపత్ని అండాలు 50 కిలోల బియ్యం, ఉప్పరపల్లి వాస్తవ్యులైన కీర్తిశేషులు నీలం దశరథ -శాంతమ్మ 50 కిలోల బియ్యం అలాగే ఉప్పరిపల్లి వాస్తవ్యులు గున్నాల ప్రశాంత్ 25కిలోల బియ్యం విరాళంగా ఇచ్చినట్టు ఆలయ సేవా సమితి సభ్యులు తెలిపారు. అన్నదానానికి సహకారం అందించిన దాతలకు ఈ సందర్భంగా పెద్దమ్మ ఆలయ సేవా సమితి కృతజ్ఞతలు తెలిపింది.



ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తాం

- ఉప సర్పంచ్ సోమని ఆంజనేయులు

నవతెలంగాణ-కీసర

ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తామని గోధుమకుంటా ఉప సర్పంచ్ సోమని ఆంజనేయులు అన్నారు. గోధుమకుంటా గ్రామంలో 2024-2025 సంవత్సరంలో ప్రజలకు చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఉప సర్పంచ్ అధ్యక్షతన బుధవారం గ్రామసభ నిర్వహించారు. 2024 - 2025 సంవత్సరానికి సంబంధించి గ్రామంలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డి, వార్డు సభ్యులు బాల్‌రాజ్ గౌడ్, ప్రేమ్‌నాథ్ రెడ్డి, రజిత శ్రీ మహేష్ , మాజీ ఎంపీటీసీ మంచాల పెంటయ్య పాల్గొన్నారు.

నేడు 'వింగ్స్ ఇండియా' ప్రదర్శన





నవతెలంగాణ - సిటీబ్యూరో

నేడు హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో 'వింగ్స్ ఇండియా' ప్రదర్శన ప్రారంభం కానుంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శనలో దేశ విదేశాలకు చెందిన అధునాతన విమానాలు కనువిందు చేయనున్నాయి. ప్రదర్శన థీమ్ 'అడ్వాన్స్‌డ్ ఎయిర్ మొబిలిటీ'.



పక్షవాతంతో బాధపడుతున్న బీఆర్ఎస్ మీర్ పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ మహిళ ప్రెసిడెంట్ పర్వీన్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం పరామర్శించారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌కు సూచించారు.
నవతెలంగాణ-కాప్రా

'డబుల్' ఇండ్ల పనులను త్వరగా పూర్తి చేయాలి

- సకాలంలో అర్హులకు అందజేయాలి
- అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- డబుల్ బెడ్‌రూం ఇండ్లపై సమీక్షా సమావేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఇంకా నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసిన అర్హులైన లబ్దిదారులకు అందజేయాలని, ఈ విషయంలో సంబంధిత శాఖల అధికారులు వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, గ్రేటర్ హైదరాబాద్ (జీహెచ్ఎంసీ) అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు ఎన్ని డబుల్ బెడ్‌రూం ఇండ్లు అర్హులైన వారికి అందజేశారు..? పనులు జరుగుతున్న ఇండ్ల పురోగతి ఎలా ఉంది? ఏఏ స్థితిలో ఉన్నాయనే వివరాలను ఆర్ అండ్ బీ ఈఈ శ్రీనివాస మూర్తి, రెవెన్యూ డివిజన్ అధికారులు (ఆర్డీవోలు), సంబంధిత మండలాల అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న ఇండ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. త్వరగా పూర్తి చేసి లబ్దిదారులకు అందజేయాల్సిన అవసరం ఉందని, దీన్ని దష్టిలో పెట్టుకుని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలోని ఆయా మున్సిపాలిటీలు, మండలాల వారీగా మంజూరైన లబ్దిదారులకు అందజేయాల్సిన ఇండ్ల విషయమై జీహెచ్ఎంసీ ఇంజినీర్లను కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. దీనికి సంబంధిత జీహెచ్ఎంసీ ఇంజినీర్లు.. లబ్దిదారుల మరణాలు (డెత్ కేసు), లబ్దిదారుల ఫోన్ నెంబర్లతో నాట్ ట్రేసబుల్, రిజర్వేషన్ కల్పించిన వారికి కులం (క్యాస్ట్) సర్టిఫికెట్ జారీ పెండింగ్‌లో ఉండటం వంటి కొన్ని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. డెత్ కేసుల్లో లబ్దిదారుల కుటుంబ సభ్యులను సంప్రదించి స్పౌస్ కానీ వారి పిల్లల్లో ఒకరి పేరును కుటుంబసభ్యులందరి సమక్షంలో నిర్ణయించి లిఖిత పూర్వకంగా ఆమోదపత్రం పొంది వారి పేరుపై డబుల్ బెడ్‌రూంకు సంబంధించి పట్టా సర్టిఫికెట్ అందజేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. నాట్ ట్రేసబుల్ కేసుల్లో ర్యాండమైజేషన్‌లో ఫారం-32లో అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం లబ్దిదారులను గుర్తించాల్సిందిగా అధికారులకు వివరించారు. లబ్దిదారుల కుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి త్వరగా జారీ చేయాలని సంబంధిత తహశీల్దార్లు, ఆర్డీవోలను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో ఎదురయ్యే సమస్యల గురించి అడిగి తెలుసుకుని, అందుకు అవసరమైన సలహాలు, సూచనలను ఇచ్చారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ ఈఈ శ్రీనివాసమూర్తి, ఆర్డీవోలు, జీహెచ్ఎంసీ ఇంజినీర్లు, ఆయా మండలాల తహశీల్దార్లు, ఇంజినీర్లు, తదితరులు పాల్గొన్నారు.



'రోడ్డు భద్రత నియమాలు పాటించాలి'

- సౌత్‌జోన్ ఆర్టీవో జి.సదానందం
- సౌత్‌జోన్ ఆర్టీవో ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన

నవతెలంగాణ-సిటీబ్యూరో

వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని సౌత్‌జోన్ ఆర్టీవో జి.సదానందం సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం సౌత్‌జోన్ ఆర్టీఏ కార్యాలయంలో గూడ్స్, ప్యాసింజర్, ఆటో డ్రైవర్లతో పాటు దరఖాస్తుదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు వారికి రోడ్డు భద్రత నియమ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, ప్రతి వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్, ఆర్‌సీ బుక్, వాహనం నడిపేటప్పుడు జాగ్రత్తగా స్పీడు లేకుండా రూటును బట్టి నడిపించాలని, నిబంధనల ప్రకారం ఆటోలో అధిక జనాలను కూర్చోబెట్ట కూడదని, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్‌లో మాట్లాడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు, ఏఎంవీఐలు, కానిస్టేబుల్స్, సిబ్బంది పాల్గొన్నారు.



మైనార్టీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి మహమ్మద్ ఖాసీం

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలో ఉన్న 8 మైనార్టీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో ప్రవేశాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి మహమ్మద్ ఖాసీం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో మేడ్చల్ (బాలుర, బాలికలు), కుత్బుల్లాపూర్ (బాలురు, బాలికలు), బాలానగర్ (బాలురు, బాలికలు), మల్కాజిగిరి (బాలికలు), ఉప్పల్ బాలికలు పాఠశాలలు, జూనియర్ కాలేజీల మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, సీఈసీ గ్రూప్స్‌లో, ఐదో తరగతిలో ప్రవేశాల కోసం, 6, 7, 8వ తరగతి బ్యాక్‌లాగ్ ఖాళీలను (మైనార్టీలకు మాత్రమే) భర్తీ చేస్తున్నట్టు తెలిపారు. అర్హులైన మైనార్టీ విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరానికి గాను దరఖాస్తులను ఫిబ్రవరి 6వ తేదీ లోగా పంపించాలని చెప్పారు. జిల్లాలోని గురుకుల, జూనియర్ కాలేజీల్లో ప్రవేశం కోసం మైనార్టీ (ముస్లిమ్స్, క్రైస్తవులు, పార్సి, సిక్స్, జైన్స్, బుద్దిస్ట్) విద్యార్థులకు 75శాతం సీట్లతోపాటు నాన్ మైనార్టీలకు (ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతరులకు) 25శాతం రిజర్వేషన్ ఉందని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో tmreis-telangana.cgg.gov.in కు పంపించాలని కోరారు.

కమ్యూనిస్టు యోధుడు జ్యోతిబాసు వర్ధంతి



- సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజిగిరి ఆధ్వర్యంలో నిర్వహణ

నవతెలంగాణ-కాప్రా

సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ జ్యోతిబాసు 14వ వర్ధంతి కార్యక్రమం బుధవారం ఈసీఐఎల్ కమలానగర్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ప్రారంభ సూచికగా కామ్రేడ్ జ్యోతి బసు చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి, చంద్రశేఖర్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కోమటి రవి మాట్లాడుతూ కామ్రేడ్ జ్యోతిబాసు ఉన్నత కుటుంబంలో జన్మించి బ్రిటన్‌లో బారిష్టర్ చదివి అక్కడే కమ్యూనిస్టుగా రూపొందారని చెప్పారు. భారతదేశంలో కార్మిక వర్గం పోరాటాల్లో నేరుగా పాల్గొని వారికి నాయకత్వం వహించారని చెప్పారు. భారతదేశ స్వాతంత్రం సాధించినప్పటి నుంచి ఒక్కసారి మినహా అన్నిసార్లు బెంగాల్ శాసనసభకు ఎన్నికయ్యారని, దీర్ఘకాలం ముఖ్యమంత్రిగా ఉండి భూసంస్కరణ అమలు నుంచి మొదలు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేసేందుకు గట్టి కృషి చేశారని చెప్పారు. ఆయన మొట్టమొదటి సీపీఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులలో ఒకరిగా ఉండి పార్టీని ఎంతో బలోపేతం చేశారని చెప్పారు. జే చంద్రశేఖర్ మాట్లాడుతూ కామ్రేడ్ జ్యోతిబాసుకు దేశ ప్రధానిగా అవకాశం వచ్చినప్పటికీ పార్టీ నిర్ణయం ప్రకారం అటువంటి అవకాశాన్ని తణప్రాయంగా వదిలేశారని చెప్పారు. పదవుల కన్నా పార్టీ నిర్ణయమే శిరోధార్యమని చాటి చెప్పారన్నారు. మతోన్మాదాలకు మతతత్వాలకు వ్యతిరేకంగా సమైక్యతను నిలబెడుతూ ఎన్ని సమస్యలు వచ్చినా మతసామరస్యాన్ని కాపాడారని చెప్పారు. ప్రముఖ రచయిత పి.బి చారి మాట్లాడుతూ భారతదేశ సమగ్రతను కాపాడటంలో ఆయన పాత్ర చాలా గొప్పదన్నారు. అతివాద మితవాద పోకడలను ధైర్యంగా ఎదుర్కొని పార్టీని నిలబెట్టారని చెప్పారు. ఈ నాగయ్య, సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ, జయప్రకాష్, శారద తదితరులు ప్రసంగించారు. సభికులందరూ జ్యోతిబాసు చిత్రపటానికి పూలను వేసి కామ్రేడ్ జ్యోతి బసు అమర్ రహే అని నినాదాలు ఇచ్చారు. పార్టీ ఆఫీస్ కార్యదర్శి శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో శారద, గౌసియా, ఉన్ని కృష్ణన్, ఎన్ శ్రీనివాసు, కాప్రా సర్కిల్ కార్యదర్శి శ్రీనివాస్, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

గిర్మాపూర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపాలిటి 9వ వార్డు గిర్మాపూర్ లో కౌన్సిలర్ వంగేటి లావణ్య హన్మంత్ రెడ్డి సహకారంతో మెడిసిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించారు. చెవి, ముక్కు ,గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు,కనతులు,థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచి,కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు,చర్మ,మోకాళ్ళ నొప్పులు,నడుము నొప్పులు,ఊపిరితిత్తుల సమస్యలను చూసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో 110 మందికి వివిధ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్లు ప్రణవ్,మృనాలిని,అవంతిక, విజ్ఞావాసిరెడ్డి, మార్కెటింగ్ ఇన్‌చార్జి కుమారస్వామి, నాగార్జున, శ్రీకాంత్, లక్ష్మికలా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ముజీబ్, కార్యదర్శి విక్రమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నవతెలంగాణ తెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్, డైరీని టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్), కార్యదర్శి విక్రమ్ కుమార్, ఉపాధ్యక్షులు ఒమర్ ఖాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ హరిబాబు, జాయింట్ సెక్రటరీ ఖాలీద్ అహ్మద్, పబ్లిసిటీ సెక్రటరీ వైదిక్ శాస్త్ర, ఈసీ మెంబర్లు ముఖీమ్ ఖురేషీ, శ్రీధర్ నాయుడు, ఐటీఐ యూనిట్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, ఏపీఆర్వో మహమ్మద్ వహీద్‌తో కలిసి బుధవారం ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ పత్రికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్నాయని, ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా పత్రికలు వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలికితీసి ప్రజలకు న్యాయం జరిగే వరకు నవతెలంగాణ దినపత్రిక నిరంతరం పనిచేయడం అభినందనీయమని, ప్రజల మన్ననలు పొందుతూ మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.

నాగోల్ ఆర్టీవో ఆధ్వర్యంలో 'హెల్మెట్' పై వినూత్న అవగాహన

- రోజా పూలిచ్చి హెల్మెట్ ప్రాధాన్యతను వివరించిన అధికారులు



నవతెలంగాణ- సిటీబ్యూరో

హెల్మెట్ ధారణతో ప్రాణాలకు రక్ష అని, ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్- నాగోల్ ఆర్టీవో జి.సురేష్ రెడ్డి సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్-నాగోల్ పరిధిలో హెల్మెట్ ధారణపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ వినియోగించని వాహనదారులకు రోజాపూలిచ్చి హెల్మెట్ ప్రాధాన్యతను వివరించి ఇకపై హెల్మెట్ ధరిస్తామని వారి నుంచి హామీ తీసుకున్నారు. హెల్మెట్ ధరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఆఫ్రికన్ లయన్‌ను దత్తత తీసుకున్న ఆరిజీన్ ఫార్మసిటికల్స్ లిమిటెడ్



నవతెలంగాణ - ధూల్‌పేట్

నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో ఆఫ్రికన్ లయన్ (మనోహర్)ని బొల్లారంలోని ఆరిజీన్ ఫార్మసిటికల్స్ లిమి టెడ్ ఒక ఏడాది పాటు దత్తత తీసుకుంది. కంపెనీ హెడ్ -హెచ్‌ఆర్ అండ్ అడ్మినిస్ట్రేషన్ అశుతోష్ అనిల్ కొత్వాల్, సేఫ్టీ హెల్త్ అండ్ ఎన్విరాన్మెంట్ సీనియర్ బీఎల్ ఎస్ దీపక్, బీయు హెడ్ - సేఫ్టీ, హెల్త్ అండ్ ఎన్విరాన్మెంట్ సత్య నార్యన్ గిరి, కంపెనీ ప్రతినిధులు నెహ్రూ జూలాజికల్ పార్క్‌ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు జూ లోని జంతు పక్షాదులను తిలకించారు. వాటిలోని ఆఫ్రికన్ లయన్ (మనోహర్)ని ఏడాది దత్తత కు కావాల్సిన రూ. 3 లక్షలు జూ క్యూరేటర్ డాక్టర్ సునీల్ ఎస్. హిరేమత్ లకు చెక్ అందజేశారు.



ఈ సందర్భంగా జూ క్యూరేటర్ డాక్టర్ సునీల్ ఎస్. హిరేమత్ లు మాట్లాడుతూ.. సీఎస్ఆర్ యాక్టివిటీ కింద వరుసగా నాలుగో సంవత్సరం ఆఫ్రికన్ లయన్ (మనోహర్)ను దత్తత తీసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జూలో నిర్వహణ, వన్యప్రాణులను సంరక్షించాలనే అభిరుచి వారికి ఉండటం పట్ల ప్రశంసించారు. వన్యప్రా ణుల సంక్షేమం కోసం కొంత మొత్తాన్ని దత్తత తీసుకోవడం, విరాళం ఇవ్వడం ద్వారా వన్యప్రాణుల సంరక్షణలో అందరూ ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం జూ పార్క్‌ను తిలకించిన అనంతరం ఆరిజీన్ ఫార్మాస్యూ టికల్స్ ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేస్తూ వన్యప్రాణుల సంరక్షణలో పాలుపంచుకోవడం గొప్ప అవకా శమని, వరుసగా నాలుగో సంవత్సరం ఆఫ్రికన్ సింహాన్ని జూలో దత్తత తీసుకోవడం సంతోషంగా ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఎన్‌క్లోజర్‌లలో ప్రదర్శించబడే జంతు వులు చురుగ్గా ఉంటాయి, మంచి ఆరోగ్య పరిస్థితి, పరిశుభ్రత నిర్వహణలో జూ పార్క్ చాలా ప్రశంసనీయమైనదని, ఎందుకంటే ఆవరణలన్నీ శుభ్రంగా పచ్చగా ఉంటాయని హర్షం వ్యక్తం చేశారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం | జనవరి 18, 2024 | www.navatelangana.com

నవతెలంగాణ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జేటీసీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

నవతెలంగాణ తెలుగు దినపత్రిక నూతన డైరీ, క్యాలెండర్‌ను స్టేట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ ఆఫీస్ జేటీసీ(అడ్మిన్) జె.పాండురంగ నాయక్ బుధవారం ఆవిష్కరించారు. అనంతరం జేటీసీ మాట్లాడుతూ ప్రజాసమస్యలను వెలికితీసి ప్రజలకు న్యాయం జరిగే వరకు నవతెలంగాణ దినపత్రిక నిరంతరం పనిచేయడం అభినందనీయమని, ప్రజల మన్ననలు పొందుతూ మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.

దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి



నవతెలంగాణ-సిటీబ్యూరో

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షిని ఆ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్త్య వెంకటేష్ నాయక్, సూర్య తండ సర్పంచ్ నేనావత్ నారాయణ, ముదిగొండ మాజీ ఎంపీటీసీ వడ్త్య భిక్కు నాయక్, నాయకులు ఎస్.శంకర్, గణేష్‌లు కోరారు. బుధవారం గాంధీభవన్‌లో తెలంగాణ గిరిజన ఆదివాసీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో దీపాదాస్ మున్షితో పాటు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ పాల్గొన్నారు.

'రోహిత్ వేముల త్యాగాలు వృథా కావొద్దు'



- దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

విద్యార్థి నాయకుడు, అమరుడు రోహిత్ వేముల త్యాగాలను వృథా కానీవద్దు అని దళిత బహుజన పార్టీ (డీబీపీ) జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ అన్నారు. దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (డీబీఎస్ఎఫ్), పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం హిమాయత్ నగర్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్యార్థి నాయకుడు, రోహిత్ వేముల 8వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కేంద్రంగా దేశవ్యాప్తంగా విద్యాలయాల్లో దళిత బహుజన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థి సమాజం ఐక్యత కోసం దళిత విద్యార్థులపై జరుగుతున్న కుల వివక్షత, అణిచివేత, దాడులకు వ్యతిరేకంగా రోహిత్ వేముల బలమైన పోరాటం చేయడంతో పాటు ఆర్ఎస్ఎస్, బీజేపీ, ఏబీవీపీ వంటి మనువాద, హిందూ మతోన్మాద మూకలు చేస్తున్న కుల, మత ఆధిపత్య కాషాయ నియంతృత్వ దాడులను ఎదుర్కొంటూ విశ్వ విద్యాలయాల్లో ప్రజాస్వామిక వాతావరణం, లౌకిక శక్తుల రక్షణ కోసం, సామాజిక న్యాయం, రాజ్యాంగ హక్కుల సాధన కోసం పెద్ద ఎత్తున గళం వినిపించినందుకు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సిద్ధంతాలు ప్రచారం చేస్తూ ఆ మహనీయుని ఆశయాలు సాధన కోసం పోరాటాలను జాతీయ స్థాయిలో ఉద్ధృతం చేయడం, ఈ ఉద్యమానికి దేశంలోని అన్ని రాష్ట్రాలలో యూనివర్సిటీ విద్యార్థులు, విదేశీ యూనివర్సిటీల విద్యార్థులు నుండి మద్దతు రావడంతో మనువాద శక్తులు రోహిత్ వేములపై కక్ష గట్టి గత కేసీఆర్ సర్కార్ సహకారంతో ప్రధాని నరేంద్రమోడీ ఆదేశాలతో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ, బండారు దత్తత్రేయ, ఎమ్మెల్సీ రామచంద్రరావు, హెచ్‌సీయూ వీసీ అప్పారావు, ఏబీవీపీ నేతలు అంతా కుట్రలు కుట్రలు పన్ని రోహిత్ వేములపై తీవ్రంగా దాడులు చేయించి ఆయన విద్యార్థి ఉద్యమాన్ని అణిచివేశారని ఆరోపించారు. సనాతన కాషాయ క్రిమినల్ వర్గ భారీ కుట్రలకు చివరికి రోహిత్ వేముల బలైపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోహిత్ వేముల పోరాటం, ఆయన మరణంపై భారత పార్లమెంట్ ఉభయ సభలు స్తంభించిపోయాయని, ఐక్యరాజ్య సమితిలో సైతం చర్చ జరిగిందని గుర్తు చేశారు. నిమ్న జాతుల మానవ హక్కుల కోసం రీసెర్చ్ స్కాలర్‌గా గళం వినిపించిన రోహిత్ త్యాగం మరువలేనిదని, ఆయన పోరాట స్ఫూర్తితో ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీబీఎస్ఎఫ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటీకాల గణేష్, డిప్యూటీ కో-ఆర్డినేటర్ రవి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బీరం సతీష్ కుమార్, నాయకులు సుబ్బారావు, శ్యామ్, నక్కా దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

టెండర్ లేకుండా చెంగిచెర్ల కబేలాను ఐదున్నరేండ్లుగా...

బీఆర్ఎస్ నేతకు కట్టబెట్టడంపై విచారణ జరపాలి

- సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

టెండర్ లేకుండా చెంగిచెర్ల కబేలాను గత ఐదున్నరేండ్లుగా బీఆర్ఎస్ నేతకు కట్టబెట్టడంపై విచారణ జరిపించాలని సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఈమెయిల్ ద్వారా వినతిపత్రాన్ని పంపించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా చెంగిచెర్లలోని ఆధునిక కబేలా నిర్వహణను టీఆర్ఎస్ నేత, వక్ఫ్ బోర్డు మాజీ చైర్మెన్ సలీంకు చెందిన కంపెనీకి కట్టబెట్టారని తెలిపారు. 2018 జూలైలో తాత్కాలిక లీజుపై పాత రేట్లతోనే గత ప్రభుత్వం కట్టబెట్టిందని లేఖలో పేర్కొన్నారు. గత ఐదున్నర ఏండ్లుగా సలీం అండ్ కంపెనీనే కొనసాగుతోందన్నారు. తక్కువ రేట్లతో తాత్కాలిక లీజుపై సలీమ్ అండ్ కంపెనీకి కేటాయించడం వల్ల ప్రభుత్వానికి తీవ్ర నష్టం జరిగిందని విజిలెన్స్ శాఖ 2021 అక్టోబర్‌లో నివేదిక ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రస్తుత రేట్ల ప్రకారం సలీం అండ్ కంపెనీ రూ. 10 కోట్లు చెల్లించాలని విజిలెన్స్ శాఖ సిఫారసు చేసినప్పటికీ ఆ కంపెనీ బేఖాతరు చేసిందన్నారు. మార్కెటింగ్ ఫీజు రూపంలో ప్రతి ఏటా రూ. 7 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి నష్టం జరిగిందని విజిలెన్స్ శాఖ తమ నివేదికలో పేర్కొన్నప్పటికీ లీజు రద్దు చేయలేదన్నారు. కంపెనీ దోపిడీకే గత ప్రభుత్వం అండగా నిలబడిందన్నారు. దాదాపు 70 ఎకరాల సువిశాల ప్రాంతంలో ఉన్న ఈ కబేలా మాంసం ఎగుమతికి పెద్ద కేంద్రంగా మారిందన్నారు. హైదరాబాద్ మాంస వ్యాపారంలో గుత్తాధి పత్యం చేలాయిస్తున్న సలీం అండ్ కంపెనీ స్థానిక వర్తిదారుల హక్కులను కాలరాస్తోందన్నారు. రాష్ట్ర పశు సంవర్ధక శాఖ, పరిశ్రమల మంత్రిత్వ శాఖలు చెంగిచెర్ల కబేలాను అభివద్ధి చేస్తామని ప్రజలకు హామీలిచ్చాయని, చివరకు వారి నేతకే అప్పనంగా దోచి పెట్టాయన్నారు. మహ్మద్ సలీం అండ్ కంపెనీకి అడ్డగోలు కేటాయింపులు చేసిన పశు సంవర్ధక శాఖ, పరిశ్రమల శాఖలపై విచారణ జరపాలని, తాత్కాలిక లీజును తక్షణమే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని లేఖలో డిమాండ్ చేశారు.

దర్శకుడు త్రివిక్రమ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

- పీడీఎస్‌యు రాష్ట్ర కార్యవర్గం డిమాండ్

నవతెలంగాణ-ముషీరాబాద్

సినిమా డైరెక్టర్ త్రివిక్రమ్ కనీస అవగాహన లేకుండా మతి తప్పి, ప్రపంచ మేధావులు శ్రామికవర్గ నేతలు, అయినా మార్క్సిస్ట్ మహోపాధ్యాయుల పేర్లను గుంటూరు కారం అనే సినిమాలో విలన్ పాత్రలకు పెట్టి సమాజానికి తప్పుడు అవగాహన కల్పించడాన్ని పీడీఎస్‌యు రాష్ట్ర కమిటీ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ మేరకు బుధవారం గుంటూరు కారం సినిమా డైరెక్టర్ త్రివిక్రమ్ బహిరంగంగా క్షమాపణ తెలియజేయాలని పత్రికా ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. కారల్ మార్క్స్ ప్రపంచానికి కమ్యూనిజాన్ని పరిచయం చేసిన వ్యక్తి. శ్రామికవర్గ సిద్ధాంతం "దాస్ కాపిటల్" రచించి ప్రపంచ వ్యాప్తంగా శ్రామిక వర్గాన్ని విముక్తి చేయడానికి తన జీవితాన్ని ధారపోశాడు. కామ్రేడ్ లెనిన్ మార్క్సిజంతో రష్యా దేశంలో విప్లవాన్ని విజయవంతం చేశాడు. దోపిడీ, పీడన, అణచివేత లేని సోషలిస్టు సమాజాన్ని ఏర్పరిచాడు. మహానేతల పేర్లని గుంటూరు కారం సినిమాలో విలన్స్‌కి పెట్టడం తీవ్రమైన అభ్యంతరకమన్నారు. సినిమాలో కుర్చీ మడత పెట్టి అనే బూతు పదాన్ని వాడడానికి కూడా వ్యతిరే కిస్తున్నా మన్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని ఈ వివాదాన్ని పరిష్కరించాలని కోరారు. డైరెక్టర్ త్రివిక్రమ్, హీరో మహేష్ బాబు జరిగిన ఈ ఘోరమైన తప్పిదానికి బేషరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పి వెంటనే ఈ పేర్లను తొలగించాలని లేని పక్షంలో త్రివిక్రమ్ నివాసం ముందు ధర్నా నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా గుంటూరు కారం సినిమా ప్రదర్శన ను అడ్డు కుంటామనీ హెచ్చరించారు.

గోషామహల్ సర్కిల్‌లో ఆధార్ కేంద్రాలు

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

జిహెచ్ఎంసి గోషా మాల్ సర్కిల్- 14 లో ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు పలు ప్రాంతాల్లో ఆధార్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు చేసుకోవాలన్నా, అప్ డేట్ చేసుకోవాలన్నా ఎన్నో రకాల ఇబ్బందులు ఎదురవుతున్న సంగతి తెలిసిందే. ఇలాంటి సమస్యలకు అధికారులు పలు ప్రాంతాల్లో సత్వర సేవలందించేందుకు ప్రత్యేకంగా ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అబిడ్స్ జీపీఓ పోస్టాఫీస్, ఈఎస్‌టీ ఆస్పత్రి పక్కనున్న ఫిరోజ్ గాంధీ పార్క్ ఆవరణలో గల జీహెచ్ఎంసీ మోడల్ మార్కెట్‌లో సుల్తాన్ బజార్ మీ సేవలో, కోఠి సెంట్రల్ బ్యాంక్, బ్యాంక్ స్టేట్ యూనిటీ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ఆధార్ సెంటర్‌లు ఉన్నాయి. ఈ సెంటర్‌లో ఆధార్ నమోదు, సవరణలు, డిమోగ్రాఫిక్, పేరు, పుట్టిన తేది, వయస్సు, లింగము, ఒరిజినల్ పత్రాలనులో చూపించాల్సి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

ఎమ్మెల్సీ సీట్ల కేటాయింపులో దళిత నాయకుడు

అద్దంకి దయాకర్‌కు తీవ్ర అన్యాయం

- స్టాఫ్ నర్స్ రాష్ట్ర జేఏసీ నాయకుడు బొల్లెపాక వెంకటేష్



నవతెలంగాణ-ముషీరాబాద్

ఎమ్మెల్సీ సీట్ల కేటాయింపులో దళిత నాయకుడు అద్దంకి దయాకర్‌కు తీవ్ర అన్యాయం జరిగిందని స్టాఫ్ నర్స్ రాష్ట్ర జేఏసీ నాయకుడు బొల్లె పాక వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం పత్రికా ప్రకటన ద్వారా స్పందించారు. 2014 నుండి కాంగ్రెస్ పార్టీలో ఉండి గడిచిన అసెంబ్లీ ఎన్నికలలో కూడా తుంగ తుర్తి ఎమ్మెల్యే సీటుని కూడా త్యాగం చేశారని ప్రజా సమస్యల మీద నిత్యం పోరాడే వ్యక్తిని కాదని వేరే వారికి ఎమ్మెల్సీ సీటు కేటాయించడం బాధాకరమని తెలిపారు. ముఖ్యమంత్రి ఆలోచించి గవర్నర్ కోటాలోనైనా అద్దంకి దయాకర్ కు ఎమ్మెల్సీ సీటుని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే టికెట్ రాకుంటే పార్టీలు మారుతున్న ఈరోజుల్లో ఎమ్మెల్యే సీటు ఇవ్వకపోయినా అధిష్టానం పై నమ్మకం ఉంచి పార్టీలో ఉన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా బహిరంగ సభలో మంత్రి పదవి ఇస్తామని మాట మార్చారని గుర్తు చేశారు. అధిష్టానం ఉద్యమ నాయకుడు కి ఎమ్మెల్సీ ఇచ్చి సముచిత స్థానం కల్పించాలని కోరారు.

22న ప్రముఖ రచయిత్రి ఇంద్రగంటి జనకీబాలకు

సుశీల నారాయణ రెడ్డి సాహిత్య పురస్కారం



నవతెలంగాణ-కల్చరల్

గత నలభై సంవత్సరాలు గా విఖ్యాత కవి డాక్టర్ సి.నారాయణ రెడ్డి సతీమణి సుశీల పేరిట సు శీల నారాయణ రెడ్డి సాహితీ పురస్కారం మహిళా రచయిత్రుల కు ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసమయి ప్రదానం చేస్తోంది. ఇందులో భాగంగా ఈ సంవత్సరానికి గాను ప్రముఖ నవలా కథా రచయిత్రి ఇంద్రగంటి జానకీబాలకు ఇవ్వనున్నట్లు రసమయి సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఎం.కే. రాము ప్రకటించారు. ఇంద్రగంటి జానకీ బాల ప్రముఖ సాహితీవేత్త సంపాదకుడు ఇంద్రగంటి శ్రీకాంత శర్మ సతీ మణి. ఆమె పదునైదు పైగా నవలలు పలు కథలు వ్యాసాలు రచించారు. సంగీతం లోను ఆమెకు ప్రావీణ్యం వుంది. ఈ నెల 22న రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై జరిగే కార్యక్రమంలో జానకీ బాలను లక్ష రూపాయలు నగదు జ్ఞాపిక ప్రశంసాపత్రంతో సత్కరిస్తామని డాక్టర్ రాము తెలిపారు.

రజనీ గంగాధర్ రచనలు ఆవిష్కరణ



నవతెలంగాణ-కల్చరల్

పూసల ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ నిర్వహణ లో శ్రీ త్యాగరాయ గాన సభ లోని కళా లలిత కళా వేదిక పై ప్రముఖ రచయిత్రి పూసల రజనీ గంగాధర్ రచించిన సామెత కథలు కథా సంపుటి, పద్య సౌరభం పద్య సంపుటి, గాన గాంధర్వ ఘంటశాల హరికథా సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా ప్రముఖ కవి జల్ది విద్యాధార రావు పాల్గొని సంపుటాలను ఆవిష్కరించి మాట్లాడారు. రజనీ గంగాధర్ పలు సాహితీ ప్రక్రియల రచనలో ప్రతిభావంతుడు అని ప్రశంసించారు. వాడుకలో తెలుగులో వున్న సామెతలను కథల రూపంలో వెలువ రించి వాటి లోని అంతరార్థం తెలిపారన్నారు. అధ్యక్షత వహించిన సాహితీ కిరణం సంపాదకుడు పొత్తూరి సుబ్బా రావు మాట్లాడుతూ తెలుగు వారి ఆరాధ్య గాయకుడు ఘంటసాల జీవిత కథను హరి కథగా పాడుకునే విధంగా రచించారని అభినందించారు. బండి శంకరం, విరజా నంద, జయ ప్రకాష్ తదితరులు పాల్గొనగా పూసల నరేష్ స్వాగతం పలికారు. ముందుగా సాహితీవేత్త పులివర్తీ కష్ణ మూర్తి అధ్యక్షతన కవి పెద్దూరి వెంకట దాసు నిర్వహణలో కవి సమ్మేళనం జరిగింది తంగిరాల చక్రవర్తి, బాల గంగాధరయ్య, అబ్దుల్ రషీద్ తదితరులు స్వీయ కవితలు చదివారు.



హైదరాబాద్ బేగంపేటలో వీల్స్ ఇండియా కార్యక్రమం నేడు ప్రారంభం కానుంది. నేటి నుంచి నాలుగురోజుల పాటు ఈప్రదర్శన జరగనుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి సిద్ధంగా ఉన్న హెలికాప్టర్లు..

ఎన్‌పీఆర్‌డీ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

వికలాంగులు చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని ఫ్యామిలీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ వి శ్రీహరి, గణంకాధికారి డి.నాగమల్లేశ్వర్ రావు అన్నారు. బుధవారం కోఠి లోని ఫ్యామిలీ వెల్ఫేర్ కార్యాలయంలో ఎన్‌పీఆర్‌డీ -2024 క్యాలెండర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి ఒక్కరూ అంగవైకల్యం పట్ల అవగాహనా కలిగి ఉండాలన్నారు. వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల హక్కుల పరి రక్షణ కోసం అనేక చట్టాలను అమలు చేస్తు న్నాయన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో వికలాంగులకు 5శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వికలాంగులను అవమానపరిచే విధంగా మాట్లాడడం 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం నేరమన్నారు. అంగవైకల్యం శరీరానికే తప్ప ప్రతిభకు కాదని అనేక మంది నిరూపించారన్నారు. వైకల్యం ఉన్న పట్టుదలతో ముందుకు వెళ్లాలని సూచించారు. వైకల్యం కలిగిన పిల్లలు చదువుకునే విదంగా తల్లిదండ్రు లు ప్రోత్సాహించాలన్నారు. వికలాంగుల కోసం ఉన్న చట్టాలు, జీవో ల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు వినియోగించు కుని అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని అన్నారు. జిల్లాలో ఉన్న వికలాంగులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తినడం ద్వారా అంగవైకల్యాన్ని నిర్మూలించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య, హైదరాబాద్ నగర కార్యదర్శి ఆర్ వెంకటేష్ పాల్గొన్నారు.

'500 ఏండ్ల హిందువుల ఆకాంక్ష నెరవేరబోతోంది'

- కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఈ నెల 22న అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామ మందిరంలో శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ట జరుగుతుండడంతో గత 500 ఏళ్ల హిందువుల ఆకాంక్ష నెరవేరబోతుందని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవం సందర్భంగా ఆలయాలు, పుణ్యక్షేత్రాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించాలనే ప్రధాని మోడీ పిలుపు మేరకు బుధవారం బషీర్‌బాగ్‌లోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ఆలయాల స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొని, ఆలయ పరిసరాలను ఊడ్చి తన చేతులతో చెత్తను ఎత్తివేశారు. నీటితో ఆలయ గోపురాలను కడిగారు. అనంతరం తన స్వహస్తలతో స్వయం గా విగ్రహ మూర్తులను శుద్ధి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవ సందర్భంగా సంక్రాంతి నుంచి ఈ నెల 22 వరకు మన పరిస రాల్లోని ప్రతి ఆలయాన్ని శుభ్రంగా ఉంచాలనే స్వచ్ఛ అభియాన్ కార్యక్రమానికి ప్రధాని మోడీ పిలుపునిచ్చారన్నారు. మీ ప్రాంతాల్లో స్వచ్ఛ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని, పుణ్యక్షేత్రాలను శుభ్రం చేయాలని ప్రజలకు సూచించారు. కఠోరమైన ఉపవాస దీక్ష చేస్తున్న ప్రధాని మోడీకి యావత్ సమాజం మద్దతునివ్వాలని కోరారు. యావత్ దేశమే కాదు ప్రపంచంలోని హిందువులందరూ ప్రత్యక్షంగా పరోక్షంగా లైవ్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని, ప్రతి ఇంట్లో, వాడ వాడలో, ప్రతి ఊర్లో, ప్రతి దేవాలయలలో 22న ఈ కార్యక్రమంలో పాల్గొనాలని, లైవ్‌ద్వారా ఈ కార్యక్రమాన్ని వీక్షించాలని ఆయన సూచించారు. మీ ఇళ్లను ప్రతి దేవాలయన్ని అలంకరించి, ఇంట్లో దేవాల యాల్లో దీపాలను వెలిగించాలని, దేవాలయాల్లో మహా హారతి కార్యక్రమంలో పాల్గొని ప్రసాద వితరణ కార్యక్రమన్ని చేపట్టి ప్రసాదాన్ని అందరూ స్వీకరించాలని కోరారు. కుల మతాలకు వర్గాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని, ప్రతి ఇంట్లో ప్రతి గుడిలో ఆ రోజు భక్తి భావంతో ఉండాలని ప్రజలను కోరారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేశాం

- గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

కేంద్ర మంత్రి నిధులతో ముషీరాబాద్ నియోజకవర్గంలోని అశోక్ నగర్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేశామని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ. పావని వినయ్ కుమార్ తెలిపారు. బుధవారం కమ్యూనిటీ హాల్ నూతన భవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తమ ప్రత్యేక నిధుల నుండి రూ.65 లక్షల నిధులను మంజూరు చేయించి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు పూర్తి చేసుకున్నామన్నారు. త్వరలో కేంద్ర మంత్రి, ఎంపీ చేతుల మీదుగా కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర యువ నాయకులు వినయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, సత్తి రెడ్డి, ఆకుల సురేందర్, సురేష్, నవీన్ కుమార్, ఆనంద్ రావు, ఆకుల అభిషేక్, అశోక్ నగర్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్మూర్తి, కార్యదర్శి సూర్యప్రకాష్, పద్మావతి, ఐఎస్ఎన్ మూర్తి, సభ్యు లు రమేష్, నాగలక్ష్మి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మంచి నీటి ఎద్దడి లేకుండా చర్యలు

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట:

అంబర్‌పేట నియోజకవర్గంలో మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. బుధవారం కాచిగూడ డివిజన్ పరిధిలోని అభివృద్ధి పనులను అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ తో కలిసి మంచినీటి పైప్ లైన్ పనులు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసి సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని చోట్ల అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. కొత్త మంచినీటి పైపులైన్ పనులతో పాటు డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ ఓం ప్రకాష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఎర్ర భీష్మ దేవ్, నాయకులు ధాత్రిక్ నాగేందర్ బాబ్జి, నర్సింగ్ రావు, సుభాష్ పటేల్, రాజేష్, మున్నా, శేషు, తదితర నాయకులు పాల్గొన్నారు.

డ్రయినేజీ పైప్‌లైన్ పనులు త్వరగా పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

డ్రయినేజీ పైప్‌లైన్ పనులు త్వరగా పూర్తి చేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గంలోని రాంనగర్ చౌరస్తాలో డ్రయినేజీ పైప్ లైన్ పనులను పర్యవేక్షించి హెూలీ ట్రినిటీ హాయ్ స్కూల్ లైన్ బస్తీలో పర్యటిస్తూ బస్తీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో డ్రయినేజీ సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామన్నారు. రాంనగర్ చౌరస్తాలో డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ఇటీవలే ప్రారంభించామని పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో పలు సమస్యలు తన దృష్టికి వచ్చాయని తెలిపారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహా, ముషీరాబాద్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్‌రెడ్డి, ముదిగొండ మురళి, కేశ వాపురం అరుణ్, రవి యాదవ్, పోస్టర్ శ్రీని వాస్, డేవిడ్ రాజ్, శివ ముదిరాజ్, అడిక్‌మెట్ డివిజన్ కార్యదర్శి సురేందర్, భాస్కర్, ప్రవీణ్ ముదిరాజ్, సతీష్, శ్రీధర్ గౌడ్, గోరఖ్నాథ్, సంధ్య మురళి, తదితరులు పాల్గొన్నారు.

డీఈవోకు సంక్రాంతి శుభాకాంక్షలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

బోగి, సంక్రాంతి, కనుమ పండుగను పురస్కరించుకొని టీఎస్జీవోస్ స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ జిల్లా యూనిట్ అధ్యక్షుడు, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్ కుమార్, కార్యదర్శి ఎం. భాస్కర్, అసోసియేట్ ప్రెసిడెంట్ వి.డేవిడ్, జాయింట్ సెక్రటరీ జయంతి రెడ్డి, ఈసీ మెంబర్ ముజాహీద్, వారి కార్యవర్గంతో కలిసి బుధవారం జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్.రోహిణికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ జె.నర్సింగ్ రావు సమక్షంలో డీఈవోకు పుష్ప గుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సభ్యులు అరుణ, కె.పి.అనురాధ, సచ్చిదానంద చారి, జి.రాజ్‌కుమార్ విజయలక్ష్మి, ఫరూక్, సరళాదేవి, సుగుణారెడ్డి, శ్రీకాంత్, రేణుక, హేమావతి, బషీర్ అహ్మద్ ఒవైస్, యోగేందర్, సూర్య, వెంకటేష్, అర్చన, నర్సింహ, విలీయం, ఖాజాసోహైల్ అహ్మద్, ఫయాజ్ అలీ, ఇమ్రాన్, అజ్మత్, రాజేందర్, రాణి, కౌసర్, గిరిజ, జాకీర్, మంజు, దేవిప్రసాద్, జంబయ్య, కిరణ్, ఎ.రాకేష్, లక్ష్మీపతి, విజయ్ కుమార్, వనజ శివజ్యోతి, జాకీర్, కృష్ణ, అనిల్, గౌసియా, చైతన్య, సునీల్, ఎండీఎం శ్రీకాంత్, అజీజ్, పరమేష్, కుశాల్, సాదత్, జమీల్, రవి, ఇమ్రాన్, సబ్దర్, శంకర్, సునీత, పూర్ణిమ, జాన్సీ, దామోదర్ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధం

- విద్యా సంస్థల అధిపతి మల్క కొమరయ్య

నవతెలంగాణ-కంటోన్మెంట్



రానున్న పార్లమెంట్ ఎన్నికలలో తాను బీజేపీ నుంచి బరిలోకి దిగనున్నట్టు ఢిల్లీ, పల్లవి మోడల్ హై స్కూల్ అధినేత మల్కా కొమరయ్య వెల్లడిం చారు. బుధ వారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డారు. మోడీని ఆదర్శంగా తీసుకుని రాజకీయాల్లోకి వచ్చినట్టు తెలిపారు. బీజేపీ తనకు అవకాశం ఇస్తే బరిలో ఉంటానని చెప్పారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో తన పాఠశాల ఉందని.. తనకు ఓటు బ్యాంకు కూడా ఉందన్నారు. పార్టీ అధినేతలు టికెట్ ఇస్తారని, సానుకూలంగా స్పందిస్తారని తనకు నమ్మకముందని చెప్పారు.

ఎన్టీఆర్ స్టేడియంలో మహా యజ్ఞం

నవతెలంగాణ-బంజారాహిల్స్



శ్రీ సిద్ధేశ్వరి పీఠం ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి 28వ తేదీ వరకు లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో కోటి ప్రత్యంగిరా మహా యాగం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిర్వాహకులు శ్రీనివాస్ శర్మ, వ్యాపారవేత్త శ్రీనివాస్ తదితరులు ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతి మహా స్వామి వారి 88వ అవతరణ దినోత్సవం వేడుకలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. యావత్ ప్రపంచంలోనే మానవులంతా సుఖ సంతోషాలతో సోదర భావంతో జీవించాలని చేస్తున్న ఈ మహా యాగానికి ప్రతీ ఒక్కరు ఆహ్వానితులేనని తెలిపారు. ధర్మాధికారి వల్లూరి శివ కోటేశ్వరరాజు,శ్రీ దర్శనం శర్మ,విట్టల శర్మ తదితరులు పాల్గొన్నారు.



వినియోగదారులకు నాణ్యమైన వస్తువులందించాలి

- ఎమ్మెల్యే దానం నాగేందర్

నవతెలంగాణ-బంజారా హిల్స్

ప్రస్తుతం మార్కెట్‌లో ఆహార పదార్థాల కల్తీ ఎక్కువైందని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు అందించి అందరి మన్ననలు పొందాలని సూచించారు. బుధవారం ఖైరతాబాద్ డివిజన్‌లోని వెంకటరమణ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన అశోక్ మెగా మార్ట్‌ను ఆయన ప్రారంభించారు. మెగా మార్ట్ నిర్వాహకులు అభి మాధవ్, అశోక్ కుమార్‌లు మాట్లాడుతూ ప్రస్తుతం రిటైల్ మార్కెట్‌లో ప్రతీ వస్తువుపై దోపిడీ విపరీతంగా పెరిగిందన్నారు. బేగంబజార్‌లో మంచి నాణ్యత కలిగిన వస్తువులు హోల్‌సేల్ ధరకు ఎంతకు అయితే వ్యాపారులకు లభిస్తాయో అదే ధరకు తాము రిటైల్‌లో విక్రయాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అదే విధంగా కొత్తపేట ఫ్రూట్ మార్కెట్, రైతు బజార్‌లలో ఉండే కూరగాయల ధరలకే తాము తాజా కూరగాయలు, పండ్లను అందిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు శ్రీనివాస్‌రెడ్డి, అరుణ్ కుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

- ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజ్

నవతెలంగాణ-కంటోన్మెంట్

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని బేగంపేట ట్రాఫిక్ స్కూల్ ఏసీపీ శంకర్ రాజ్ కోరారు. బుధవారం బోయిన్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని స్టార్ బజార్ ఉద్యోగులకు రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు స్టార్ బజార్ లోని ఉద్యోగులకు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు ఇవ్వకూడదన్నారు. వాహనదారులు తప్పకుండా రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతీ సంవత్సరం భద్రత వారోత్సవాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



21న జాతీయ ప్రకృతి విజ్ఞాన సదస్సు

నవతెలంగాణ-బంజారాహిల్స్

సిద్ధార్థ యోగ విద్యాలయం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఈనెల 21న జాతీయ ప్రకృతి విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నట్టు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షుడు డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డితో కలిసి పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గాంధీ తన ఒంటి మీద ప్రయోగం చేసుకొని నేచర్ క్యూర్ అనే పుస్తకాన్ని 1940లో రచించారని తెలిపారు. ఆయన స్ఫూర్తితో కేవై పద్మరామచంద్ర దంపతులు సహజ సిద్ధ వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే 10 వేల మందికి ఉచితంగా వైద్యం అందించారని తెలిపారు. కరోనా మహమ్మారి అనంతరం ప్రజలు భారీ ఖర్చుకు భయపడి ప్రకృతి వైద్యానికి చేరువయ్యారన్నారు. జన్యుమార్పిడి చేసి వ్యాపారం కోసం వినియోగిస్తున్న కోడి,జర్సీ ఆవు,ఇతరవీ జీవులు అనారోగ్యాలకు ప్రధాన కారణాలని, సహజసిద్ధమైన జీవితమే ఆరోగ్యానికి అసలు సిసలైన మేలు చేకూరుస్తాయని వివరించారు.

నెలకొండపల్లి,ఖమ్మం జిల్లాలో జరిగే జాతీయ ప్రకృతి వైద్య సదస్సుకు డా. రామచంద్ర రావు,నిమ్స్ మాజీ డైరెక్టర్ దాసరి ప్రసాద్, మండలి బుద్ధ ప్రసాద్లు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గాంధారి ప్రభాకర్, యనాల రాధిక, కన్వీనర్సుధాకర్,గిరిధర్,సుభాష్,సాయితేజ,శివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓయూ వెబ్‌సైట్‌లో సివిల్ సర్వీస్ ప్రిలిమ్స్ ఉచిత శిక్షణకు ఎంపికైన విద్యార్థుల జాబితా

నవతెలంగాణ-ఓయూ

సివిల్ సర్వీస్ ప్రిలిమ్స్ ఉచిత శిక్షణకు ఎంపికైన విద్యార్థుల జాబితా ఓయూ వెబ్‌సైట్‌లో సిద్ధంగా ఉందని సివిల్ సర్వీస్ అకాడమీ డైరెక్టర్ డా.కొండ.నాగేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. సివిల్ సర్వీస్ ప్రిలిమ్స్ ఉచిత శిక్షణ కోసం డిగ్రీలో వచ్చిన మార్క్స్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా 100 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఈ జాబితాలోని అభ్యర్థులు ఈనెల 20న మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమయ్యే ఓరియంటేషన్ కార్యక్రమానికి రావాలని కోరారు.

డ్రమ్స్ కంపెనీలో అగ్నిప్రమాదం

నవతెలంగాణ-రాజేంద్రనగర్

డ్రమ్స్ కంపెనీలో మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన అగ్ని ప్రమాదంలో స్వల్ప ఆస్తి నష్టం సంభవించింది. ఈ ఘటన మైలార్దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచే సుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కాటేదాన్ ప్రాంతంలో ఏషియన్ డ్రమ్స్ కంపెనీ పేరు మీద నగ రానికి చెందిన ఒక వ్యక్తి కంపెనీని నడిపిస్తున్నాడు. అయితే అర్ధరాత్రి దాటిన తర్వాత కంపెనీ నుంచి మంటలు వచ్చాయి. ఇది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. క్షణంలో కంపెనీ మొత్తం మంటలు వ్యాపించడంతో ఆ ప్రాంతం మొత్తం దట్టమైన పొగ అలుముకుంది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది సుమారు 3 గంటలు కష్టపడి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొని వచ్చారు. ఈ ఘటనకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణమని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు పోలీ సులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వాహనాలకు యజమానులంటిరీ.. తినడానికి తిండి లేకపాయే

- సిల్ట్ కార్టింగ్ వాహనాలతో రోడ్డు పాలు
- శాశ్వత ఉపాధి... లక్షల ఆదాయం అంటూ గొప్పగా ప్రచారం
- మూడు నెలలుగా అద్దెలు చెల్లించని జలమండలి
- అప్పులు చేసి డ్రైవర్లకు, క్లీనర్, వర్కుకు వేతనాలు చెల్లిస్తున్న యజమానులు
- కాళ్లరిగేలా అధికారుల చుట్టూ తిరిగినా స్పందన లేకపాయే
- జలమండలి ప్రధాన కార్యాలయం ముందే వాహనాలు వదిలేసే ఆలోచనలో యజమానులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

దళిత కుటుంబాలు ఉపాధి కోసం వెతుక్కునే పని లేకుండా శాశ్వత ఆదాయం లభించడంతోపాటు వారిని యజమానులుగా చేస్తామని గత ప్రభుత్వం జలమండలి ద్వారా భరోసా కల్పించింది. ఇక దళిత కార్మికులను యజమానులుగా చేశామని గొప్పగా ప్రచారం చేసుకుంది. అటు ప్రభుత్వ ప్రచారం, ఇటు అధికారుల హామీలతో లబ్దిదారులు ఉప్పొంగిపోయారు. వాహనాలను తీసుకోవడం వల్ల యజమానిగా మారామని, శాశ్వత ఉపాధి లభించడంతో జీవితంలో స్థిరపడినట్టేనని ఊహల్లో తేలిపోయారు. జీవితాన్ని ఎంతో గొప్పగా ఊహించుకున్నారు. పిల్లాపాలతో సంతోషంగా జీవించొచ్చని, ఇక ఢోకా లేదనుకున్నారు. అయితే ఆ ఊహలు మూనాళ్ల ముచ్చటగానే మారిపోయాయి. వారికి అనుకున్న ఆదాయం లేకపోగా జలమండలి ఒప్పందం ప్రకారం ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వక పోవడంతో వారి కుటుంబాలు రోడ్డు పడ్డాయి. తీసుకొస్తున్న అప్పులు ఎలా చెల్లించాలో తెలియక అయోమయంలో పడ్డారు. ఇక మా కొద్దు.. బాబూ ఈ వాహనాలంటూ ఆందోళనకు గురవుతున్నారు.

162 దళిత కుటుంబాలకు సిల్ట్ కార్టింగ్ వెహికల్స్

సాధారణంగా జలమండలి పరిధిలో మురుగు వ్యవస్థ నిర్వహణలో వాడే యంత్రాలు శాఖాపరంగా ఉండడంతో పాటు కొన్నింటిని అద్దె ప్రాతిపదికన తీసుకుంటారు. ఈ క్రమంలో దళితులకు వాహనాలు ఇప్పించి, వాటిని జలమండలిలోనే అద్దెకు తీసుకుని వారికి ఉపాధి కల్పించాలని దళితబంధు పథకం కింద గతేడాది నవంబర్‌లో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల పరిధిలో (లబ్దిదా రులకు) 162 దళిత కుటుం బాలకు (స్వచ్ఛ వాహనాలు) సిల్ట్ కార్టింగ్ వెహికల్స్ అంద జేశారు. ఒక్కో కుటుంబానికి శాశ్వత ఆదాయం నెలకు రూ. 90 వేల వరకు వస్తుందని వాహన యజమానులతో జలమండలి ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందం ప్రకారం ఒక్కో వాహనానికి జలమండలి నెలకు రూ.1.20 లక్షలు చెల్లిస్తామని, దాంతో ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.10లక్షలు ఆదాయం వస్తుందని భరోసా కల్పించారు.

అధికారుల నిర్లక్ష్యం... అప్పుల్లో యజమానులు

సిల్ట్ కార్టింగ్ వెహికల్స్ ఒక్కో వాహనం ఖరీదు దాదాపు రూ.10లక్షలు. రిజిస్ట్రేషన్, ఇతరత్రా వ్యయం కింద రూ.9.50 లక్షలు ఖర్చు చేశారు. మిగిలిన రూ.50వేలు ఆయిల్స్‌తోపాటు ఇతర మేయింటనెన్స్ కింద లబ్దిదారులకు అందిస్తామని జలమండలి అధికారులు హామీనిచ్చారు. ఇక వాహనాన్ని అద్దెకు తీసుకుని ఒక్కో వాహనానికి జలమండలి నుంచి నెలకు రూ.1.20 లక్షలు చెల్లిస్తామని ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందంతో లబ్దిదారులు సంతోషంతో గంతులేశారు. ఇంత వరకు బాగానే ఉంది. కానీ తీరా రోజులు గడుస్తున్నాకా గానీ తెలియలేదు వారు అప్పుల్లో కూరుకుపోతారని. జల మండలి చెల్లించే రూ.1.20లక్షల నుంచే డ్రైవర్‌కు రూ.21వేలు, ఒక్కో క్లీనర్ రూ.16వేలు, మజ్దూర్ రూ.16వేలు ఇద్దరికి కలిపి రూ.36వేలు చెల్లించగా, రోజు 8 లీటర్ల డీజిల్‌కు అదనపు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇక యజమానికి మిగిలేదీ రూ.23వేలే. అయితే జలమండలి అధికారుల నిర్లక్ష్యంతో పైసా రాకపోవడంతో వాహన యజమానులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. అందినకాడికి అప్పులు చేస్తున్న యజమానులు డ్రైవర్‌కు, క్లీనర్‌కు డబ్బులు చెల్లిస్తు న్నారు. గొప్పగా ఊహించుకున్న జీవితంలో తినడానికి తిండి లేక పస్తులుండాల్సి వస్తోంది. చేద్దామంటే ఉద్యోగం లేదు. ఉన్న పనిని వదులుకొని వస్తే తీరా అప్పుల పాలయ్యా మని యజమానులు ఆందోళనకు గురవుతున్నారు.

మూడు నెలలుగా పైసా లేదు

నెలనెలా రూ.1.20లక్షలు అద్దె చెల్లిస్తామన్న జల మండలి అధికారులు దాదాపు మూడు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు పైసా చెల్లించలేదు. కనీసం మేయింటనెన్స్ కింది ఇస్తామన్న రూ.50వేలు సైతం ఇవ్వలేదు. తమకు న్యాయం చేయాలంటూ వాహన యజమానులు కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్ పరిధిలోని వాటర్‌బోర్డు కార్యాలయాల్లో అధికారులను సంప్రదించారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం దక్కలేదు. ఇక చేసేది లేకా చివరి ప్రయత్నంగా ఖైరతాబాద్‌లోని జలమండలి కార్యాలయానికి వెళ్లాలని యజమానులు నిర్ణయించుకున్నారు. అక్కడ న్యాయం జరగకపోతే ఇచ్చిన వాహనాలను అక్కడే వదిలేయ్యాలని నిర్ణయించుకున్నట్టు తెలిసింది.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని పలువురు యజమానులు డిమాండ్ చేస్తున్నారు.

సమస్యలను పరిష్కరించడం నా కర్తవ్యం

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్
- మోతినగర్‌లో అధికారులతో కలిసి పర్యటన



నవతెలంగాణ-బేగంపేట్

ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడం తన నిరంతర కర్తవ్యమని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం బేగంపేట డివిజన్‌లోని మోతీ నగర్ లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పలు సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకురాగా పరిష్కారానికి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రధానంగా మెయిన్ రోడ్ నుంచి కాలనీలోకి వెళ్ళే రోడ్డులో పలువురు రోడ్డును ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టారని పిర్యాదు చేశారు. అదేవిధంగా వ్యాపారులు రోడ్లపై వాహనాలను నిలుపుతున్న కారణంగా రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నామని చెప్పారు. వెంటనే ఆక్రమణలను తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కాలనీలో రోడ్లపై అక్రమంగా నిలుపుదల చేస్తున్న ఇతర ప్రాంతాలకు చెందిన వారి వాహనాలను కూడా తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. అనంతరం కాలనీలోని పార్క్‌లో తిరిగి పరిశీలించారు. పార్క్‌లో కాలనీ వాసుల సౌకర్యార్థం ఒక స్టోర్ రూమ్ నిర్మాణానికి, నూతన పాత్ వేల నిర్మాణం, గ్రీనరీ పెంపుదల, ఇతర సౌకర్యాల కల్పన కోసం వెంటనే ప్రతిపాదనలను సిద్ధం చేయాలని హార్టికల్చర్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. తాను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ తన దష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తూ వస్తున్నానని చెప్పారు. కార్పొరేటర్ టి.మహేశ్వరి, వాటర్ వర్క్స్ సీజీఎం ప్రభు, డీజీఎం శశాంక్, జీహెచ్ఎంసీ డీఈ సంతోష్, హార్టికల్చర్ అధికారి జోయాబ్, మోతీనగర్ అధ్యక్ష, కార్యదర్శులు గౌర శ్రీనివాస్, విశాల్, శ్రీశైలం, బీఆర్ఎస్ స్థానిక అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు శ్రీహరి, శేఖర్, మోహిన్, అజ్మత్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలి

- ఎమ్మెల్యే లాస్యనందిత
- తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే లాస్య నందిత బుధవారం తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. డాక్టర్లతో మాట్లాడి ప్రజలకు అందుతున్న ఆరోగ్యసేవల గురించి తెలుసుకున్నారు. నిరుపేద రోగులకు నిరంతరం అందుబాటులో ఉండాలని డాక్టర్లకు సూచించారు. అనంతరం అక్కడ చేపట్టనున్న అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యే ఆరా తీశారు. ఆరోగ్యకేంద్రం ముందు చేపట్టబోయే షెడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వైద్యసేవలను అందరూ వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ రాజకుమారితో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు నివేదిత, బోర్డు మాజీ సభ్యులు శ్యాం కుమార్, వార్డు 7 బీఆర్ఎస్ ప్రెసిడెంట్ తేజ్ పాల్, సీనియర్ నాయకులు కేటీ శంకర్ రావు, మధు, వేణు, యశ్వంత్, కుర్మయ్య, మార్టిన్, రాజిరెడ్డి, పసస సంతోష్, గజ్జెల గోపాల్, అజయ్ పాల్గొన్నారు.



ఆర్పీల సమస్య ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతా : ఎమ్మెల్యే

కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన ఆర్పీలు బుధవారం ఎమ్మెల్యే లాస్యనందితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు వేతనం పెంపుతో పాటు పలు సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకొచ్చారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే.. విషయాన్ని ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తానని సమస్య పరిష్కారం చేయిస్తానని భరోసా ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అంది స్తున్న ఆర్పీలకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఎమ్మెల్యే కోరారు



ఓయూలో ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని వెంటనే రద్దు చేయాలి

- టీడీఎస్ఎఫ్ నాయకులు విజయ్ నాయక్



నవతెలంగాణ-ఓయూ

ఓయూలో ఇప్పటికే వందల ఎకరాల భూమి కబ్జాకు గురైందని, యూనివర్సిటీ కి ఉపయోగపడని సినిమా థియేటర్లు బార్లు, పెట్రోల్ బంక్ లు, బస్తీలు కూడా విచ్చలవిడిగా వెలిశాయి కావున గత బీఆర్ఎస్ అరాచక ప్రభుత్వం తీసుకొచ్చిన ఓయూలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే రద్దు చేయాలని ఓయూ వీసీ ప్రో. రవీంద్రను, నూతన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ డెమొక్రటిక్ స్టూడెంట్ ఫోరమ్ వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షులు విజయ్ నాయక్ కోరారు. ఎందుకంటే ఫ్లై ఓవర్ వల్ల ఓయూకు ఎలాంటి ఉపయోగం లేదని, దీనివల్ల అకాడమిక్ వాతావరణం దెబ్బతినడం, విద్యార్థులు నష్టపోవడం, ఓయూ భూమిని కోల్పోవడం జరుగుతుందన్నారు. యూనివర్సిటీ విద్యార్థులకు ఉపయోగకరం లేని ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-ఓయూ

ఇటీవల అనారోగ్యంతో మరణించిన బీఆర్ఎస్ బౌద్ధ నగర్ డివిజన్ సీనియర్ నేత యంజాల మురళీధర్ కుటుంబ సభ్యులను సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ బుధవారం పరామర్శించారు. బౌద్ధనగర్ లోని మురళీధర్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన చిత్ర పటానికి ఎమ్మెల్యే నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. తనకు తెలంగాణా ఉద్యమ సహచరుడని, మురళిని కోల్పోవడం బాధాకరమని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

అస్వస్థతకు గురైన సాయికి పరామర్శ

స్వల్ప అస్వస్థతకు గురై చికిత్సపొందుతున్న బీఆర్ఎస్ యువ నేత సిలం సాయి యాదవ్‌ను ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ బుధవారం పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

పెద్దపెల్లి అభ్యర్థిగా గోమాస సచిన్ నేతను ప్రకటించాలి

- ఎస్సీ యువశక్తి రాష్ట్ర కోఆర్డినేటర్ నిట్టురి రవి మాదిగ



నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గోమాస సచిన్ నేతను ప్రకటించాలని సీఎం రేవంత్ రెడ్డిని ఎస్సీ యువశక్తి రాష్ట్ర కోఆర్డినేటర్ నిట్టురి రవి మాదిగ కోరారు. ఓయూలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడుతూ. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ యువతకు ఆదర్శంగా సచిన్ నేత నిలుస్తున్నారన్నారు. కరోనా మహమ్మారితో దేశం అతలాకుతలమవుతుంటే కరోనాను లెక్కచేయకుండా నిరుపేద ప్రజలకు తన వంతుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారన్నారు. కొంత మంది యువత చెడు అలవాట్లకు బానిసలవుతూ చెడు మార్గంలో వెళ్తుంటే వారిని సచిన్ తన మాటలతో మార్చి మంచి మార్గంలోకి తీసుకువచ్చి ప్రజల మన్ననలు పొందుతున్నారని చెప్పారు. అలాంటి ప్రజానేతకు పెద్దపెల్లి పార్లమెంట్ టికెట్ఇస్తే భారీ మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

విరించి ఆస్పత్రిలో మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్స విజయవంతం



- డాక్టర్ కేఎస్ నాయక్...

నవతెలంగాణ-బంజారాహిల్స్

విరించి హాస్పిటల్‌లో మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్స విజయవంతమైనట్టు నెఫ్రాలజీ విభాగం అధిపతి డాక్టర్ కేఎస్ నాయక్ తెలిపారు. థ్రోంబోటిక్ మైక్రో అంజియోపతితో ఎండ్ స్టేజ్ కిడ్నీ డిసీజ్ రోగికి ఏబీవో అననుకూల మూత్రపిండ మార్పిడి ప్రపంచంలోనే ఇది మొదటి కేసు సంక్లిష్టమైన మూత్రపిండ మార్పిడి కోసం 'ఎ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' గా గుర్తింపు ద్వారా శాస్త్ర చికిత్స విజయవంతం చేయగలిగామని ఆస్పత్రి యజమాన్యం తెలిపింది. బుధవారం బంజారాహిల్స్‌లోని ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో నెఫ్రాలజీ వైద్య బృందంతో పాటు ఆస్పత్రి సీఓఓ శ్యామ్ దవాల, వైస్ చైర్మెన్ సత్యనారాయణ వేదుల, నెఫ్రాలజీ టీమ్ హెడ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ నెఫ్రాలజీ డాక్టర్ కేఎస్ నాయక్, డాక్టర్ నవీన్ కుమార్ మట్టెవాడ, సీనియర్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ నవీన్ మెడి మీడియాతో మాట్లాడారు.

విరించి హాస్పిటల్‌లో ఎండ్ స్టేజ్ కిడ్నీ డిసీజ్ రోగికి విజయవంతంగా మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్స జరిగిందని.. థ్రాంబోటిక్ మైక్రో అంజియోపతి (టీఎంఏ) సింట్రోమ్‌తో బాధపడుతున్న ఎండ్ స్టేజ్ రేనాల్ డిసీజ్ ఉన్న రోగికి ఈ శస్త్రచికిత్స చేశామన్నారు. దేశంలో మొదటిసారి అతి తక్కువ ఖర్చుతో ఈ విధమైన ఆపరేషన్ పూర్తి అయ్యిందని, ఏబీవో అననుకూలత కారణంగా ఈ కేసు చాలా సంక్లిష్టంగా మారిందన్నారు. అయితే,నెఫ్రాలజీ విభాగం అధిపతి డాక్టర్ కేఎస్ నాయక్ నేతృత్వంలోని నిపుణులు సవాళ్లను అధిగమించి ఆపరేషన్ ను విజయవంతంగా పూర్తి చేశారన్నారు.రోగి డిశ్చార్జ్ కావాల్సి ఉందనీ థ్రోంబోటిక్ మైక్రో అంజియోపతి (టీఎంఏ) సింట్రోమ్ వల్ల ఎర్ర రక్త కణాల తగ్గుతాయనీ ధమనులలో రక్తం గడ్డకట్టడంతో అవయవ నష్టం జరుగుతుందన్నారు. కిడ్నీ దాత రక్తం, గ్రహీత రక్తం భిన్నంగా ఉన్నప్పుడు మార్పిడిని ఏబీవో ఇన్‌కంపాట్ అంటారనీ రక్తంలో ఇటువంటి అనను కూలత ఉన్నప్పుడు మూత్రపిండాన్ని అమర్చడం సాధ్యం కాదనీ ఇంకొకరి కిడ్నీ ని అమర్చుకోవాలని చెప్పారు. వివిధ కారణాల వల్ల తలెత్తే సమస్యలను ముందుగా గ్రహించాలన్నారు.మార్పిడి తరువాత పునరావృతమయ్యే ప్రమాదాన్ని తగ్గించడానికి పరిశీలన చేయాలనీ దాత, గ్రహీత మధ్య ఏబీవో అననుకూలత ఉన్న సందర్భాల్లో ఈ సమస్య అనేక రెట్లు పెరుగుతుందనీ వివరించారు.ఏబీవో అనుకూలత మూత్రపిండ మార్పిడిలో టీఎంఏ ప్రమాదంతో ముడిపడి ఉంటుందనీ టీఎంఏ కారణంగా ఎండ్ స్టేజ్ రేనాల్ డిసీజ్ (ఈఎస్ఆర్డీ) కేసులలో ఈ ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుంది అని చెప్పారు.

జార్ఖండ్ రాష్ట్రంలోని జమ్తారాకు చెందిన రామన్ కుమార్ సింగ్ మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్నారని... ఆయనకు మూత్రపిండ మార్పిడి అవసరమైందన్నారు. దాత అయిన తన అక్క టింకు సింగ్ కిడ్నీ ఇవ్వడానికి ముందుకు వచ్చారని... బ్లడ్ గ్రూప్ సరిపోయే దాత లేకపోవడంతో ఆమె కిడ్నీని అమర్చాల్సి వచ్చిందని.. టీఎంఏ ప్రమాదాన్ని తగ్గించడానికి రక్తపోటు అదుపులో ఉంచి శస్త్రచికిత్స నిర్వహించామని తెలిపారు.

ప్లాస్మా మార్పిడి,రిటుక్సిమాబ్ ద్వారా వెంటనే గుర్తించి చికిత్స చేశామని రోగి చికిత్సకు ప్రతిస్పందించి రెండు వారాలలో సాధారణ మూత్రపిండాల పనితీరుతో ఇంటికి డిశ్చార్జ్ అయ్యారనీ విరించి హాస్పిటల్స్‌లో ఏబీవో అననుకూల మూత్రపిండ మార్పిడిలో టీఎంఏ నిర్వహణ, మూత్రపిండాల వ్యాధి చికిత్సలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. ప్రపంచంలో ఇలాంటివి చాలా అరుదుగా ఉన్నందున ఈ కేసు ప్రత్యేకంగా గుర్తించదగినదని చెప్పారు. . ఆపరేషన్ లో పాల్గొన్న వైద్య బృందం అంకితభావం, నైపుణ్యం హైలైట్ గా నిలిచిందనీ తెలిపారు. ఎక్యులిజుమాబ్ చికిత్సకు మొదటి సంవత్సరంలో సుమారు రూ. 1.2 కోట్లు, రెండో సంవత్సరం మార్పిడి తరువాత సంవత్సరానికి సుమారు రూ. 75 లక్షలు ఖర్చు అవుతుందన్నారు.

'నేటి తరం పాలకులకు ఆదర్శం శ్రీకృష్ణదేవరాయలు'



నవతెలంగాణ-బంజారాహిల్స్

నేటి తరం పాలకులకు ఆదర్శం శ్రీకృష్ణదేవరాయలు అని శ్రీకృష్ణ దేవరాయ కల్చరల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మెన్ రమేష్ నాయుడు అన్నారు. ప్రజా రంజకమైన పాలన అందించి చక్రవర్తిగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మహోన్నత వ్యక్తి శ్రీకృష్ణదేవరాయలు అని కొనియాడారు. సోమాజిగూడలోని ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల 553వ జయంతి వేడుకలను ఘనంగా ప్రారంభిస్తామని తెలిపారు. ఓవైపు ప్రజా రంజకమైన పాలన అందిస్తూనే తన పాలనలో సాహిత్యానికి పెద్ద పీట వేసిన పాలకుడు దేవరాయలని అన్నారు. తెనాలి రామకృష్ణుడు, అలసాని పెద్దన్న వంటి అష్టదిగ్గజ కవులను తన ఆస్థాన కవులుగా నియమించుకొని దక్షిణాది సాహిత్యాన్ని ప్రపంచ నలుమూలలకు వ్యాపింపచేసిన ఘనుడుని అన్నారు. తాను జయించిన రాజుల పై కక్ష సాధింపు చర్యలకు దిగకుండా తిరిగి వారికి అప్పగించి ప్రజలకు మేలైన పాలన అందించాలని సూచించిన మహోన్నత వ్యక్తి శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. కేవలం సైనికులతోనే కాకుండా తన ఆస్థానంలోని పండితుల పాండిత్యంతో శత్రు రాజ్యాలపై విజయం సాధించిన ఘన కీరీటి దేవరాయులన్నారు. దేశభాషలందు తెలుగు లెస్స అని పేరుగాంచేందుకు బాటలు వేసింది దేవరాయులని అన్నారు. ప్రేమ వాత్సల్యంతో రాజ్యాలను పాలించాలని వందల ఏండ్ల క్రితమే బోధించిన మహా చక్రవర్తి నేటి పాలకులకు ఆదర్శప్రాయుడు అంటూ కొనియాడారు. సంస్కృతి సాంప్రదాయాలు దేశానికి వెన్నుముకగా ఉండాలని ఆనాడే ఆకాంక్షించిన మహనీయుడు అని అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏడాది పాటు శ్రీకృష్ణదేవరాయల విశిష్టతను వివరించే కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తామని ట్రస్టీలు నెహ్రూ, ఉమాకాంతులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ -బడంగ్‌పేట్

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొక్కరికి తీవ్ర గాయాలు, నలుగురికి స్వల్ప గాయాలైన సంఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది .బుదవారం ఎస్ ఐ.మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం.. కొంత కాలంగా కొందరు జీవనోపాధి కోసం పశ్చిమ బెంగాల్ రాష్ట్రం నుంచి వలస వచ్చి మహేశ్వరం మండలం రావిర్యాల టౌన్ షిఫ్ సమీపంలో నివాసం ఉంటూ ఓఆర్అర్ రోడ్డు డివైడర్ కు రంగు వేయడం పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. బుధవారం మధ్యాహ్నం కూలీలను ఓ కారు (నెంబర్ ఏ.పి.28 సీ.జీ.4594) డ్రైవర్ అతివేగంగా డ్రైవింగ్ చేస్తూ బెంగుళూర్ సమీపంలో ఢీకొట్టాడు. అందులో ప్రయాణిస్తున్న మంజుర్ మియా(41) అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.తీవ్ర గాయాలతో కలిం అన్సారీ చికిత్స పొందుతున్నారని, స్వల్ప గాయాలతో మరో నలుగురు బయటపడ్డారని తెలిపారు. వీరిలో జాకీర్ అన్సారీ, నూర్ మహమ్మద్, జుల్ఫన్ అన్సారీ,అజ్బిన్ అన్సారీ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. వీరు అందరిదీ పశ్చిమ బెంగాల్ రాష్ట్రం మునకు చెందిన వారేనని తెలిపారు.ఈ విషయంపై గుత్తేదారు అర్జున్ సాదు పవార్ పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు.ఆయన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు

కారు ఢీకొని ఔట్ సోర్సింగ్ ఉద్యోగికి గాయాలు

నవతెలంగాణ -చైతన్యపురి



కారు అదుపుతప్పి ఢీకొట్టడంతో పలువురికి గాయాలైన సంఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ బోయ నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం.. టెలిఫోన్ కాలనీలో నివాసం ఉండే గజం యాదగిరి కారు నడుపుతూ కొత్తపేట రైతుబజారు సమీపం లోని స్పెసి హాట్ వద్ద ఉన్న టీకొట్టు వద్ద నిలుచొని ఉన్న జీహెచ్ఎంసీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి సురేష్ కుమార్‌ను ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో సురేష్ కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న సీఐ ఘటన స్థలానికి చేరుకుని గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం హాస్పిటల్ కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్టు సీఐ తెలిపారు.

30 వరకు జంతు సంరక్షణ పక్షోత్సవాలు



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

దేశ వ్యాప్తంగా జంతు సంరక్షణ పక్షోత్సవాలు ఈనెల 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని వికారాబాద్ జిల్లా పశువైద్య, పశు సంవర్ధకశాఖ అధికారి డాపి.అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జంతు హింసకు పాల్పడకుం డా జంతువులపట్ల కరుణతో ఉంటూ వాటిని సంరక్షిం చవలసిన అవసరం ప్రతీ పౌరునిపై ఉందన్నారు. జిల్లా లో జంతు సంర క్షణకు సేవచేసే వారికి, స్వచ్ఛంద సంస్థ లకు ప్రతీ పౌరుడు సహకరించాలని తద్వారా ఆరోగ్యవం తమైన సమాజ నిర్మా ణానికి దోహదపడాలని, వన్యప్రా ణులు కనిపించిన ట్లయితే అటవీశాఖ అధికారులకు సమా చారం ఇచ్చి వాటిని సురక్షిత అటవీ ప్రాం తానికి తరలిం చేందుకు సహకరించాలని కోరారు. పక్షులు నివసించే ఆవా సాలైన వృక్షాలను నరక రాదని అదేవిధంగా పశు వుల ను, జంతువులను రవాణా చేసే క్రమంలో తప్పనిసరిగా జంతు రవాణా నిబంధనలను పాటించాలన్నారు. వీధు ల్లో తిరిగే కుక్కలు, పిల్లులు, ఆవులు తది తర జంతువుల పట్ల కరుణతో వ్యవహ రించి వాటికి ఆహారం, తాగు నీరు అందించాలని వాటిని హింసకు గురి చేయ కూడదని, పెంపు డు జంతువులకు క్రమం తప్పకుండా రోగనిరోధక టీకాలు వేయించాలని సూచించారు. పెంపుడు జంతువులను అమ్ముడం, కొనుడం వాటి సంతాన అభివృద్ధి (బ్రీడింగ్) చేయడం ద్వారా వ్యాపారం చేయు వారు తప్పని సరిగా జంతు సంరక్షణ బోర్డు నుండి రిజిస్ట్రేషన్ పొందాలన్నా రు. నిబంధనలు ఉల్లంఘించి నట్లయితే శిక్షార్హులు అవుతారాని తెలిపారు. అలాగే ప్రజలు తినుబండారాలు కలిగిన ప్లాస్టిక్ కవర్లను రోడ్డు పక్కన, ఆరుబయట పడేయరా దని, జం తువులు ఆ ప్లాస్టిక్ కవర్లు జంతువులు తినడం వలన చనిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ సందర్భం గా పశు సంవర్ధక శాఖ, వికారా బాద్ జిల్లా తరపున స్కూల్ పిల్లలకి జంతు సంరక్షణపై అవగాహణ కల్పించడం, ప క్షుల కోసం జామూన్, వేప, రావి ఇతర మొక్కలు నాట డం వంటి కార్యక్ర మాలపై ప్రజలకు అవగాహన కల్పిం చడం, పశువైద్య క్యాంప్‌లు నిర్వహించారన్నారు. ఈ నెల 23న ప్రతీ పశు వైద్యశాలలో పెంపుడు కుక్కలకు ఉచి తంగా రేబీస్ వ్యాధి నిరోధక టీకాలు వేస్తారని తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE II Addl. SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIR DISTRICT
AT: MALKAJGIRI
I.A.No.762 of 2022
IN
O.S.No. 2145 OF 2022
BETWEEN:
GV Sathyavathi ...Plaintiffs
AND
Dappu Narsimha & others ...Defendants
To.
1.Konduru Vijaya Laxmi, D/o Late K.Laxmaiah,Aged about: 41 years, Occ: Business,R/o.H.No.1-5-314/2/2, Surya nagsr Colony, Near Bethani School, Old Alwal, Alwal Medchal-Malkajgiri District.
(Defendant No.4)

NOTICE

That the above name plaintiffs filed the above suit for Declaration against the Defendants and the above suit is pending before the Hon'ble II Addl. Senior Civil Judge, Medchal-Malakajgiri District at: Malkajgiri and the above suit is posted **on 07-02-2024** for any objections. If any person/s is/are having any objections he/she may appear before the Hon'ble Court **on 07-02-2024 at 10:30 AM.** Either in person or through an advocate, failing which the matter will be decided as per Law in your absence.

[BY ORDER OF THE COURT]
M/s.Y.HEMA CHANDER
Advocate
O/o 609 Evarest Block, Aditya Enclave, Ameerpet Hyderabad
Cell: 9959008214.

PUBLIC NOTICE

The general public are hereby informed that **Smt.Ameer Bee W/o Mohd.Rasool,** has approached M/s Shriram Finance Ltd, Basheer bagh Branch, Hyderabad, for depositing his title deeds vide Registered Gift Settlement Deed Doct.No.1563 of 2013, dated **04-04-2013**, by way of equitable mortgage in respect of schedule property for securing his future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim **within (7) days** from today, failing which the loan amount will be sanctioned to **Smt.Ameer Bee W/o Mohd. Rasoo**, and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that the portion of building consisting of Ground + 2 upper floors, bearing Municipal No.2-3-512/A/217, admeasuring 100.00Sq. Yds equivalent to 83.61Sq.Mtrs, situated at Chenna Reddy Nagar, Amberpet, Hyderabad, Telangana State and Bounded as follows:
NORTH : 15' Wide Road
SOUTH:H.No. 2-3-512/A/216
EAST: Road
WEST: H.No. 2-3-512

NOMOS VISTAS For NomosVistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad 29.
Mob:-9849091266

IN THE COURT OF THE HON'BLE IX ADDL. DISTRICT JUDGE, R.R.DISTRICT,
AT: L.B.NAGAR
I.A.NO.137 OF 2023
IN
O.S.NO.1216 OF 2022
Between:
Uppari Pandu @ Uppari Pandaiah (Died per LRs) UppariVenkatamma and others. ...Petitioner/Plaintiff
AND
Uppari Narsimha @ Uppari Narsimulu and others ...Respondents/Defendants
To
R-6.Smt.Vanaja, D/o.late Kistaiah, W/o.Eeshwaraiah, aged about 42 years, Occ: Household, R/o. Vishveshwar Nagar, Karwan, Hyd

My clients Uppari Venkatamma and others filed the above IA No.137 of 2023 in O.S.No.1216 of 2022 before the Hon'ble IX Addl. District Judge, R.R.District, at L.B.Nagar to condone the delay of 66 days in filing the petition to set aside abatement of the suit in O.S.No.1216 of 2022 pending before the Hon'ble IX Addl. District, Judge, Ranga Reddy District, at L.B.Nagar. In the above said I.A.No.137 of 2023 in O.S.No. 1216 of 2022, you are the Respondent No.6.

Take notice that the above said case i.e., I.A.No.137 of 2023 in O.S.No.1216 of 2022 is posted for your appearance **on 08.02.2024, at 10:30 a.m.,** before the Hon'ble IX Addl. District, Judge, Ranga Reddy District, at L.B. Nagar. In spite of this notice if you do not appear in the above said court on the above said day and time either in person or through your advocate, the said case will be decided upon merits in your absence. Hence, this notice.

//BY ORDER OF THE COURT//
B.BAL REDDY
Advocate
#Flat No.302, Devi Midtown, 3rd Floor, Dwaraka Honda Showroom Building, Beside Ganesh Temple Suncity, Gandipet Mandal, Ranga Reddy District, TS-91.

IN THE COURT OF HON'BLE XXVII ADDL CHIEF JUDGE , CITY CIVIL COURTS COMPLEX , AT: SECUNDERABAD
O.S. No.78 OF 2023
BETWEEN:
M/s. Celon Laboratories Private Limited ...Plaintiff
Versus
M/s. Citaderm Pharma Private Limited ...Defendant
To,
M/s. Citaderm Pharma Private Limited Having its registered office at Plot No.44, Chandragiri Colony, Adj to RTA Ground, Secunderabad-500015. Telangana, India.
Represented by its Managing Director ... Defendant

Whereas the Plaintiff herein has instituted the suit O.S. No.78 of 2023 against you for recovery of an amount of Rs.55,99,094/- along with interest. Take notice that the above suit is posted to 05.02.2024 for your appearance on which day you are required to be present before the Hon'ble XXVII Additional Chief Judge, City Civil Courts Complex at Secunderabad, at 10.30 A.M, either personally or through a counsel duly instructed, in case you fail to appear before the Hon'ble XXVII Additional Chief Judge, City Civil Courts Complex at Secunderabad, on 05.02.2024 at 10.30 A.M, the suit will be heard and determined in your absence.

(BY THE ORDER OF THE COURT)
B. Ravindra Reddy,
Advocate,
Off: Flat No.204, 3rd Floor, H.No.2-2-14/2, Praveen Residency, D.D Colony, Near OU Campus, Hyderabad-500007

IN THE COURT OF THE II Addl. JUNIOR CIVIL JUDGE, RANGAREDDY DISTRICT, AT.L.B.NAGAR, HYDERABAD
O.S.No.188 OF 2022
Between:
V.Devender Goud
S/o.Sri.V.Yadaiah ...Plaintiff.
And
Smt.Peddapally Shakuntala
W/o.P.Parashuram & 2 others ...Defendants
To:
Smt.Peddapally Shakuntala W/o Sri P.Parshuram Aged:65 yrs, Occ: House Wife, R/o.H.No.2-1-28, Saraswathi Nagar Colony, Uppal Village & Mandal, Ranga Reddy District ....Defendant No.1

WHEREAS the Petitioner aforementioned filed a suit under Section. 26 R/w Order 7 Rule 1 of CPC for Declaration and for Recovery of Possession.

You both are required to appear in the Court on **D/1st February 2024 at 10-30 a.m.**, Forenoon in person or by a Pleader duly instructed and able to answer all material questions relating to the above proceedings. In default of such appearance on the aforesaid day, the Petition will be heard and determined in your absence.

(BY ORDER OF THE COURT)
BALACHANDER,&
Y.Siva Gopal
Advocates,
Plot No.63,Road No.1-C, Krishna Nagar Colony, N.F.C. Road, Moula-Ali, HDERABAD - 500 040.
Tel: 9440470639 & 9866165456.

IN THE COURT OF THE HON'BLE XXV ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD.
O.S.No. 358 OF 2021
BETWEEN:
Bandari Lakshmi Narayana, S/o.B.Veeresham, aged 57 years, Occ: Business and Another ...Plaintiffs
And
1.Smt.Shobha Rani and two others ...Defendants
To,
D-1.Smt.P.Shobha Rani W/o P. Gyaneshwar Rao,65 years, Occ: Housewife, R/o Flat No.301, SV Pride, C-Row, Ahobil Mutt Lane, Durgabhai Deshmukh Colony, Baghamberpet, Hyderabad-13
Madam,

Please take notice that the above suit was filed by the Plaintiffs seeking specific performance and the summons against you could not be served despite multiple attempts and hence the Hon'ble court was pleased to permit the plaintiffs to serve summons against you/1st defendant by substituted service causing publication and posted the matter **to 25/01/204 at 10.30 am.** You are therefore directed to appear before the Hon'ble court mentioned above in person or through your Counsel, duly instructed **on 25/01/2024 at 10:30 AM,** failing which the matter will be heard on merits based on the material available on record.

(BY THE ORDER OF THE COURT)
ERANKI PHANI KUMAR
ADVOCATE
101,Ground Floor, Xeno Summit Apartment, Jai Hind Enclave Road, Madhapur, HYD – 500081.

FORM NO.1
Summons for Disposal of Suit(Order 05 rules1,5)
IN THE COURT OF THE JUNIOR CIVIL RIDGE,
AT: BHAINSA, Dist. Nirmal
(In compliance of the order passed in I.A.No. 28 of 2024
in
O.S.NO.129 OF 2022
Between:
Ayestua Siddiqua ...Plaintiff
AND
Mohd Mushtaq ...Defendant
To,
Mohd.Mushtaq S/o.Mohd.Shareef, Age about 43 years, Occ: Nil, H.No.17-01-1198/84, Edi Bazar, Jawahar Pura, Charminar, Hyderabad-500023.

WHEREAS the plautiff has instituted a suit against you for Dissolution of her marriage with you, declaring her marriage as null and void under the provision of Dissolution of Musliam Marriage Act.

You are hereby summoned to appear in the court in person or by a pleader duly instructed, and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the day **of 29-01-2024 at 10.00 O'clock** to answer the claim: and as the day fixed for your appearance for the final disposal of that suit, you must be prepared to produce on that day all the witnesses upon whose evidence and all the documents upon which you intend to rely in support of you defence

Take notice that, in default of your appearance on the day mentioned above, the suit will be heard and determined in your absence.

Given under my hand and seal of the court this the Day of **11 th Day of Jan, 2024,**

//By Order//
Superintendent.
(JCJ Court, Bhainsa.)
Seal
From.
MOHAMMED MUNEER AHMED
Advocate, Bhainsa, Dist. Nirmal
Cell No. 9010462219

IN THE COURT OF HON'BLE II JUNIOR CIVIL JUDGE,
AT: HYDERABAD
O.S.No. 5936 OF 2023
Between:
Puvvala Suman & Another ...Plaintiffs
AND
The Thahsildar, Jubilee Hills, Hyderabad & Others ...Defendants
To,
All Concerned (D-2)

Please take notice that the plaintiffs have filed the above suit for Declaration of Legal Heir, to declaring them as the legal heirs of Late Sri.Puvvala Prasen Kumar, S/o. P. Sudhakar Rao, R/o.H.No.Polt No.509, Road No.86, Near Lotus Fond, Jubilee Hills, Hyderabad – 500033, who died **on 26.04.2023**, the said case is stands posted **on 24.01.2024 at 10:30 A.M.** if any person having any objections or claims they may be appeared before the above court on the said date and time either on person or through an advocate, failing which the matter will be decided basing the documents available on record.

// BY ORDER //
M/s.K.Chiranjeevi Reddy
P.Grahitha Grace
Advocates
H.No.13-3-84/2/3, Flat No.G-3, Goutham Nagar Colony, Dilsukhnagar,Gaddiannaram, Hyd–500060.Cell:9100765061

In The Court of the Hon'ble III Addl. Junior Civil Judge cum III Addl. Metropolitan Magistrate, Ranga Reddy Dist.
AT: L.B.NAGAR
O.S.NO. 964 OF 2019
Between:
Canara Bank, Saidabad Branch, ...Plaintiff.
And
Kethavath Hari, S/o.Kethavath Cheengla. ... Defendant.
TO,
Kethavath Hari, S/o.Kethavath Cheengla, Aged about 33 years, Occupation: Cab Driver/Owner, R/o.H.No.8-1-59/127/3, Road No. 4, Nirmala Nagar Colony, Karman ghat, Saroornagar Mandal, Ranga Reddy Dist., Telangana-500079.

Please take Notice that the above Plaintiff Bank has instituted as suit against you for Recovery of a sum of **Rs.5,37,578/-** You are hereby summoned to appear in the above Hon'ble court **on 07.03.2024, at 10.30 am** either in person or by a pleader duly instructed failing which the case will be heard in your absence and decided on merits.

//By order of the Hon'ble Court//
P.RAVINDER
ADVOCAE
Office: H.No: 16-11-577/1/A, Flat No.303, Sri Shakthi Homes, A-Block,Gaddiannaram, Dilsukhnagar, Hyderabad-60.

IN THE COURT OF THE III SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT
AT: SECUNDERABAD
O.S.No. 91 Of 2023
Between:
M/s.MORBIDO MERCHANDISE PRIVATE LIMITED Office At Plot No.10&11, Shyam Arihant, 5th Floor MCH.No.1-8-304 to 307/10, Pattigada Road, Secunderabad-500003, Rep by its Authorised Person Syed Najeeb Ahmed, S/o Late Syed Hameed aged about 52 years, Occupation Commercial Manager Legal ...Plaintiff
AND
1.M/s.Add Chem Industries, Represented by its Proprietor, Mr. Manoj Verma, 0/0 506 A, Fifth Floor. Prisha Apartment, Gothiwali Gaon Navi Mumbai, Thane Maharastra-400701
2.Mr.Marnoj Verma S/o.Not Known Aged about 500years, Proprietor of Add Chem Industries, O/o 506 A, Fifth Floor, Prisha Apartment, Gothiwali Gaon, Navi Mumbai, Thane Maharastra-400701 ...Defendants.

Please take notice that the above suit is filed by the plaintiff against the above defendants No.1 and 2 to recovery of money **Rs. 36,09,528** / The above said O.S. No.91 of 2023 is posted **to 16-02-2024 10.30.A.M** for your appearance, you are hereby ordered to appear in this court in person or duly appointed counsel/advocate on the date and time stated above falling which the sult will be heared and determined set Ex-party.

(By order of the Court)
SMT.JYOTHI ESWAR GOGINENI
ADVOCATE
O/o.H.No.3-6-521/1, F.No 201 Gharonda Surya Uday Apartment Himayath Nagar, Hyderabad-29
Cell: 9640992079,

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT
AT:MEDCHAL
O.S.NO. 764 OF 2023
BETWEEN:
PAGIDI ARUNDHATHI
And others ...PLAINTIFES
AND
THE TAHASILDAR And others ...DEFENDANTS
TO
1.All Concerned

NOTICE

The Plaintiffs had filed the above Suit for grant of Legal Heir Certificate stating that they are the Legal Heirs of Late Pagidi Madhusudan Reddy. against the Detendants

The Hon'ble court was pleased to order for publication of thos Notice to the General Public at large that of any relatives, friends, kinsman or well wishers of the Plaintiffs have any objections or desire to oppose the appliction of the Plaintiffs. He /She can file the objections in suit or through their counsel duly instructed on or before **21.02.2024 to 10:30 AM.** fathing which the Suit will be decided in accordance with the law

This public notice is given by order of the Hon'ble Court

//BY ORDER OF THE COURT//
A.ARVIND REDDY
Advocate
Plat.No.511,Road.No.86,Phase III, Film Nagar.Site II, Jubilee Hills, Hyd-096, Cell:9550780002

PUBLIC NOTICE

The General public hereby informed that pertains to **Smt. MEESALA SUSHEELA BHAI W/o. Late. Sri.DEVENDER**, aged about 58 years, Occ: House Wife, R/o. 24. Regimental Bazar, NearKowkur Bus Stop, Bollarum Secunderabad, Telangana State., has approached the Secunderabad Branch, Shriram Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person's having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within **seven days,** failing which the loan amount shall be sanctioned to **Smt. MEESALA SUSHEELA BHAI** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the House Bearing No. 4-2-198/1, (PTIN /Assessment No. 1160400263), on plot Bearing No. 100 Part, in survey No.35 Part, admeasuring 100.Sq.yds., or equivalent to 83.6 Sq. mts., with abuiltup area of 600 St., R.C.C. Roof, consisting of Ground Floor, Situated at Kowkoor Village, under GHMC, Alwal Circle and Mandal, Medchal-Malkajgiri District, Telangana State and bounded by: **NORTH:** 25' Wide Road, **SOUTH** Plot No.102, **EAST :** Part of Plot No. 100, **WEST:** Plot No. 99.

P.SRINIVASA RAO
ADVOCATE
FLAT No. A-14, G.F. SRINIVASA HEIGHTS APTS ADARSHNAGAR, UPPAL. HYDERABAD-39
(M) 93466 66438

PUBLIC NOTICE

Under the instructions of my client **Smt.VANDANA DARIWAL, W/o. Mr.Shalibhadra Dhariwal** aged about 53 years, Occupation: Household, resident of Farm Residency, Sainagar, Rayapur, Chathisghad, now present residence of Road No.12, Banjarahills, Hyderabad, Telangana humbly submit that **on 7th January, 2024** while she is coming to Hayathnagar to meet **Kosanam Venkata Reddy** at Hayathnagar,Lecturers Colony while travelling in RTC bus along with my brother Deepak frome Banjara Hills to Hayathnagar and gotdown at Lecturers colony busstop and found missing Land documents in Deed document mentioned in the following (1)sale deed document Doc. No.850/2000, d.15-4-2000 (2) Gift settlement deed Dooc No.1600/07, dated **28-2-2007** (3) No.4183/07, dated **18-7-2007** containing in the plastic cover, immediately she alongwith Venkata Reddy went to RTC Busstand and enquired with RTC authorities but not traced the same. It is requested to general public if any found the said documents kindly handover to the parties or undersigned Advocate, they will be suitably rewarded. If any person or persons without having any right keeping the document and try to utilize the same document they will be punished according the provisions of the law.

Sd/-
K.SATYANARAYANA,
ADVOCATE
Plot No.42, High Court Colony, Road No.7, Vanasthalipuram, Hyderabad-500 070.
Cell No. 9393938830,9849284727

PUBLIC NOTICE

The General public hereby informed that pertains to **Sri. MOHAMMED PARVEZ ALI S/o. Sri.MOHAMMED MAHMOOD ALI,** aged about 46 years, Occ: Pvt. Service, R/o.H.No. 13-3-41/1, Kabeer Nagar, Mothi Nagar, Balanagar Mandal, Medchal-Malkajgiri District, Telangana State., has approached the Secunderabad Branch, Shriram Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Sri.MOHAMMED PARVEZ ALI** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the House Bearing No.13-3-41/1, (PTIN/Assessment No. 1141302701), with a plinth area 650 Sft., with A.C.C., admeasuring 80 Sq. yds., Situated at Kabeer Nagar, Bobbuguda Village, Balanagar Mandal, Under GHMC Circle, Medchal-Malkajgiri District, Telangana State and bounded by:
NORTH: Neighbour's House,
SOUTH: Neighbour's House,
EAST: 9' Wide Road,
WEST: Neighbour's House.

P.SRINIVASA RAO
ADVOCATE
FLAT No. A-14, G.F. SRINIVASA HEIGHTS APTS ADARSHNAGAR, UPPAL. HYDERABAD-39
(M) 93466 66438

IN THE COURT OF THE III ADDITIONAL DISTRICT AND SESSION JUDGE: SANGAREDDY DISTRICT
AT: SANGAREDDY
O.S.NO. 88 OF 2020
BETWEEN:
Pragati Green Meadows and Resorts Ltd Plot No.1355 A, Road No.1 & 45 Jubilee Hills,Hyderabad. ...PLAINTIFF
Vs
Edulanagulapally Gautam Nagar Welfare Association & Another. ...DEFENDANTS
To
Def.1 Edulanagulapally Gautam Nagar Welfare Association Flat No.102, Samba Shiva Buildings, Near Metro Shopping Mall Kukatpally, Hyderabad 500 072
Def.2 Mr.D.Anjaneyulu, President Edulanagulapally Gautam Nagar Welfare Association Flat No.102, Samba Shiva Buildings, Near Metro Shopping Mall Kukatpally, Hyderabad 500 072

Please note that the above case is filed against you for permanent injunction in respect of land Ac.4-24 G in Sy.No.135/1 2 and Ac.4-24 G in Sy.No.135 total Ac.9-08 situated at Edulanagulapally Village, Ramachandrapuram Mandal, Sangareddy District. The case is posted **to 20.02.2024** for your appearance. You are directed to appear **on 20.02.2024 at 10.30 AM** before the said court either in person or through Advocate. If you are failed to appear the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)
R.V.SUBBA RAO
ADVOCATE
No.F-132 1st Floor Downtown Mall Lakadikapool, Hyd-04 Counsel for plaintiff Ph:9246501145

IN THE COURT OF THE HON'BLE FAMILY COURT JUDGE: C.C.C:
AT: SECUNDERABAD
F.C.O.P.No: 649 OF 2019
Between:
Mrs.Maria Nancila ...Petitioner
AND
Mr.Ivan Dominic ...Respondent
Mr.Ivan Dominic. S/O.Mr.Leo Melwin, Aged about 45 years, Occ: Pvt., Employee, R/o.H.No:1-906/1/914, Plot No.88, J.S.Heavens, Street No.4, VMS Homes, MLR Colony, Dammaiguda, Medchal-Malkajgiri Dist.,

Please take notice that the above named petitioner has filed the petition against you for divorce. The Hon'ble Court posted the above case **on 22-01-2024 at 10:30 am** for your appearance either in person or through counsel, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT)
S.C.MURALI MOHAN RAO
ADVOCATE
Office at Flat No: 203. Firdous Kaveri Court, Above Canara Bank, Mettuguda, Secunderabad-17.
Cell: 9346950711.

IN THE COURT OF THE HON'BLE JFCM Spl Mobile. Judge AT SANGAREDDY
I.A.No. 183 of 2022
IN
O.S. No.303 of 2022
Between:-
Talari Kistaiah and others ...Plaintiffs/Petitioner
AND
D. Nirmala and others ...Respondents/Defendants
NOTICE
To
1. M/s Kohinoor Taj Gold LLP a Partnership Firm situated at 2nd floor Shangrilla Plaza Road No 2, Banjara Hills Hyderabad Reptd by its Managing Partner. D.Madhusudhan Reddy S/o Krishna Reddy Aged about 53 years, Occ: Business, R/o H No:2-8-56 Machabollaram Secunderabad, ...Respondents/Defendants No.5

Whereas, the Plaintiffs filed the Suit vide in O S No 303 of 2022 along with vide in I.A. No. 183 of 2022 against you and other Respondents/defendants on the file of Hon'ble Fjcm Spl Mobile Judge at Sangareddy for declaration of Title recovery of possession and to declare the sale deed doc no 918 of 1996dated 31-05-1996 and subsequent sale deeds if any in respect of suit schedule land as null and void and the same is now stands posted on 24-01-2024 for your appearance.

Hence, you are hereby informed to appear before the Hon'ble Prl.District Judge at Sangareddy on 24-01-2024 at 10.30 a.m., either in person or though counsel, failing which, the matter will be decided ex-parte as per law.

(By order of the Hon'ble Court)
(R.SRINIVAS &
K.SUBHASH CHANDRA)
Advocates, Sangareddy
Cell: 9490098721

IN THE COURT OF THE HON'BLE X th JUNIOR CIVIL JUDGE COURT, CITY CIVIL COURT
AT: HYDERABAD
O.S.No. 5926 OF 2023
BETWEEN:
1)Jarugumilli Mahalakshmi, A/a.75 Yrs,W/o Late Jarugumilli Raghu kumar, occ:House wife, R/o.H.No. 1-1-365/B/507, Siddam Setty Towers, Street No-06 Jawahar Nagar, Hyd-20.
2)Gayatri P Borker, A/a.48 Yrs, W/o Dr Jayachander Borker, D/o Late Jarugumilli Raghu Kumar Occ: House Wife,R/o.H.no F Block Flat 403, Satyanaryana Enclave, Madinaguda,Tirumalagiri, Hyd-49.
3)Jarugumilli Kausalya Bharadwaj, A/a.43 yrs, Occ: House Wife, W/o. Viswa Kumar Vedaraju,D/o.Late Jarugumilli Raghu kumar
4)Jarugumilli PushyamiBharadwaj, A/a.41 yrs, Occ: House Wife W/o. Sreekanth Burugula, D/o.Late Jarugumilli Raghu kumar
(Plaitiffs Nos.1, 3, 4 are Residents of same address mentioned in the cause title) ...Plaintiffs
AND
1) The Tahsildar, Musheerabad Mandal.
2) All Concerned ...Defendants
To,
All Concerned,

Please take notice that the above suit is filed by the Plaintiffs to declare them as the only legal heir of deceased Late J.Raghu Kumar S/o.J.Surya Narayana and the same is posted **to 08.02.2024** for appearance in the above said Court **at 10:30 a.m** if anyone wants to defend the said suit shall attend the court in person or through counsel. Take notice that in default of your appearance on the day before mentioned the suit will be heard and determined.

(BY ORDER OF THE COURT)
Counsel for Plaintiffs
MATURI SEETHA RAMAIAH
MUTHYAMPETA KIRAN
Advocates
Office: H.No.1-9-699 & 700, Flat No.102, Opp: Nallakunta PS, Adikmet Road, Vidya Nagar, Hyderabad,500044

IN THE COURT OF THE HON'BLE III ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT
AT: HYDERABAD
M.V.O.P. No. 1824 of 2022
Between:
Smt.Y.Aruna & 2 Others ...Petitioners
AND
Sri.Suresh Kumar Yadav & 2 Others. ...Respondents
To,
M/s.Sunscape Paving Systems, Rep. by its Prop. S.Anuradha, R/o. H.No.4-18/2E, behind Nuzuvidu Seeds, Dhoolapally Road, Kompally, Hyderabad.

NOTICE

Please take notice that the Petitioner filed above case against Respondent No.2 and claimed compensation of **Rs.15,00,000/-** (Rupees Fifteen Lakhs only). The above case stands posted **to 29-02-2024** for your appearance. So you are hereby directed to appear in the above case **on 29-02-2024 at about 10-30 a.m.** either in person or through an Advocate, failing which you will be set exparte.

(BY ORDER OF THE COURT).
P.Ramesh
Advocate
R/o. #3-4-244/1, Flat No.302, III Floor, Himasai Kailash Apts., Kachiguda, Hyderabad-27.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT
AT: L.B.NAGAR
O.S.No. 1 of 2024
Between:
Smt.Shakuntala Bhutada & others ...Plaintiffs
And
1.The Tahsildar, Rajendranagar Revenue Mandal, Ranga Reddy District,
2.All Concerned. .....Defendants
To:
2.All Concerned

NOTICE

Please take notice that the plaintiffs have filed the above suit for declaration to declare the plaintiffs as the legal heirs of late Sri B.Jay. Prakash Bhutada in respect of the suit schedule property before the Hon'ble Principal Senior Civil Judge, Ranga Reddy District At L.B Nagar. The matter is posted **to 19-02-2024 at 10.30 A.M.** for your appearance either in person or through counsel, failing which the matter will be decided as per law.

SCHEDULE PROPERTY

All that part and parcel of 1/4th share of land out of 2275 square yards (i.e., 568.75 square yards) bearing Plot No.43/A, covered by survey number 48, situated at Kattedan Village under Kattedan Grampanchayat, Rajendranagar Revenue Mandal, Ranga Reddy District and bounded by:- **North:** Road.1; **South:** Plot No.45, **East:** Plot No.43/B; **West:** Road No.12.

(BY ORDER OF THE COURT)
Sd/-
K. Ashok Reddy,
Advocate
Flat.No.103 at 3-4-543 & 544, Lakshmi Nilayam, Narayanaguda, Hyd-500027,Cell: 9440623917

IN THE COURT OF THE HON'BLE IX ADDL. DISTRICT AND SESSIONS JUDGE RANGA REDDY DISTRICT
AT: L.B.NAGAR
I.A.NO 339 OF 2022
IN
O.S.NO. 1204 OF 2022
Between:
Munavath Bujji & others ...PETITIONERS/PLAINTIFFS
AND
Rathlavath Heerya & others ...RESPONDENTS DEFENDANTS
To
1.Sri B.Aga Reddy S/o Dr.B.Gopal Reddy, A/a.79 yrs, Occ: Advocate,
2.B.Bhaskar Reddy S/o.Dr.B.Gopal Reddy. A/a.69 yrs, Occ: Business, Both are R/o.H.No.6-1-114/1, Padma Rao Nagar, Secunderabad ...Respondent Nos.4 & 5 /Defendant Noss.4 & 5

NOTICE

That the above named Petitioners /Plaintiffs filed the above suit for Partition, Separate Possession and for declaration to declare the registered documents as null and void and not binding on the Petitioners/ Plaintiffs in respect of suit schedule property against you and others, along with the above suit the Petitioners/Plaintiffs filed the above I.A.No.339/2022 seeking Interim Injunction restraining you and others from alienating the suit schedule property pending disposal of main suit before the Hon'ble IX Addl. District and Sessions Judge, Ranga Reddy District at L.B.Nagar and the above I.A. and suit posted **on 08-02-2024** for your appearance. Therefore, you are hereby directed to appear before the Hon'ble IX Addl. District and Sessions Judge, Ranga Reddy District at L.B. Nagar **on 08-02-2024 at 10:30 A.M.** either in person or through an Advocate, failing which the matter will be decided as per Law in your absence.

(BY ORDER OF THE COURT)
(L.SRINIVAS)
Advocate
Maheshwaram, Ranga Reddy Dist PH.9912711501 Counsel for the Plaintiffs

నవతెలంగాణ
12
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
గురువారం | జనవరి 18, 2024 | www.navatelangana.com

కమిషనర్‌ను కలిసిన నాగమణి యాదగిరి



నవతెలంగాణ-కూకట్‌పల్లి/కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన, అభిలాష అభినవ్‌ను శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివేకానంద నగర్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ బాషిపాక నాగమణి యాదగిరి కలిసి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాన్ వెంకటేష్, గ్యారె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జోనల్ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నూతనంగా వచ్చిన జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్‌ను బుధవారం అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పూలమొక్కను అందచేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ..అల్వాల్ డివిజన్ పరిధిలో నెలకొన్న బాక్స్ డ్రయినేజీ, పార్కుల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. చిన్న రాయుని చెరువు, కొత్త చెరువులలో కలుషిత జలాల శుద్ధి తదితర సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్ గౌడ్, వీఎస్ రాజు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో కార్పొరేటర్ సమావేశం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి డివిజన్‌లో పారిశుద్ధ్య సమస్యలపె అధికారులతో, స్థానిక కార్పొరేటర్ వి. శ్రవణ్ కుమార్ సమావేశం నిర్వహించారు. ప్రజల నుంచి ఫిర్యాదు రాకుండా చూసుకోవాలని స్థానిక కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్ కోరారు. బుధవారం ఆయన, డివిజన్‌కి సంబంధించిన శానిటేషన్ సమస్యల పైన జీహెచ్ఎంసీ శానిటైజేషన్ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మల్కాజిగిరి 140 డివిజన్‌ను శా నిటైజేషన్‌లో మోడల్ వార్డుగా తీర్చిదిద్దడం కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కార్పొరేటర్ అధికారులను కోరారు. జీవీపీ (గార్బేజ్ వల్లరబుల్ పాయింట్స్) గుర్తించి శానిటేషన్ వాహనాల ద్వారా చెత్తను తీసుకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రజల సహకారం అవసరమని, దీనిలో వారిని భాగ స్వాములు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాలిడ్ వేస్ట్ వేస్ట్ మేనేజ్మెంట్ డి.సి ఉమా ప్రకాష్ ఫోన్ ద్వారా సమావేశంలో సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ డిఈ.మాధవి, శ్రీనివాస్, నాగరాజ్, దాస్, శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఎఫ్ఐలు సంతోషి, బాలమణి, ఉర్మిళ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య

- బీఆర్ఎస్ కార్యకర్త ఈ దారుణానికి పాల్పడడం విచారకరం
- ఓయూ జేఏసీ నేత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దరువు అంజన్న



నవతెలంగాణ-కూకట్‌పల్లి

తెలంగాణ తొలి దశ ఉద్యమ నేత, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య అని, యూనివర్సిటీ జేఏసీ నేత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, దరువు అంజన్న అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్త ఈ దారుణానికి ఒడిగట్ట డం మరీ విడ్డూరంగా ఉందని అంజన్న పేర్కొన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ వద్ద ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని మంగళవారం గోవింద్ అనే వ్యక్తి ధ్వంసం చేశాడు. విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు, బుధవారం జేఏసీ నేతలతో కలిసి, దరువు అంజన్న సంఘటన స్థలానికి చేరుకొని, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత గా పిలవబడే ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా కొనసాగుతున్న గోవింద్ కన్నంరెడ్డి అనే వ్యక్తి మద్యం మత్తులో బండరాయితో విగ్రహాన్ని ధ్వంసం చేయగా, ఈ సంఘటనకు సంబంధించి స్థానిక కార్పొరేటర్, బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై బురద జల్లడం ఎంతవరకు సమంజస మన్నారు. స్థానికంగా ప్రొఫెసర్ జయశంకర్ నూతన విగ్రహాన్ని వారం రోజుల్లో ఏర్పాటు చేసి ఆవిష్కరిస్తామ ని, ఈ సందర్భంగా దరువు అంజన్న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఆర్కే దయాసాగర్, సిహెచ్ సంజీవరావు, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మారెళ్ళ శ్రీనివాస్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పట్వారి శేషు, వెంకటేష్, నారాయణ, రఫీక్, గూడ కిష్టారెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డబ్బాను తిరిగి ఏర్పాటు చేయాలి



- బండి రమేష్‌కు వినతి పత్రం అందించిన అశోక్ చారి

నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో గల చాపల మార్కెట్ సమీపంలో స్థానికుడు అశోక్ చారి జీవనోపాధి నిమిత్తం కార్పెంటర్ పనికోసం ఏర్పాటు చేసుకున్న డబ్బాను కొందరు వ్యక్తులు అక్రమంగా తొలగించడాన్ని ఆయన ఖండించారు. ఈ విషయమై బుధవారం కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్‌ను ఆయన కలిసి, ఫతేనగర్ డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ నాయకుల ఆగడాలకు అంతులేకుండా పోతుందన్నారు. జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న డబ్బాను అక్రమంగా తొలగించారని తెలిపారు. ఈ మేరకు తన కుటుంబ ఉపాధి నిమితం కోల్పోయిం దన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి డబ్బా ఏర్పాటు చేసుకునేందుకు సహకరించాలని ఆయనకు వినతి పత్రం బండి రమేస్‌కు అందించారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత త్వరలో జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని బండి రమేష్ హామీ ఇచ్చారు.

అజ్మీర్ దర్గాకు చాదర్‌ను సమర్పించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

బుధవారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 129 బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, సీపీడబ్ల్యూఏ (CPWA) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ హుస్సేన్ అధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ముస్లిం సోదరులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే ఘన విజయం సాధించినందుకు అజ్మీర్ దర్గాలో మొక్కులు చెల్లించేందుకు ఎమ్మెల్యే చాధర్‌ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అబ్దుల్ ఖాదీర్, సయ్యద్ రషీద్, అమీర్ ఖాన్, మొహమ్మద్ యూసుఫ్, ఎండీ.సిద్దిక్, హజ్రత్ అలీ, ఫెరోజ్, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్లు, హెచ్ఎండీఏ అధికారులతో సమావేశం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఓఆర్ఆర్ నిర్మాణానికి మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లాలో కీసర, ఘట్‌కేసర్, మేడ్చల్, శామీర్‌పేట, దుండిగల్, గండిమైసమ్మ మండలాల్లో భూసేకరణ జరిగిన విషయమై, జిల్లా కలెక్టర్ గౌతమ్ సంబంధిత తహసీల్దారులు, హెచ్ఎండీఏ అధజకారులతో సమావేశం నిర్వహించారు. ఓఆర్ఆర్‌కి సేకరించిన భూమి అంతా ధరణి నమోదు అయ్యిందా..? లేదా..? అని పరిశీలించి, హెచ్ఎండీఏ సేకరించిన భూమి ఆ వార్డు వారీగా పరిశీలించి, ఏమైనా భూమి ఇంకా నమోదు కాకపోతే, కోర్టులో అవార్డు కంపెన్సషన్ అమౌంట్ డిపాజిట్ చేయకపోతే, ఆ వివరాలను సమర్పించి, ధరణిలో నమోదుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పల్లె దవాఖానకు సుస్తీ

- కుత్బుల్లాపూర్‌లో శిథిలావస్థలో ఉన్న భవన కేంద్రంలో సిబ్బంది,రోగులు పాట్లు
- ఎప్పుడు ఏమౌతుందోనని ఆందోళన
- పట్టించుకోని పాలకులు,అధికారులు



శిథిలావస్థలో ఉన్న భవనం చూపిస్తున్న సిబ్బంది....

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అధికారుల పర్యవేక్షణ లోపం, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం గిరినగర్ ప్రజల పాలిట శాపంగా మారింది. దీంతో పల్లె దవాఖానకు సుస్తీ.. అయ్యింది. ప్రభుత్వాలు మారిన వారి పనితీరులో ఎటువంటి మార్పు రావడంలేదు... వివరాల్లోకి వెళ్లితే... కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని, గిరినగర్ ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న ఓ పురాతన భవనంలో సంబంధిత అధికారులు పల్లె దవఖాన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆ భవనం పై రేకులు పూర్తిగా పగుళు రావడంతో వర్షాకాలంలో వర్షపునీరు ధారలుగా కురుస్తుంటాయి. దీంతోపాటు క్రింద ఫ్లోరింగ్ సరిగా లేకపోవడంతో గుంతలుగా ఏర్పడి ఎలుకలు, సుందెలుకలు, కప్పలు, జిర్రపురుగులు, సంచరిస్తూ రంధ్రాల మాయంగా చేశాయని పల్లె దవాఖాన సిబ్బంది, రోగులు నవతెలంగాణతో వాపోయారు. దీంతో దవాఖానకు వచ్చే రోగులు పడరాని పాట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు పల్లె దావఖాన వెనుక భాగంలో ఖాళీ ప్రదేశముండడంతో చెట్ల పొదల్లో నుండి పాములు, తేళ్లు, జెర్లు, వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై అధికారుల దృష్టికి, ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లిన కూడా చూద్దాం..చేద్దాం అంటూ దాటవేస్తున్నా రని తెలిపారు. పల్లె దవాఖానాలో అరకొరవసతులతో కాలం వెళ్లి తీయాల్సి వస్తుందని సిబ్బంది తెలిపారు. ప్రజారోగ్యాల పట్ల అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎంత చిత్తశుద్ధి ఉందో తేటతెల్లమవుతుందన్నారు. ప్రజారోగ్యాల పట్ల ఇంత నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారని స్థానిక బస్తీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పల్లె దవఖానలో బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులు కూర్చోవడానికి కుర్చీలు ఇతరత్రా వసతులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మందు గోళీలు పెట్టుకోడానికి ర్యాక్స్, కూడా లేక బాక్సుల్లో పెట్టి రోగులకు ఇవ్వాల్సి వస్తుంది. కొన్ని సందర్భాలలో ఎక్కువ సంఖ్యలో రోగులు వచ్చి ఆరుబయటే ఎండలో నిరీక్షిస్తున్న పరిస్థితి ఏర్పడుతుందని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు పల్లె దవాఖాన కేంద్రాన్ని పునరుద్దరణ చేపట్టాలని వసతుల కల్పనకు కృషి చేయాలని స్థానిక బస్తీ వాసులు, రోగులు కోరుతున్నారు.



ఎక్కువ సంఖ్యలో రోగులు వచ్చి ఆరుబయటే ఎండలో నిరీక్షిస్తున్న పరిస్థితి ఏర్పడుతుంది...

బస్తీ దవాఖాన ఏర్పాటు చేయాలి



ఏఎన్ఎం, వైద్యురాలు సత్యజ్యోతి

ఈ ప్రాంతంలో అత్యధికంగా జనాభా ఉండటం వల్ల పల్లె దవాఖాన సరిపోదం లేదు. బస్తీ దవాఖాన ఏర్పాటు చేసి అందులో వసతులు కల్పిస్తే బాగుంటుందని ఏఎన్ఎం, వైద్యురాలు సత్యజ్యోతి అన్నారు. భవనం చాలా చిన్నగా ఉండడంతో పల్లె దవఖానకు వచ్చే వారితోపాటు తమకు చాలా ఇబ్బంది కరంగా ఉందన్నారు. కొంతమంది రోగులకు, చిన్నారులకు ఆరుబయటే వైద్య సేవలు అందించాల్సి వస్తుంది. బస్తీ దవాఖాన లేకపోవడంతో మహిళలు, వృద్దులు, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు ఇబ్బందులు పడుతున్నారు. వివిధ ప్రాంతాలకు వెళ్లి బస్తీ దవాఖానాల్లో వైద్య సేవలు పొందుతున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి వసతులు కల్పించాలి. గిరినగర్ ప్రాంతంలో బస్తీ దవాఖానతోపాటు కమిటీ హాల్ ఏర్పాటు చేయాలని తమతో పాటు ఇక్కడి ప్రాంతవాసులు కోరారు.

పల్లె దవాఖాన కేంద్రానికి రావాలంటే భయమేస్తుంది



బాలింత రేష్మ

తమ పిల్లల ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా వారానికి రెండు, మూడుసార్లు పల్లె దవఖాన కేంద్రానికి రావాలి. కానీ వసతులు సరిగా లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడాల్సిన వస్తుంది. విష పురుగులు తిరగడంతో పల్లె దవాఖాన కేంద్రానికి రావాలంటే భయ మేస్తుంది. పేద ప్రజల ఆరోగ్యాలంటే ఇంత నిర్లక్ష్యమా.. మేం పడే బాధ వారు పడితే తెలుస్తుందన్నారు.

ఎమ్మెల్యేను సత్కరించిన పాస్టర్లు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ 130 డివిజన్ షాపూర్ నగర్ రైతు బజార్ వద్ద గల బేతేలు ప్రార్థన మందిరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు పాస్టర్లు హ్యాట్రిక్ విజయం సాధించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తన వెంటే ఉంటూ తన గెలుపుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మెన్ మన్నె రాజు, పాక్స్ డైరెక్టర్ పరిశె శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు గుబ్బాల లక్ష్మీనారాయణ, సిద్ధిక్ క్యుసీసీఏ చైర్మెన్ చౌరి, అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అబ్రహం, పాస్టర్ ప్రభాకర్ రెడ్డిలతో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన బండి రమేష్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌గా నూతనంగా భాద్యతలు స్వీకరించిన అభిలాష అభినవ్ ఐ.ఎ.ఎస్ ను కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు షేరి సతీష్ రెడ్డి, జోనల్ కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేచేయారు. ఈ సందర్భంగా బండి రమేష్ కూకట్‌పల్లి నియోజకవర్గం లోని పలు సమస్యలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో
'సీబీఆర్ఎం మాక్ డ్రిల్ ఎక్సరసైజ్'



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సమక్షంలో కలెక్టరేట్‌లో టెన్త్ బెటాలియన్ డిసార్డర్ రెస్పాన్స్ ఫోర్స్ అధ్వర్యంలో ' సీబీఆర్ఎం మాక్ డ్రిల్ ఎక్సరసైజ్' కార్యక్రమం నిర్వహించారు. అడిషినల్ ఎస్పీ ఎన్‌సీ సింగ్, ఇన్‌స్పెక్టర్ గౌతం కుమార్ వారి బృందం కలిసి బ్లాస్ట్, కెమికల్ లీకేజీ జరిగినప్పుడు ఏవిధంగా తమను తాము కాపాడుకోవాలనే అంశంపై మాల్ డ్రిల్ నిర్వహించి అధికారులు, కలెక్టరేట్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ హరిప్రియ, మెడికల్ సిబ్బంది, జిల్లా, మున్సిపల్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా జెండర్ స్పెషలిస్ట్ వాసవి అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మహిళా శిశుసంక్షేమశాఖ అధికారి ఎం.కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు రథంశాలలో భేటీ బచావో.. భేటీ పడావో.. పై మహిళా సాధికారతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మహిళలు వారు అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి స్వతహాగా నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదగాలన్నారు. మహిళలపై జరిగే హింసల పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇండ్లల్లో జరిగే హింసలు, బయట ఎదురయ్యే హింసలు, లైగింక వేధింపులు, పని ప్రదేశాల్లో మహిళలు ఎదుర్కొంటున్న లైంగిక, శారీరక, మానసిక, ఆర్థికపరమైన వేధింపులకు లోనైనప్పుడు వారు ఆందోళన చెందకుండా ధైర్యంగా ముందుకు వచ్చి వారి సమస్యను చెప్పుకుని పరిష్కరించుకునేలా ప్రతి మహిళా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళలు వారి సమస్యలను చెప్పుకోవడానికి మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181 ఉందని వివరించారు. ఈ సమావేశంలో సుకన్య సమృద్ధి యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ముద్ర లోన్స్, స్టాండప్ ఇండియా స్కీం, గృహహింస చట్టం, పోక్సో చట్టం, హెల్ప్ లైన్ నెంబర్స్ 1098, 14567పై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జెండర్ స్పెషలిస్ట్ వాసవి, శ్రావణి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన ప్రజలు



నవతెలంగాణ-దుండిగల్

ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు బుధవారం శంభీపూర్ కార్యాలయంలో కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా ఈనెల 18వ తేదీన జరుగనున్న ఇబ్రహీంపట్నం రవాణా శాఖ కార్యాలయ ప్రారంభోత్సవానికి రావాలని ఏఎంవీఐ కిషోర్ ఎమ్మెల్సీకి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజు సందర్బంగా శంభీపూర్ రాజును కలిసిన నాగరాజు యాదవ్

దుండిగల్: మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ నాగరాజు యాదవ్, ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును పుట్టినరోజు సందర్భంగా బుధవారం శంభీపూర్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-దుండిగల్

బౌరంపేట్ 11 కె.వి విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు బౌరంపేట విలేజ్, వజ్రా విల్లాస్, ల్యాండ్ మార్క్ సెకండ్ ఫేస్, ప్రణీత్ బ్లూమ్స్, డీజే హెూమ్స్, కీర్తి హెూమ్స్, సుకృతి హెూమ్స్, అక్షయ డెవలపర్స్, ప్రణీత్ ,ప్రణవ్ విల్లాస్ తదితర ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని బౌరంపేట్ విద్యుత్ శాఖ ఏఈ బి.సాయి కిరణ్ తెలిపారు.

భోజనానికి ముందు మాత్రమే కాదు... వణికించే చలిలో... వీలున్నప్పుడల్లా వేడివేడిగా సూప్ తాగితే కలిగే హాయి అంతా ఇంతా కాదు. అలాగని కాసిని నీళ్లు రెండు కూరగాయ ముక్కలు వేసి మొక్కుబడిగా కాకుండా.. పోషకాలను అందించే వివిధ రకాల సూప్‌లను తయారు చేసుకోవచ్చు. తయారీలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే రుచితో పాటు ఆరోగ్యమూ సొంతమవుతుంది.

వణికించే చలిలో వేడి వేడి సూప్స్



గుమ్మడి, వాము సూప్

కావాల్సిన పదార్థాలు : గుమ్మడి ముక్కలు - అరకేజీ, ఆలివ్‌నూనె - రెండు చెంచాలు, ఉల్లిపాయ - ఒకటి, వెల్లుల్లి రెబ్బ - ఒకటి, వాము - పావుకప్పు (దొరికితే వాము ఆకులు కూడా చేసుకోవచ్చు), కూరగాయలు ఉడికించిన నీళ్లు - మూడున్నర కప్పులు, వెన్న తీసిన పాలు - ముప్పావు కప్పు, బేసిల్ పెస్టో - రెండు చెంచాలు, ఉప్పు, మిరియాల పొడి - రుచికి తగినంత

తయారు చేసే విధానం : గిన్నెలో ఆలివ్‌నూనెను వేడిచేసి గుమ్మడి ముక్కల్ని వేయించాలి. పదిహేను నిమిషాలయ్యాక ఉల్లిపాయ, వెల్లుల్లి ముక్కలు వేసి మరో రెండు నిమిషాలు వేలయించాలి. ఇందులో వాము వేసి కూరగాయలు ఉడికించిన నీళ్లు కూడా పోసి మూతపెట్టేయాలి. పదిహేను నిమిషాలకు కూరముక్కలు మెత్తగా అవుతాయి. ఆ తర్వాత మిక్సీలో వేసి ప్యూరీలా చేసి వెన్న తీసిన పాలు కలిపి మరోసారి వేడిచేయాలి. రెండు మూడు నిమిషాల య్యాక బేసిల్ పెస్టో వేసి దింపేసేయాలి. పసందైన సూప్ సిద్ధం.

యాపిల్ గుమ్మడి సూప్

కావాల్సిన పదార్థాలు : తరిగిన యాపిల్ ముక్కలు - రెండు కప్పులు, ఉల్లిపాయ ముక్కలు - అరకప్పు, ఆలీవ్‌నూనె- రెండు చెంచాలు, మైదా పిండి - చెంచా, కూరగాయలు ఉడికించిన నీళ్లు - నాలుగు కప్పులు, కొద్దిగా ఉడికించిన గుమ్మడి ముక్కలు - మూడు కప్పులు, చెక్కెర - రెండు చెంచాలు, అల్లం, ఉరికాయలతో చేసిన పొడి - అరచెంచా, యాపిల్ రసం - కప్పు, ఉప్పు, మిరియాల పొడి- రుచికి తగినంత

తయారు చేసే విధానం : వెడల్పాటి కడాయిలో ఆలివ్‌నూనె వేడి చేసి యాపిల్, ఉల్లిపాయ ముక్కల్ని వేయించాలి. ఆ తర్వాత మైదాపిండి వేసి కూరగాయలు ఉడికించిన నీళ్ల కలపాలి. పది నిమిషాలకు ఇది చిక్కని మిశ్రమంలా తయారవుతుంది. ఇందులో గుమ్మడిముక్కలు, చెక్కెర, మసాలా పొడి వేసి మంట తగ్గించి కనీసం ఇరవై ఐదు నిమిషాలు మరగనిచ్చి దింపేయాలి. ఇదంతా చల్లారాక మిక్సీలో వేసి మెత్తని గుజ్జులా చేసుకోవాలి. దీన్ని మళ్లీ ఐదు నుంచి పది నిమిషాలు వేడి చేసి తగినంత ఉప్పు, మిరియాల పొడి, యాపిల్ రసంను వేసి తర్వాత కప్పుల్లోకి సర్వ్ చేసుకోవచ్చు. ఇష్టపడే వారు ఫ్రిజ్‌లో పెట్టుకుని చల్లగా కూడా తీసుకోవచ్చు.



చికెన్ బ్రౌన్ రైస్ సూప్

కావాల్సిన పదార్థాలు : ఉప్పు కలపని రిబెన్ స్టాక్ - ఎనిమిది కప్పులు, ఉల్లిపాయ - ఒకటి, క్యారెట్లు - మూడు, కొత్తిమీర- రెండు కట్టలు, నీళ్లు- రెండు కప్పులు, బ్రౌన్ రైస్ - రెండు కప్పులు, చికెన్ ముక్కలు - పావుకప్పు, బిర్యానీ ఆకు - ఒకటి, పాలకూర - కట్ట, ఉప్పు, మిరియాలపొడి -రుచికి తగినంత

తయారు చేసే విధానం : కాస్త మందపాటి గిన్నెలో అరకప్పు చికెన్ సాక్‌ను మరిగించాలి. అందులో ఉల్లిపాయ, క్యారెట్ ముక్కలు, కొత్తిమీర వేసి మధ్య మధ్యలో కలుపుతూ కనీసం ఎనిమిది నిమిషాలు మరిగించాలి. ఇప్పుడు మిగిలిన చికెన్ స్టాక్, నీళ్లు, బియ్యం, చికెన్ ముక్కలు, బిర్యానీ ఆకు ఒకదాని తర్వాత ఒకటి వేసేయాలి. మంట తగ్గించి కనీసం అరగంట దాకా మరిగించాలి. అన్నం చికెన్ ముక్కలు ఉడికాక బిర్యానీ ఆకు తీసేసి పాలకూర తరుగు వేయాలి. ఐదు నిమిషాలయ్యాక రుచికి సరిపడా ఉప్పు, మిరియాలపొడి కలిపి కప్పుల్లోకి తీసుకుంటే సరిపోతుంది.



గార్డెన్ బేసిల్ సూప్

కావాల్సిన పదార్థాలు : టమాట ముక్కలు - రెండు కప్పులు, కీరదోస - మూడు, ఉల్లిపాయ, క్యాపుకం ఒక్కోటి చొప్పున, కొత్తిమీర తరుగు- పావుకప్పు, క్యారెట్లు - నాలుగు, బేసిల్ పెస్టో - పావుకప్పు (ఇది బజార్లో దొరుకుతుంది) లేదంటే కొత్తిమీర పేస్టు కూడా ఉపయోగించుకోవచ్చు) పాలకూర - కట్ట, ఆలివూనె- రెండు చెంచాలు, కూరగాయలు ఉడికించిన నీళ్లు - అరకప్పు, ఉప్పు-తగినంత, మిరియాల పొడి- రుచికి సరిపడా, టమాట పేస్టు - నాలుగు చెంచాలు




తయారు చేసే విధానం : గిన్నెలో ఆవనూనెను వేడి చేయాలి. అందులో ఉల్లిపాయ, క్యాప్సికం, క్యారెట్ ముక్కలు, కొత్తిమీర తరుగును వేసి వేయించాలి. అవి కాస్త మగ్గాక కీరదోస ముక్కలు, పాలకూర ఆకులు చేర్చాలి. పాలకూర ఆకులు కొద్దిగా మెత్తగా అయ్యాక టమాట ముక్కలు, టమాట పేస్టు, పెస్టో సూప్‌ను కూరగాయలు ఉడికించిన నీళ్ళను ఒకదాని తర్వాత ఒకటి వేసుకోవాలి. మంట తగ్గించి మధ్యమధ్యలో కలుపుతూ ఉంటే కాసేపటికి కూరముక్కలు మెత్తగా ఉడుకుతాయి. అప్పుడు ఉప్పు, మిరియాల పొడి వేసి మరో పదిహేను నిమిషాలు మరిగించాలి. చివరగా బేసిల్ పెస్టో వేసి మరో ఐదు నిమిషాలు ఉంచి దింపేస్తే సరి.

కీర, బ్రకోలీ సూప్

కావాల్సిన పదార్థాలు : ఆలివ్‌నూనె - రెండు చెంచాలు, ఉల్లిపాయ - సగం, కీరదోస - ఐదు, బ్రకోలీ పువ్వులు - అరకప్పు (దీనికి బదులు క్యాలీఫ్లవర్ కూడా వాడొచ్చు), ఉప్పు కలపని చికెన్ స్టాక్ - కప్పు, డ్ర - క్రీం - ముప్పావు కప్పు, ఉప్పు మిరియాల పొడి - రుచికి తగినంత

తయారు చేసే విధానం : మందపాటి కడాయిలో ఒకటి ముప్పావు చెంచా ఆలివ్‌నూనెను వేడిచేసి ఉల్లిపాయ, కీరదోస, బ్రకోలి ముక్కల్ని వేసి వేయించాలి. పదినిమిషాలయ్యాక చికెన్ స్టాక్‌ని కలపాలి. మంట తగ్గించి మధ్యమధ్య కలుపుతూ ఉంటే మరో పది నిమిషాలకు కూరముక్కలు ఉడుకుతాయి. అప్పుడు పొయ్యి కట్టేసి ఈ మిశ్రమాన్ని మిక్సీ జార్‌లో వేసి మెత్తగా చేసుకోవాలి. ఇందులో గిలక్కొట్టిన క్రీం, తగినంత ఉప్పు, మిరియాలపొడి వేయాలి. ఈ సూప్‌ను మరో ఐదు నిమిషాల పాటు వేడిచేసి మిగిలిన ఆలివ్‌నూనెను వేస్తే సరిపోతుంది.



ఆరోగ్యంపై దృష్టి అవసరం..



మహిళలు కుటుంబంలోని అందరి కోసం అన్ని పనులు చేస్తుం టారు. కానీ వారి కోసం వారికి సమయం ఉండదు. అంద రికీ అన్ని అందిస్తూ, వారి గురించి వారు పట్టించుకోవాలనే విషయాన్ని విస్మరిస్తారు. ఎప్పుడూ తమకంటూ ప్రాధాన్యత నిచ్చుకోరు. భర్త, పిల్లలు, బంధువులు, స్నేహితులు, ఉద్యోగం, లెక్కలేనన్ని ప్రాధాన్యతలు, బాధ్యతలు వారు మోస్తుంటారు. ఈ బాధ్యతలతో పాటు మహిళ తన గురించి తాను పట్టించుకోవాలి. ఇలా చేయకపోవడం వల్ల ఏర్పడే సమస్య వారు అందరితో కలిసి బయటకు వెళ్లినప్పుడు, స్నేహితులతో పార్టీలకు వెళ్లేపుడు, మేకప్ వేసుకునేపుడు తెలుస్తుంది వారు ఎంత పెద్ద వారిలా కనిపిస్తున్నామో అని. అన్ని బంధాల మధ్య తమకంటూ సమయం కేటాయించుకోని వారికి సాధారణం కంటే కొంత వయసు ఎక్కువగానే కనిపిస్తుంటుంది. చర్మం ముడతలు పడి పోతుంటుంది. దీని వల్ల పైబడిన వయసును తగ్గించుకోవడానికి కాస్త మేకప్ ఎక్కువగానే వేసుకోవాల్సి వస్తుంది. అయినప్పటికీ చర్మంపై ఉండే ముడతలు ఆ మేకప్ వల్ల పూర్తిగా తొలగిపోతాయా..? ఎక్కువ కాలం యవ్వనంగా ఉంచగలుగుతుందా..? అంటే సందేహమే.. అందుకే మహిళలు కొన్ని జాగ్రత్తలు పాటించాలి.

వయసు ప్రస్తావనకు మోహమాటం..

ఈ రోజుల్లో ఎప్పటికప్పుడు ఫ్యాషన్లు మారుతున్నాయి. అందంగా ఉండాలని ప్రతి ఒక్కరూ అనుకుంటారు. కానీ మహిళలు తమ శరీరం అందుకు తగినట్టు ఉందా లేదా అని చూసుకోవాలి. అందుకోసం చిన్న చిన్న జాగ్రత్తలు పాటించాలి. ఆహారం, వ్యాయామం వంటి వాటికి కొంత సమయం కేటాయించాలి. వీటితో పాటు సరిపోనూ నీటిని తీసుకుంటుండాలి. సాధారణంగా మనం చూస్తూనే ఉంటాం.. మహిళలు ఎన్ని విషయాల గురించి ఇతరులతో మాట్లాడుకున్నా, వయసు గురించి మాత్రం మాట్లాడడానికి ఇష్టపడరు. చాలా మంది తక్కువ వయసు ఉన్నా వయసు పైబడిన వారిలా కనిపిస్తారు. దానిని శరీర తత్వంపై నిందలేస్తుంటారు. ఇది అందరూ చేస్తుండకపోవచ్చు. కానీ ఎలా ఉన్నాం అనే విషయాన్ని మనం శరీరంలోని రోగ నిరోధక శక్తి నిర్ణయిస్తుంది. సరైన ఆహారం తీసుకుని, వ్యాయామం చేస్తుంటే మేకప్ ఎక్కువ వేసుకోవాల్సిన అవసరం ఉండదు. ఈ పద్ధతులు పాటిస్తే యవ్వనంగా ఉండొచ్చు.

వ్యాయామాలతో మేలు..

మీరు ఇష్టపడే యోగ, పిలేట్స్, బీట్ పంప్, కిక్-బాక్సింగ్, మార్షల్ ఆర్ట్స్, ఇతర ఫిట్నెస్‌కు ఉపయోగపడే దేన్నైనా ప్రయత్నించొచ్చు. వ్యాయామం మీలోని రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలోని రక్త ప్రసరణను సరిగా ఉంచుతుంది. మీ శరీరాన్ని సమస్థితిలో ఉంచడానికి సహాయపడుతుంది. డాన్స్ చేయడం వల్ల కూడా శరీరం ఫిట్‌గా ఉంటుంది. ఎందువల్లంటే, డాన్స్ చేస్తుంటే శరీరంలో ఎసిటోసిన్, సెరోటోనిన్ అనే హ్యాపీ హార్మోన్స్ ఉత్పత్తి అవుతాయి. దీని వల్ల మనసు ఆనందంగా ఉంటుంది. శరీరమూ ఉత్తేజంగా ఉంటుంది. రోజువారీ చేసే వర్కవుట్‌ల కంటే డాన్స్ మనసుకు ఎక్కువ ఉత్తేజాన్నిస్తుంది. ఇందుకు తగినట్టే రోజురోజుకు కొత్త కొత్త డాన్స్ స్టెప్స్ వస్తున్నాయి. ఎప్పుడూ ఏదోకటి కొత్తగా నేర్చుకుంటుండడం వల్ల ఒత్తిడి, ఆందోళనలు దూరమవుతాయి. ఫలితంగా ముడతలు తక్కువగా వస్తాయి. వీటితో పాటు ఎక్కువ నీటిని తాగాలి. రోజుకు కనీసం 1-2 లీటర్ల నీటిని తప్పనిసరి తీసుకోవాలి. వీటిని క్రమంగా పెంచుకుంటూ వెళ్ళాలి. తాజా కూరగాయలతో పాటు పండ్లు తీసుకుంటుండాలి. వీటి వల్ల శరీరం నుంచి వ్యర్థాలు తొలగిపోతాయి. ఫలితంగా చర్మం కాంతులీనుతుంది. వీటితో పాటు ఉద్యోగం చేసే చోట, పిల్లలతో, బంధువుల వద్ద ఎక్కడ సంతోషంగా ఉంటామో ఆ ప్రదేశంలో ఎక్కువ సమయం కేటాయించుకోవాలి. సంతోషంగా ఉంటే శరీరం కాంతులీనుతుంది.

వంద రోజులు కాలేదని ఆగుతున్నాం..

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. ఐదేండ్లకే ప్రజా వ్యతిరేకతను ఎక్కువగా మూటగట్టుకుని ఇంటికి పోయిన ప్రభుత్వాలు కాంగ్రెస్‌వే ఎక్కువని గుర్తుచేశారు. రాష్ట్ర బడ్జెట్ 2.90 లక్షల కోట్లు అయితే కాంగ్రెస్ ఆ బడ్జెట్‌కు మించి హామీలిచ్చిందని విమర్శించారు. కర్ణాటకలో ఐదు గ్యారంటీల అమలుకు డబ్బులు లేవని కర్ణాటక ఆర్థిక సలహాదారు బసవరాజ్ రాయరెడ్డి చెప్పారని గుర్తుచేశారు. సంప్రదాయ రాజకీయ పద్ధతులకు కేసీఆర్ దూరంగా ఉండటం కొంత నష్టం చేసిందన్న భావన కార్యకర్తల్లో ఉందన్నారు.

పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తేనే తెలంగాణ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. విభజన సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదనీ, ఈ కీలక సమయంలో బీఆర్ఎస్ ఎంపీలు ఢిల్లీలో లేకపోతే తెలంగాణకు నష్టమన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఓ గుణపాఠంగా పార్లమెంటులో సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేమని కేంద్రం చేతులెత్తేసిందని తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో 111వ హామీ కింద పాలమూరుకు జాతీయ హోదా తెస్తామని చెప్పిందని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచేది పోయి కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో ప్రతి రోజూ బీజేపీ నాయకుల మెడలకు దండలు వేస్తున్నారని విమర్శించారు. బండి సంజయ్ కాంగ్రెస్ బీజేపీల మైత్రిని బహిరంగంగా ఒప్పుకున్నారని ఎద్దేవా చేశారు. బండి సంజయ్ లొట్ట పిట్టలా వార్తల్లో ఉండేందుకు తాపత్రయ పడుతున్నారని విమర్శించారు.

నిటిఆయోగ్ తాజాగా విడుదల చేసిన నివేదికలో రాష్ట్ర ఆర్థిక ప్రగతిని గొప్పగా పొగిడిందనీ, దేశంలో పేదరికం తక్కువగా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ మూడో స్థానంలో ఉందని తెలిపారు. తెలంగాణ కన్నా ముందు కేరళ, తమిళనాడు రాష్ట్రాలు మాత్రమే ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో పేదరికం మూడు శాతముంటే, పీఎం సొంత రాష్ట్రం గుజరాత్‌లో 9 శాతముందన్నారు. దావోస్ వెళ్లడం అంటే ఖర్చు దండగ అని ప్రతిపక్షంలో ఉండగా విమర్శించిన ఉత్తమ్ ఇప్పుడేమంటారని ప్రశ్నించారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో కాంగ్రెస్ హత్యా రాజకీయాలు మొదలుపెడుతోందనీ, ఈ పద్ధతి మంచిది కాదనీ, మార్చుకోవాలని హితవు పలికారు.

కేరళలో తొలిసారిగా పాఠ్యపుస్తకాల్లో రాజ్యాంగ పీఠిక

(మొదటిపేజీ తరువాయి)

తీసుకురావడంలో భాగంగా ఈ చర్య తీసుకున్నారు. రాజ్యాంగ విలువలను పరిరక్షించేలా సంస్కరణలు తీసుకొస్తామని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం మొదటనుండి చెబుతోందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణా మండలి (ఎస్‌సిఇఆర్‌టి) డైరెక్టర్ జయప్రకాష్ ఆర్.కె. మాట్లాడుతూ, అనేక ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాల్లో ఇప్పటికే రాజ్యాంగ పీఠిక వుందని, కేరళలో ఇలాంటి చర్య తీసుకోవడం ఇదే ప్రథమమని తెలిపారు. టీచర్ల శిక్షణలో కూడా దీన్ని భాగం చేయనున్నట్లు చెప్పారు. అప్పుడు ఉపాధ్యాయులు, విద్యార్థులు రాజ్యాంగ పీఠిక ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి దోహదపడుతుందన్నారు. పాఠ్యపుస్తకం ఏ మీడియం అయితే పీఠిక కూడా అదే భాషలో వుంటుందన్నారు. రాజ్యాంగం, విలువలపై దేశంలో విస్తృతంగా చర్చ జరుగుతున్న సమయంలో ఇటువంటి చర్య తీసుకోవడం వల్ల పిల్లల్లో చిన్ననాటి నుండే దీని ప్రాముఖ్యతను తెలుసుకోవడానికి దోహదపడుతుందన్నారు.

'మహా' ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు

- స్పీకర్‌తో పాటు 14 మందికి

ముంబయి : మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌తో పాటు ఉద్ధవ్ థాక్రే వర్గానికి చెందిన 14 మంది ఎమ్మెల్యేలకు బాంబే హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయస్థానం ఈ నోటీసులు పంపింది. మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నార్వేకర్‌తో పాటు ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి చెందిన 14 మంది ఎమ్మెల్యేలు నోటీసులు అందుకున్నవారిలో ఉన్నారు. థాక్రే వర్గం ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయకూడదన్న నార్వేకర్ నిర్ణయానికి వ్యతిరేకంగా ఈ పిటిషన్లు దాఖలయ్యాయి. పిటిషన్ల విచారణ సందర్భంగా న్యాయమూర్తులు జస్టిస్. గిరీష్ కులకర్ణి, జస్టిస్ ఫిర్దోష్ పూనివాలాలతో కూడిన డివిజన్ బెంచ్ మహారాష్ట్ర లెజిస్లేచర్ సెక్రెటేరియట్‌కు కూడా నోటీసు జారీ చేసింది. ఫిబ్రవరి 8 లోపు ప్రతివాదులందరూ తమ సమాధానాలు దాఖలు చేయాలని ఆదేశించింది.

కార్పొరేట్లే కారణం

(మొదటిపేజీ తరువాయి)

సంస్థల సీఈఓలు లేదా ప్రధాన వాటాదారులు బిలియనీర్లే. ఈ కంపెనీల సంపద 10.2 ట్రిలియన్ల డాలర్లు. లాటిన్ అమెరికా, ఆఫ్రికాలోని అన్ని దేశాల సంయుక్త జీడీపీని వీరి సంపద దాటేసింది. వరల్డ్ బెంచ్‌మార్కింగ్ అలయన్స్ సంస్థ నుండి తీసుకున్న సమాచారాన్ని ఆక్స్‌ఫామ్ విశ్లేషించింది. ప్రపంచంలో అతి పెద్ద 1,600 కంపెనీల్లో కేవలం 0.4శాతం కంపెనీలు మాత్రమే తమ వద్ద పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు చెల్లిస్తున్నాయని ఆ విశ్లేషణలో తేలింది.

కార్పొరేట్ సంస్థల్లో వాటాదారులుగా ఉన్న సంపన్నులు తమ హోదా కారణంగా మరింత ఆర్థిక ప్రయోజనం పొందుతున్నారు. అత్యంత సంపన్నులైన ఒక శాతం మంది వాటాదారులకు ప్రపంచ ఆర్థిక ఆస్తుల్లో 43% వాటాలు ఉన్నాయి. పశ్చిమాసియా, మధ్యప్రాచ్య ప్రాంతంలో ఇది 48శాతంగా, ఆసియాలో 50శాతంగా, యూరప్‌లో 47శాతంగా ఉంది.

2022 జూలై, 2023 జూన్ మధ్య కాలంలో 93 బడా కార్పొరేట్ సంస్థలు ఆర్జించిన ప్రతి వంద డాలర్ల లాభంలోనూ 82 డాలర్లు వాటాల బైబ్యాక్, డివిడెంట్ల రూపంలో వాటాదారులకు వెళుతున్నాయి. 2023 జూన్‌తో ముగిసిన 12 నెలల కాలంలో ప్రపంచంలోని 148 బడా కార్పొరేట్ సంస్థలు 1.8 ట్రిలియన్ డాలర్ల లాభాలను మూటకట్టుకున్నాయి. వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ ల్యాబ్ అనే సంస్థ 2022లో తెలిపిన వివరాల ప్రకారం ప్రపంచ జనాభాలో అత్యంత పేదలుగా ఉన్న 50శాతం మంది ప్రపంచ ఆదాయంలో కేవలం 8.5శాతం మాత్రమే పొందగలిగారు.

ఆ శక్తులదే గుత్తాధిపత్యం

ఆదాయంలో లింగ వ్యత్యాసం కూడా బాగా కన్పిస్తోంది. ఎలాంటి వేతనం లేకుండా ఇంటిపనికే పరిమితమైన మహిళలు ఆర్థిక వ్యవస్థకు 10.8 ట్రిలియన్ డాలర్ల ప్రయోజనం చేకూరుస్తున్నారు. ప్రపంచ టెక్ పరిశ్రమ నుండి లభిస్తున్న మొత్తంతో పోలిస్తే ఇది మూడు రెట్లు అధికం. ఈ పరిశ్రమ ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాల మద్దతు, సబ్సిడీలతో ప్రయోజనం పొందుతోంది. ప్రపంచంలో అసమానతలు పెరగడానికి గుత్తాధిపత్య కార్పొరేట్ శక్తులు కారణమవుతున్నాయి. ఈ శక్తులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను, ప్రభుత్వాలను తమ గుప్పిట్లో పెట్టుకొని వాటిని ప్రభావితం చేస్తున్నాయి. కార్మిక చట్టాలు, విధానాలను సైతం అవే రూపొందిస్తున్నాయి.

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ జరిపిన ఓ అధ్యయనాన్ని కూడా ఆక్స్‌ఫామ్ తన నివేదికలో ఉటంకించింది. అమెరికాలోని ఉత్పాదక రంగంలో కార్మికుల వాటా 76శాతం మేర పడిపోవడానికి ఈ కార్పొరేట్ శక్తులే కారణమవుతున్నాయి. ఈ శక్తులు కార్మికులు, చిన్న వ్యాపారులను అణచివేస్తున్నాయి. ఉదాహరణకు 1995-2015 మధ్యకాలంలో 60 ఔషధ తయారీ కంపెనీలు పది బడా ఫార్మా సంస్థల్లో విలీనం అయ్యాయి. 1975-2019 మధ్య అనేక సంస్థలు రికార్డు స్థాయిలో లాభాలు ఆర్జించినప్పటికీ కార్పొరేట్ పన్ను రేటు 23% నుండి 17%కి తగ్గింది.

ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె,గ్రామీణ బంద్

(మొదటిపేజీ తరువాయి)

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్ధన్, బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాంబాబు యాదవ్, పి. నారాయణ, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేష్, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింహా, శ్రామిక మహిళా నాయకులు ఎస్వీ. రమ, అరుణక్క, అనురాధ, కరుణ కుమారి, తదితరులు మాట్లాడారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేండ్లుగా రైతులు, కార్మికులు, శ్రామిక మహిళలు, ప్రజల సమస్యలను పరిష్కరించకుండా మరుగు పరుస్తోందని విమర్శించారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తున్న తీరును వివరించారు. 50 ఏండ్ల గరిష్టానికి నిరుద్యోగం చేరిందన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాల భర్తీ అటకెక్కిందన్నారు. శ్రామికుల నిజవేతనాలు 20 శాతం తగ్గిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. సమ్మె హక్కును కాలరాసిందనీ, పీఎఫ్, ఈఎస్ఐ, వెల్ఫేర్‌బోర్డులను నిర్వీర్యం చేస్తున్నదని వివరించారు. 12 గంటల పనివిధానాన్ని అమల్లోకి తెచ్చిందనీ, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, అవర్లీబేస్డ్ పనిపద్ధతులను తీసుకొచ్చి కార్మికులను శ్రమదోపిడీకి గురిచేస్తున్నదని తెలిపారు. కనీస వేతనం రూ.26 వేలు ఇచ్చేందుకు అస్సలు అంగీకరించడం లేదన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడానికి నిరాకరిస్తోందన్నారు. వీటన్నింటినీ దాచిపెట్టి ఆకట్టుకునే నినాదాలు, భావోద్వేగ ప్రసంగాలతో మోడీ సర్కారు ప్రజలను మోసగిస్తోందన్నారు. దీనివల్ల దేశానికి జరుగుతున్న నష్టాన్ని ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు వందన సమర్పణ చేశారు. సదస్సులో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శులు జె. చంద్రశేఖర్, ఎం. వెంకటేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న, కాసు మాధవి, ఎ. సునీత, పి. సుధాకర్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు శివబాబు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వెంకటేష్‌లు పాల్గొన్నారు.

గుడిసెవాసులపై అక్రమ కేసులు ఎత్తేయాలి

(మొదటిపేజీ తరువాయి)

వేస్తే తప్పేంటని ప్రశ్నించారు. గత పాలకులు డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని మోసం చేయడం మూలంగానే పేదలు కాంగ్రెస్‌ను ఆదరించారని, అలాంటిది వారు అధికారంలోకి వచ్చాక పేదల గుడిసెలను కూల్చడం దారుణ చర్యగా అభివర్ణించారు. అమాయకులైన పేదలపైనా, వారికి అండగా నిలిచిన సీపీఐ(ఎం) నాయకులపైనా అక్రమంగా కేసులు నమోదు చేసి జైల్లో పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గతంలో తాము సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వినతిపత్రం సమర్పించామని చెప్పారు. కానీ, జగిత్యాల పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారన్నారు. నాయకులు, పేదలపై 307లాంటి కేసులను అక్రమంగా బనాయించి రిమాండ్‌కు తరలించారన్నారు. రిమాండ్ చేసిన 11 మందిని తక్షణమే విడుదల చేయాలని, లేనిపక్షంలో ప్రజాసంఘాలన్నింటినీ ఐక్యం చేసి పెద్దఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. సీపీఐ(ఎం)



జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ.. పేదలు వేసుకున్న గుడిసెలను తిరిగి నిర్మించాలని, రిమాండ్ చేసిన నాయకులను, పేదలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటరమణ, కరీంనగర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, నాయకులు గుడికందుల సత్యం, జి.బీమా సాహెబ్, ఎడ్లరమేష్, నరేష్ పాల్గొన్నారు.

జగిత్యాలలో పేదలకు దిశానిర్దేశం

జగిత్యాల పట్టణ శివారులోని టీఆర్ నగర్‌లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలు, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు, కార్యకర్తలతో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.ఆశయ్య, నాయకులు గీట్ల ముకుందరెడ్డి బుధవారం సమావేశమయ్యారు. తదుపరి పోరాటంపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆశయ్య, ముకుందరెడ్డి మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో వీరనారి ఐలమ్మనగర్‌లోని ప్రభుత్వ భూమిలో ఆర్నెళ్ల కిందట పేదలు వేసుకున్న గుడిసెలను ఈ నెల 16న తెల్లవారుజామున వందలాది మంది పోలీసులు బుల్డోజర్లతో వచ్చి కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలను ఎమ్మెల్యేలు, ఎంపీలు కబ్జా చేస్తున్నా.. అధికారులకు కనిపించడం లేదన్నారు. గుడిసెలను కూల్చిన స్థలంలోనే ఇండ్లు నిర్మించాలని, వాటికి పట్టాలు అందించాలని డిమాండ్ చేశారు. వెంకటాచారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు సారంగపాణి, శారద, కె.చంద్రశేఖర్, సుధారాణి, హరీష్, ఎండి సలీం, హఫీజ, సులేమాన్, పద్మ, రమ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా మహేశ్ కుమార్, బల్మూరి వెంకట్

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) రెండు ఎమ్మెల్సీ స్థానాల భర్తీ వేరు వేరుగా నిర్వహించాలని నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. రెండు స్థానాలు కాంగ్రెస్‌కే దక్కే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. గత వారం రోజులుగా పలువురు ఆశావహులు ఢిల్లీ పెద్దలను కలిసి, లాబీయింగ్ కూడా చేశారు. అయితే ఓడిన వారికి, సీనియర్లకు అవకాశం ఉండదని అధిష్టానం క్లారిటీ ఇచ్చింది. అలాగే పార్టీ కోసం తమ సీటు త్యాగం చేసిన వాళ్లకు, పార్టీని అధికారంలోకి తేవడంలో క్షేత్రస్థాయిలో కృషి చేసిన నేతలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు స్పష్టం చేసింది. మరోవైపు ఈ రెండు స్థానాల కోసం దాదాపు 12మందికిపైగా నేతల పేర్లు వినిపించాయి. దీంతో గత అసెంబ్లీ ఎన్నికల్లో తమ సీట్లను పార్టీ కోసం త్యాగం చేసిన ముగ్గురి పేర్లు బలంగా వినిపించాయి. ఈ జాబితాలో తుంగతుర్తి సీటు వదులుకున్న అద్దంకి దయాకర్, నిజామాబాద్ అర్బన్ సీటును త్యాగం చేసిన మహేశ్ కుమార్ గౌడ్, అలాగే చిన్నారెడ్డి పేర్లు బలంగా వినిపించాయి. తాజాగా బల్మూరి వెంకట్‌తో పాటు అద్దంకి దయాకర్ లను పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ప్రకటించినట్టు తొలుత ప్రచారం కూడా జరిగింది. అయితే చివరికి అద్దంకి దయాకర్ స్థానంలో మహేశ్ కుమార్ గౌడ్‌ను అధిష్టానం ఖరారు చేసింది. మహేష్‌కుమార్‌గౌడ్ సామాజిక సమీకరణాల రీత్యా చాలా సార్లు ఆయనకు అసెంబ్లీ టికెట్ దక్కలేదు. ప్రస్తుతం ఆయన టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఆయన పార్టీ సంస్థాగత బాధ్యతలను నిర్వహిస్తున్నారు. కాగా... టీఎస్‌పీఎస్సీ తప్పిదాలు, పేపర్ లీకేజీలపై వెంకట్ నేతృత్వంలో ఎన్ఎస్‌యూఐ పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించింది. అలాగే యువతీయువకుల్లోకి బీఆర్ఎస్ సర్కార్ వైఫల్యాలను తీసుకుపోవడంలో వెంకట్ విజయవంతమయ్యారు. ఇక హుజురాబాద్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా అధిష్టానం అవకాశం ఇచ్చినప్పటికీ ఆయన ఓటమి చవిచూశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బల్మూరికి పార్టీ టికెట్ దక్కలేదు.

పార్టీ నిర్ణయం శిరోధార్యం: అద్దంకి దయాకర్

రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తన పేరు ఉంటుందని భావించిన ఆ పార్టీ నేత అద్దంకి దయాకర్‌కు షాక్ నిస్తూ అధిష్ఠానం టికెట్ నిరాకరించిన విషయం తెలిసిందే. దీనిపై దయాకర్ స్పందించారు. పార్టీ నిర్ణయం తనకు శిరోధార్యమని స్పష్టం చేశారు. టికెట్ ఇచ్చినా, ఇవ్వకున్నా కార్యకర్తగా పని చేస్తానని అన్నారు. అధిష్ఠానం తనపై పాజిటీవ్‌గా ఉందన్నారు. మరింత మంచి స్థానాన్ని కట్టబెడుతుందని భావిస్తున్నట్టు ఆయన ఓ వీడియో విడుదల చేశారు.

ఇతర ప్రాంతాలు ఎంతో ఈశాన్యమూ అంతే

కోహిమా : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర 2.0 బుధవారం నాలుగో రోజుకు చేరింది. నాగాలాండ్‌లోని మోకాక్‌చంగ్ జిల్లాలో ఆయన పర్యటించారు. వాహనదారులతో ముచ్చటించారు. అక్కడ జరిగిన బహిరంగ సభలో రాహుల్ ప్రసంగిస్తూ దేశంలోని ఇతర ప్రాంతాలకు ఎంత ప్రాధాన్యత ఉన్నదో ఈశాన్య ప్రాంతానికీ అంతే ప్రాధాన్యత ఉన్నదన్న సంకేతాన్ని పంపడమే తన ఉద్దేశమని చెప్పారు. జనాభా తక్కువే అయినప్పటికీ దాని ప్రాధాన్యత మాత్రం ఒకేలా ఉంటుందని తెలిపారు. మతాన్ని అవకాశంగా తీసుకోవాలని తాను ప్రయత్నించడం లేదని, తన మత సిద్ధాంతాలకు అనుగుణంగా జీవించేందుకు కృషి చేస్తానని అన్నారు. 'నేను ప్రజలను గౌరవిస్తాను. అహంకారంతో మాట్లాడను. విద్వేషాలను వ్యాప్తి చేయను. నాకు సంబంధించినంత వరకూ ఇదే హిందూయిజం' అని చెప్పారు. నాగాల సమస్యకు పరిష్కారం సాధించాల్సిన అవసరం ఉన్నదని రాహుల్ తెలిపారు. 'అయితే దీనిపై సంప్రదింపులు జరగడం లేదు. పరిష్కారం లభించాలంటే ఒకరు చెప్పినది మరొకరు వినాలి. సమస్య పరిష్కారానికి కృషి చేయాలి. ఈ విషయంలో ప్రధాని ఎలాంటి చొరవ చూపడం లేదు' అని అన్నారు. ప్రధాని మోడీపై ఆయన విమర్శలు కురిపిస్తూ ఆయన ఆలోచించకుండానే హామీలు ఇస్తుంటారని, అందుకే ప్రజల్లో ప్రధాని పట్ల ఉన్న విశ్వసనీయత సడలిపోతోందని చెప్పారు. 'దేశంలోని యువతకు ఆయన ఎన్నో హామీలు ఇచ్చారు. విద్య, ఉపాధిపై భరోసా ఇచ్చారు. అయితే గడచిన తొమ్మిది సంవత్సరాల్లో ఏమీ జరగకపోవడంతో ప్రధాని విశ్వసనీయత తగ్గిపోతోంది' అని రాహుల్ అన్నారు.

టీమిండియా సూపరో.. సూపర్..



● రెండు సూపర్ ఓవర్‌లో ఆఫ్ఘన్‌పై భారత్ గెలుపు ● రోహిత్ సెంచరీ ● రింకు అర్ధసెంచరీ ● టి20 సిరీస్ క్లీన్‌స్వీప్

బెంగళూరు: చిన్నస్వామి స్టేడియంలో ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మూడో టీ20 ఉత్కంఠభరితంగా సాగింది. రెండు సూపర్ ఓవర్లకు దారితీసిన ఈ మ్యాచ్‌లో భారత్ 9పరుగుల తేడాతో గెలిచి ఊపిరి పీల్చుకుంది. తొలుత భారత్ నిర్దేశించిన 213పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆఫ్ఘనిస్థాన్ 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 212పరుగులు చేసింది. దీంతో ఈ మ్యాచ్ టైగా ముగియగా.. తొలి సూపర్ ఓవర్లో ఆఫ్ఘన్ 6బంతుల్లో వికెట్ నష్టానికి 16పరుగులు చేస్తే.. భారత్ కూడా వికెట్ నష్టపోయి 16పరుగులే చేసింది. దీంతో ఫలితానికి రెండో ఓవర్ ఆడగా.. తొలి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా 11పరుగులకు ఆలౌట్ కాగా.. ఛేదనలో ఆఫ్ఘన్ ఒక్క పరుగుకే రెండు వికెట్లు కోల్పోయి పరాజయం పాలైంది. దీంతో టి20 చరిత్రలో ఓ మరుపురాని మ్యాచ్‌కు చిన్నస్వామి స్టేడియం వేదికైంది.

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన భారత్‌కు ఫరీద్ అహ్మద్ మూడో ఓవర్లోనే షాక్ ఇచ్చాడు. మూడో బంతికి యశస్వి జైస్వాల్(4) భారీ షాట్ ఆడబోయి నబీ చేతికి చిక్కాడు. ఆ మరుసటి బంతికే కోహ్లి మిడాఫ్‌లో ఇబ్రహీం జద్రాన్‌కు క్యాచ్ ఇచ్చి డకౌట్ అయ్యాడు. అజ్మతుల్లా వేసిన నాలుగో ఓవర్లో భారత్‌కు మరో షాక్ తాకింది. ఆ ఓవర్ చివరి బంతికి.. శివమ్ దూబే(1) వికెట్ కీపర్ గుర్బాజ్ సూపర్ క్యాచ్ పట్టడంతో పెవిలియన్ చేరాడు. సంజూ శాంసన్(0) కూడా మరోసారి నిరాశపరిచాడు. ఆ దశలో కెప్టెన్ రోహిత్ శర్మ సెంచరీకి తోడు, రింకూ సింగ్ అర్ధసెంచరీ తోడవ్వడంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 212పరుగులు చేసింది. తొలుత టాపార్డర్ విఫలమైనా రోహిత్ శర్మ (121నాటౌట్; 69బంతుల్లో 11ఫోర్లు, 8సిక్సర్లు) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. ఆరంభంలో ఆచితూచి ఆడిన హిట్ మ్యాన్.. ఆఖరి ఓవర్లలో తన మార్కు ఆట ఆడి శతకం బాదాడు. 64 బంతుల్లోనే సెంచరీ చేసిన రోహిత్‌కు ఇది టి20లలో ఐదో శతకం. రోహిత్‌కు తోడుగా నయా ఫినిషర్ రింకూ సింగ్ (69నాటౌట్, 39బంతుల్లో, 2ఫోర్లు, 6సిక్సర్లు) తోడైంది. ఇన్నింగ్స్ చివరి 12బంతుల్లో రోహిత్-రింకూ



సింగ్ కలిసి 58పరుగులు రాబట్టారు. అదే క్రమంలో వీరిద్దరూ కలిసి టి20ల్లో ఓ వికెట్‌కు అత్యధిక పరుగుల భాగస్వామ్యం (190పరుగులు) రికార్డు నెలకొల్పారు . అంతకుముందు ఇది సంజు-హుడా (176పరుగులు) పేరిట ఉండగా.. తాజాగా వీరిద్దరూ ఆ రికార్డును బ్రేక్ చేశారు. ఆఫ్ఘన్ పేసర్ ఫరీద్ అహ్మద్.. ఆరంభ ఓవర్లలోనే భారత్‌కు భారీ షాకులిచ్చాడు. నాలుగు ఓవర్లు వేసిన అతడు 20 పరుగులే ఇచ్చి 3 వికెట్లు తీశాడు. అజ్మతుల్లా ఓమర్‌జయ్ రాణించాడు.



ఆ తర్వాత 213 పరుగుల లక్ష్యఛేదనలో ఆఫ్ఘన్ జట్టు అద్భుతంగా పోరాడింది. ఆ జట్టు బ్యాటర్లు పోరాటపటిమ చూపడంతో కొండంత స్కోరు కూడా కరిగిపోయింది. చివరి ఓవర్లో ఆఫ్ఘనిస్థాన్ విజయానికి 19 పరుగులు అవసరం కాగా... 18పరుగులే చేయడంతో స్కోర్లు సమం అయ్యాయి. ఆ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు సరిగ్గా 212 పరుగులు చేసింది. ఆఫ్ఘన్ ఇన్నింగ్స్ లో రహ్మనుల్లా గుర్బాజ్ 50, కెప్టెన్ ఇబ్రహిం జాద్రాన్ 50 పరుగులతో రాణించారు. వీరిద్దరూ తొలి వికెట్ కు 93 పరుగులు జోడించి శుభారంభం అందించారు. ఆ తర్వాత గుల్బదిన్ నాయబ్, మహ్మద్ నబీ జోడీ భారత బౌలర్లను దీటుగా ఎదుర్కొంది. నాయబ్ 23 బంతుల్లోనే 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 55 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. నబీ 16 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులతో 34 పరుగులు సాధించాడు. టీమిండియా బౌలర్లలో వాషింగ్టన్ సుందర్‌కు మూడు, అవేష్ ఖాన్, కుల్దీప్ యాదవ్ ఒక్కో వికెట్ తీశారు. ఇక ఈ మ్యాచ్ ఫలితం సూపర్ ఓవర్ ద్వారా తేలనుంది.

స్కోర్‌బోర్డు..

ఇండియా ఇన్నింగ్స్: జైస్వాల్ (సి)నబి (బి)ఫరీద్ అహ్మద్ 4, రోహిత్ శర్మ (నాటౌట్) 121, కోహ్లి (సి)ఇబ్రహీం (బి)ఫరీద్ 0, దూబే (సి)గుర్బాజ్ (బి)అజ్మతుల్లా 1, సంజు శాంసన్ (సి)నబి (బి)ఫరీద్ అహ్మద్ 0, రింకు సింగ్ (నాటౌట్) 69, అదనం 17. (20ఓవర్లలో 4వికెట్ల నష్టానికి) 212పరుగులు.

వికెట్ల పతనం: 1/18, 2/18, 3/21, 4/22

బౌలింగ్: ఫరీద్ అహ్మద్ 4-0-20-3, అజ్మతుల్లా 4-0-33-1, ఖ్విస్ అహ్మద్ 4-0-28-0, మహ్మద్ సలీమ్ 3-0-43-0, షరావుద్దీన్ 2-0-25-0, కరీమ్ జనత్ 3-0-54-0

ఆఫ్ఘనిస్తాన్ ఇన్నింగ్స్: గుర్బాజ్ (సి)సుందర్ (బి)కుల్దీప్ 50, జద్రాన్ (స్టంప్)సంజు (బి)సుందర్ 50, గుల్బద్దిన్ (నాటౌట్) 55, జజాయ్ (సి)బిష్ణోయ్ (బి)సుందర్ 0, నబి (సి)ఆవేశ్ ఖాన్ (బి)సుందర్ 34, కరీమ్ (రనౌట్)సంజు 2, నజీబుల్లా జద్రాన్ (సి)కోహ్లి (బి)ఆవేశ్ ఖాన్ 5, అష్రాఫ్ (నాటౌట్) 5, అదనం 11. (20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 212 పరుగులు.

వికెట్ల పతనం: 1/93, 2/107, 3/107, 4/163, 5/167, 6/182

బౌలింగ్: ముఖేష్ కుమార్ 4-0-44-0, ఆవేశ్ ఖాన్ 4-0-55-1, రవి బిష్ణోయ్ 4-0-38-0, సుందర్ 3-0-18-3, దూబే 2-0-25-0, కుల్దీప్ 3-0-31-1.

ప్రజ్ఞానంద సంచలనం

● ప్రపంచ ఛాంపియన్ డింగ్‌పై గెలుపుతో టాప్‌లోకి.. ● టాటా మాస్టర్స్ చెస్ టోర్నీ


ప్రజ్ఞానంద

చెన్నై: టాటా మాస్టర్స్ టోర్నీలో చెస్ సంచలనం ఆర్. ప్రజ్ఞానంద పెను సంచలనాన్ని నమోదు చేశాడు. బుధవారం జరిగిన నాలుగో రౌండ్ పోటీలో ప్రజ్ఞానంద ప్రపంచ ఛాంపియన్ డింగ్ లిరెన్(చైనా)ను చిత్తుచేశాడు. దీంతో విశ్వనాథన్ ఆనంద్ తర్వాత.. క్లాసికల్ చెస్ విభాగంలో ప్రపంచ ఛాంపియన్‌ను ఓడించిన రెండో భారతీయుడిగా ప్రజ్ఞానంద నిలిచాడు. అలాగే భారత చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్‌ను అధిగమించాడు. ఫిడే ర్యాంకింగ్స్‌లో ఆనంద్‌ను దాటిన ప్రజ్ఞానంద.. భారత టాప్ ర్యాంకర్‌గా అవతరించాడు. ఫిడే తాజా ర్యాంకింగ్స్‌లో ప్రజ్ఞానంద ప్రస్తుతం 2748.3పాయింట్లతో 11వ స్థానంలో, విశ్వనాథన్ ఆనంద్ 2748 పాయింట్లతో 12స్థానంలో కొనసాగుతున్నాడు. త్వరలో ప్రకటించే ఫిడే ర్యాంకింగ్స్‌లో ప్రజ్ఞానంద భారత్ తరఫున టాప్ ప్లేయర్‌గా అగ్రస్థానంలో నిలవనున్నాడు. గెలుపు అనంతరం ప్రజ్ఞానంద మాట్లాడుతూ.. బలమైన ప్రత్యర్థిని ఓడించడం అంత తేలికేమీ కాదని.. అందుకే తనకు ఈ విజయం మరింత ప్రత్యేకమైందని పేర్కొన్నాడు. తొలిసారి వరల్డ్ ఛాంపియన్‌పై గెలుపొందడం రెట్టింపు సంతోషాన్నిస్తుందని హర్షం వ్యక్తం చేశాడు.

అదానీ, సచిన్ ప్రశంసలు

కాగా భారత టాప్ ర్యాంకర్‌గా నిలిచిన ప్రజ్ఞానందపై పలువురు ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ, భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ తదితరులు ఎక్స్ వేదికగా ప్రజ్ఞానందను అభినందించారు. "నిన్ను చూసి దేశం గర్విస్తోంది" అంటూ కితాబులిచ్చారు.

వెస్టిండీస్ 188ఆలౌట్

ఆస్ట్రేలియాతో తొలిటెస్ట్

ఆడిలైడ్: వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలిటెస్ట్‌లో ఆసీస్ బౌలర్లు కదం తొక్కారు. హేజిల్‌వుడ్, కెప్టెన్ కమిన్స్ నిప్పులు చెరిగే బంతులకు విండీస్ జట్టు 62.1 ఓవర్లలో 188 పరుగులకే కుప్పకూల్చింది. ఆసీస్ బౌలర్లలో సారథి పాట్ కమిన్స్, జోష్ హెజిల్‌వుడ్‌లు తలా నాలుగు వికెట్లతో చెలరేగారు. విండీస్ జట్టులో క్రిక్ మెకంజీ(50) అర్ధ సెంచరీతో రాణించాడు. డేవిడ్ వార్నర్ రిటైర్మెంట్ తర్వాత తొలిసారి ఉస్మాన్ ఖవాజాతో కలిసి ఇన్నింగ్స్ ఆరంభించిన స్టీవ్ స్మిత్.. ఆకట్టుకోలేదు. ఈ మ్యాచ్‌లో మొదట టాస్ ఓడి బ్యాటింగ్‌కు వచ్చిన విండీస్.. ఆసీస్ బౌలర్ల ముందు నిలవలేకపోయింది. కమిన్స్ వేసిన పదో ఓవర్లో ఆ జట్టు ఓపెనర్ చందర్‌పాల్ (6) వికెట్‌ను కోల్పోయింది. అప్పట్నుంచి క్రమం తప్పకుండా వికెట్లను నష్టపోయింది.

శ్రీకాంత్‌కు నిరాశ

● ఇండియా ఓపెన్ తొలి రౌండ్‌లోనే ఓటమి


కిదాంబి శ్రీకాంత్

న్యూఢిల్లీ: మాజీ నంబర్‌వన్ ఆటగాడు కిదాంబి శ్రీకాంత్ ఆటతీరు మారలేదు. భారత్ వేదికగా జరుగుతున్న ఇండియా ఓపెన్ సూపర్-750 టోర్నమెంట్‌లో శ్రీకాంత్ 22-24, 13-21 తేడాతో హాంకాంగ్‌కు చెందిన లీ చెక్ యూ చేతిలో వరుససెట్లలో ఓడాడు. తొలి సెట్‌లో పోటాపోటీగా ఆడిన శ్రీకాంత్.. 18వ ర్యాంకర్ లీ చెక్‌తో నువ్వా నేనా అన్నట్టుగా పోరాడాడు. ఒకదశలో ఇరువురు 17-17తో సమంగా ఉన్నా లీ మూడు గేమ్ పాయింట్స్ సాధించడంతో అతడు పైచేయి సాధించాడు. తర్వాత శ్రీకాంత్ పుంజుకున్నా రెండు పాయింట్ల ఆధిక్యంతో లీ.. తొలి సెట్‌ను సొంతం చేసుకున్నాడు. రెండో సెట్‌లో మరింత రెచ్చిపోయిన హాంకాంగ్ ప్లేయర్.. సెట్‌తో పాటు గేమ్‌నూ సొంతం చేసుకున్నాడు. మరో ఆటగాడు లక్ష్యసేన్ కూడా మంగళవారం తొలి రౌండ్‌లోనే ఇంటిముఖం పట్టిన సంగతి తెలిసిందే. ఇక పురుషుల డబుల్స్‌లో భారత ఆటగాళ్లు ప్రతీక్-కృష్ణ ప్రసాద్‌ల ద్వయం 14-21, 11-21 తేడాతో ఒకమురా-మిస్తుహాషి(జపాన్) జోడీ చేతిలో, మహిళల డబుల్స్‌లో అయూష్ భట్-శ్రీరామ్ గౌతమ్‌ల జంట 12-21, 3-21 తేడాతో సౌత్ కొరియన్ జోడీ కిమ్-కాంగ్‌ల చేతిలో ఓడారు. మరో పోరులో భారత స్టార్ ద్వయం తనీషా క్రాస్టో-అశ్విని పొన్నప్ప 5-21, 21- 18, 11-21 తేడాతో రవీండా-కిటితరకుల్ చేతిలో ఓడారు.

నవచిత్రం

స్ఫూర్తిని చాటే దేశ భక్తి గీతం వందేమాతరం..


వరుణ్ తేజ్

వరుణ్ తేజ్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, రినైసన్స్ పిక్చర్స్ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్'. ఈ చిత్రంలోని దేశభక్తి గీతం వందేమాతరంను వాఘా బోర్డర్‌లో లాంచ్ చేశారు. ఎయిర్ ఫోర్స్ యాక్షన్ అడ్వెంచర్‌గా రూపొందుతున్న ఈచిత్రంలోని ఫస్ట్ సింగిల్ 'వందేమాతరం'ను అమృతసర్‌లోని ఐకానిక్ వాఘా సరిహద్దులో లాంచ్ చేసి మొట్టమొదటి పాటగా చరిత్ర సృష్టించింది. ఫస్ట్ స్ట్రైక్ వీడియో అద్భుతమైన విజయాన్ని సాధించిన తరువాత, ఈ పాటను రిపబ్లిక్ డే వారంలో వరుణ్ తేజ్, మానుషి చిల్లార్‌తో సహ మొత్తం టీమ్ సమక్షంలో లాంచ్ చేశారు

టైటిల్ సూచించినట్లుగా వందేమాతరం స్ఫూర్తిని చాటే దేశభక్తి గీతం. వైమానిక దళ సైన్యం పెద్ద యుద్ధానికి సన్నద్ధమవుతున్నట్లు చూపే ఈ పాట తమ దేశ రక్షణకు పోరాడే ధైర్యవంతులందరికీ నివాళి. ఈ పాట గొప్ప ఉత్తేజాన్ని కలిగిస్తూ, గర్వంగా నిలబడేలా స్ఫూర్తిని కలిగిస్తుంది. ఈ చిత్రంతో హిందీలో అరంగేట్రం చేస్తున్న వరుణ్ తేజ్ ఈ పాటలో యూనిఫాంలో ఫిట్‌గా, అద్భుతంగా కనిపించారు. తెలుగులో అరంగేట్రం చేస్తున్న మానుషి చిల్లర్ యుద్ధంలో ఉన్న తన బాయ్ ఫ్రెండ్ (వరుణ్ తేజ్) గురించి ఆందోళన చెందే రాడార్ ఆఫీసర్‌గా కనిపించింది. సరస్వతీపుత్ర రామజోగయ్య శాస్త్రి సాహిత్యం శక్తివంతమైన పదాలతో గొప్ప ఉత్తేజం, ఉత్సాహం నింపింది. మిక్కీ జె. మేయర్ సంగీతం అందించిన ఈ పాటను తెలుగులో అనురాగ్ కులకర్ణి, హిందీలో సుఖ్వీందర్ సింగ్ చక్కగా పాడారు. అద్భుతమైన కంపోజిషన్, దేశభక్తి పంక్తులు, మంత్రముగ్ధులను చేసే వోకల్స్, కట్టిపడేసే విజువల్స్‌తో 'వందేమాతరం..' పాట బ్లాక్ బస్టర్ నంబర్ అవుతుంది అని చిత్ర బృందం తెలిపింది.

ఈ చిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, రినైసన్స్ పిక్చర్స్ సందీప్ ముద్దా నిర్మించారు. నందకుమార్ అబ్బినేని, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్ (వకీల్ ఖాన్) సహ నిర్మాతలు. శక్తి ప్రతాప్ సింగ్ హడా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం తెలుగు, హిందీలో ఫిబ్రవరి 16న విడుదల కానుంది.

హను-మాన్ అద్భుతం : బాలకృష్ణ



ప్రశాంత్ వర్మ, బాలకృష్ణ, నిరంజన్ రెడ్డి

"హను- మాన్' చిత్రం కన్నుల పండగలా ఉంది. అన్ని వర్గాల ప్రేక్షకులని ఆకట్టుకునేలా చిత్రాన్ని అద్భుతంగా తీశారు' అని హీరో నందమూరి బాలకృష్ణ అన్నారు. తేజ సజ్జా కథానాయకుడిగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'హను-మాన్'. ఈనెల 12న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం అందర్నీ ఆకట్టుకుని ఎపిక్ బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించింది. తాజాగా ఈ చిత్రాన్ని నందమూరి బాలకృష్ణ వీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఇందులో అద్భుతమైన కంటెంట్ వుంది. ఇప్పుడున్న టెక్నిక్‌ని బ్రహ్మాండంగా వాడుకొని దర్శకుడు చాలా అద్భుతంగా చిత్రాన్ని తీర్చిదిద్దారు. హను-మాన్ కన్నుల పండగలా ఉంది. శ్రీరాముడు, ఆంజనేయస్వామి ఆశీస్సులతో ప్రేక్షకులకు అద్భుతమైన చిత్రాన్ని అందించారు. సినిమా మేకింగ్‌లో చాలా ప్యాషన్ కనిపించింది. చిత్ర నిర్మాతని కూడా కెప్టెన్ ఆఫ్ ది షిప్ అనాలి. సినిమా తీయడానికి రెండున్నరేళ్ళు పట్టిందంటే మామూలు విషయం కాదు. ఇలా చేయాలంటే చాలా ప్యాషన్ కావాలి. అన్ని క్రాఫ్ట్ అద్భుతమైన పనితీరు కనపరిచాయి. డైరెక్షన్, ఫోటోగ్రఫీ, వీఎఫ్ఎక్స్, మ్యూజిక్, నటీనటులు.. ఇలా అందరూ ఎక్స్ట్రార్డినరీగా పెర్ఫార్మ్ చేశారు. అన్నీ వర్గాల ప్రేక్షకులని ఆకట్టుకునేలా చేశారు. టీం అందరికీ అభినందనలు. హనుమాన్ సెకండ్ పార్ట్ కోసం ఎదురుచూస్తున్నాను' అని అన్నారు

ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై నిర్మాత కె నిరంజన్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులతో పాటు విమర్శలు ప్రసంశలు అందుకొని బాక్సాఫీసు వద్ద రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్‌తో ప్రపంచవ్యాప్తంగా సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. సంక్రాంతి బరిలోకి దిగిన ఈ సినిమా కలెక్షన్లు మహేష్‌బాబు గుంటూరుకారం, వెంకటేష్ సైంధవ్, నాగార్జున నా సామిరంగ చిత్రాలతో పోలిస్తే టెర్రిఫిక్‌గా ఉండటం విశేషం.

కెప్టెన్ మిల్లర్ 25న తెలుగులో రిలీజ్


ధనుష్

ధనుష్ నటించిన మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ కెప్టెన్ మిల్లర్'. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఈనెల 25న తెలుగు రాష్ట్రాల్లో ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, సురేష్ ప్రొడక్షన్స్ ద్వారా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది.

ఈనెల 12న సంక్రాంతికి థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ రిపోర్ట్స్ అందుకుంది. ఇదిలా ఉంటే, లేటెస్ట్‌గా హీరోలు నాగార్జున, వెంకటేష్ తమ సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో ఈ చిత్ర తెలుగు థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు.

ధనుష్‌ను టైటిల్ రోల్‌లో కెప్టెన్ మిల్లర్‌గా పరిచయం చేస్తూ, బ్రిటిష్ పాలనలో భారతదేశంలోని స్వాతంత్ర్యానికి ముందు కాలంలోకి మనల్ని తీసుకువెళుతుందీ ట్రైలర్. ధనుష్ తన గ్రామాన్ని దోచుకోవడానికి ప్రయత్నించే వలసవాదులను ఎదుర్కొంటూ స్థానిక తిరుగుబాటు నాయకుడిగా కనిపించారు. అతన్ని బ్రిటీష్ వారు డెకాయిట్ అని, స్థానికులు దేశద్రోహి అని పిలుస్తారు. ధనుష్ యాక్షన్స్ ఇతరుల ప్రవర్తనపై ఆధారపడి ఉందని ట్రైలర్ ద్వారా స్పష్టమైంది. ధనుష్ డిఫరెంట్ అవతార్స్‌లో కనిపించారు. అద్భుతమైన నటనను కనపరిచి సినిమాను తన భుజాలపై నడిపారు. ప్రియాంక మోహన్ కథానాయికగా నటించగా, సందీప్ కిషన్, శివ రాజ్ కుమార్ కూడా ట్రైలర్‌లో ఆకట్టుకున్నారు. అరుణ్ మాథేశ్వరన్ కథను ఆసక్తికరంగా మలిచారు. ధనుష్‌ని మునుపెన్నడూ లేని విధంగా ఇంటెన్స్, యాక్షన్ అవతార్‌లో చూపించారు. సిద్దార్థ నుని కెమెరా పనితనం అద్భుతంగా ఉంది. జివి ప్రకాష్ కుమార్ తన అద్భుతమైన స్కోర్‌తో విజువల్స్‌ను ఎలివేట్ చేశారు. ఈ భారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను టి.జి. త్యాగరాజన్ సత్యజ్యోతి ఫిల్మ్స్, సెంధిల్ త్యాగరాజన్,అర్జున్ త్యాగరాజన్ నిర్మించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి.

ఈ చిత్రాన్ని జి. శరవణన్, సాయి సిద్దార్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మొత్తానికి ట్రైలర్ అంచనాలు మరింతగా పెంచింది. ఈ చిత్రానికి టి రామలింగం ప్రొడక్షన్ డిజైనర్. బాహుబలి ఫ్రాంచైజీ, ఆర్ఆర్ఆర్, పుష్ప వంటి చిత్రాలకు పనిచేసిన మధన్ కార్కీ ఈ చిత్రం తమిళ వెర్షన్‌కు డైలాగ్స్ రాశారు.

ఫియర్ మొదలైంది

హీరోయిన్ వేదిక లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'ఫియర్'. బుధవారం హైదరాబాద్‌లో గ్రాండ్‌గా ఈ సినిమా లాంచ్ అయింది. ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ఏఆర్ అభి నిర్మిస్తున్నారు.

సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు హరిత గోగినేని ఈ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో కనిపించనున్నారు. ఈ సినిమా ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలో నటులు మురళీ మోహన్ పాల్గొని స్క్రిప్ట్ అందించగా, డైరెక్టర్ కరుణాకరన్ క్లాప్ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తేజ కాకుమాను, హీరో సోహైల్ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు.


వేదిక, అరవింద్ కృష్ణ

హీరోయిన్ వేదిక మాట్లాడుతూ, 'నా క్యారెక్టర్ మల్టీ డైమెన్షన్స్‌తో ఉంటుంది. డైరెక్టర్ హరిత గోగినేని ఎడ్జ్ ఆఫ్ సీట్ థ్రిల్లర్ స్క్రిప్ట్ రెడీ చేశారు' అని అన్నారు. 'మంచి టీమ్ దొరికింది. ప్రేక్షకులకు నచ్చేలా స్క్రీన్ మీదకు ఈ సినిమా తీసుకొస్తాను' అని డైరెక్టర్ హరిత గోగినేని చెప్పారు.

నిర్మాత ఏఆర్ అభి మాట్లాడుతూ, 'హరిత నా వైఫ్. మా సంస్థలో లక్కీ లక్ష్మణ్ సినిమాకు వర్క్ చేసింది. ఆ మూవీకి చాలా క్రాఫ్ట్ సూపర్ విజన్ చేసేది. ప్రతి పనిలో డెడికేటెడ్ గా ఉంటుంది. ఆమె డైరెక్షన్ కూడా పర్ఫెక్ట్ గా హ్యాండిల్ చేయగలదు అని నమ్మకం ఉంది. ఫియర్ స్క్రిప్ట్‌ను చాలా బాగా రాసుకుంది. ఇందులో వేదిక ఛాలెంజింగ్ క్యారెక్టర్‌లో కనిపించబోతోంది' అని తెలిపారు.

మెప్పించే భిన్న కాన్సెప్ట్


ప్రీతి పగడాల

ఇప్పటి వరకు భారతీయ సినిమాలో ఎన్నో స్పోర్ట్స్ డ్రామాలు ప్రేక్షకులు చూసి ఉంటారు. కాని తొలిసారిగా పతంగుల పోటీతో రాబోతున్న కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం 'పతంగ్'. సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. నాని బండ్రెడ్డి క్రియేటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో ఇన్‌స్టాగ్రమ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమప రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తో పాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. ఈచిత్రాన్ని వేసవి కానుకగా మేకర్స్ రిలీజ్ చేస్తున్నారు.

హాలీవుడ్ స్థాయిలో అయలాన్


శివ కార్తికేయన్

శివ కార్తికేయన్ హీరోగా నటించిన ఫాంటసీ సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ 'అయలాన్'. రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్. ఆర్. రవికుమార్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని కెజెఆర్ స్టూడియోస్ పతాకంపై కోటపాడి జె.రాజేష్ నిర్మించగా, సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందించారు. ఈ నెల 12న సంక్రాంతి కానుకగా తమిళనాడులో విడుదలైంది.

అయలాన్ అంటే ఏలియన్. ఏలియన్ ఓ ప్రధాన పాత్రలో దక్షిణాది భాషల్లో సినిమా రావడం ఇదే తొలిసారి. రిపబ్లిక్ డే సందర్భంగా ఈ నెల 26న తెలుగులో విడుదల చేయనున్నట్లు తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్న గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ తెలియజేసింది. తెలుగులోనూ సూపర్ డూపర్ హిట్ అందుకున్న 'వరుణ్ డాక్టర్' సినిమా తర్వాత శివ కార్తికేయన్, కెజెఆర్ స్టూడియోస్, గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా ఇది. తమిళనాడులో 'అయలాన్' సినిమా బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకుంది. కేవలం నాలుగు రోజుల్లో రూ .50 కోట్లు కలెక్ట్ చేసింది. ఈ వారంలో వంద కోట్ల మార్క్ చేరువ కానుంది. కోటపాడి జె. రాజేష్ మాట్లాడుతూ, 'హాలీవుడ్ స్థాయికి ఏమాత్రం తీసిపోని సినిమా ఇది. ఏఆర్ రెహమాన్ గారి పాటలు, నేపథ్య సంగీతం సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి' అని తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2014/59462.

కరెన్సీల్లో కువైట్ దినార్ టాప్

- 15వ ర్యాంక్‌లో రూపాయి
- ఫోర్బ్స్ బలమైన కరెన్సీల జాబితా వెల్లడి

న్యూఢిల్లీ : ప్రపంచంలో అత్యంత బలమైన కరెన్సీల జాబితాలను ఫోర్బ్స్ విడుదల చేసింది. ఇందులో కువైటీ దినార్ అత్యధిక విలువతో అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఒక్క దినార్ విలువ భారత కరెన్సీలో రూ.270.23కు (3.25 డాలర్లు) సమానంగా ఉండటం విశేషం. 2024 జనవరి 10 నాటికి ఉన్న విలువల ఆధారంగా ఫోర్బ్స్ ఈ జాబితాను రూపొందించింది. భారత కరెన్సీ రూపాయి 15వ స్థానంలో ఉంది. ఒక్క డాలర్‌కు రూ.82.9 సమానంగా ఉంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ 5వ స్థానంలో ఉందని పాలక వర్గాలు గొప్పగా చెబుతున్నప్పటికీ రూపాయి విలువ మాత్రం రెండంకెల స్థాయి ర్యాంకింగ్‌లో ఉండటం గమనార్హం. బహ్రెయినీ దినార్ రూ.220.4 (2.65 డాలర్లు)తో రెండో స్థానంలో ఉంది.

ఆ తర్వాత వరుస స్థానాల్లో ఒమన్ రియాల్ (రూ.215.84 లేదా 2.60 డాలర్లు), జోర్డాన్ దినార్ (రూ.117.10 లేదా 1.141 డాలర్లు), జిబ్రాల్టర్ పౌండ్ (రూ.105.52 లేదా 1.27 డాలర్లు), బ్రిటిష్ పౌండ్ (రూ.105.54 లేదా 1.27 డాలర్లు), కేమన్ దీవుల డాలర్ (రూ.99.76 లేదా 1.20 డాలర్లు), స్విస్ ఫ్రాంక్ (రూ.97.54 లేదా 1.17 డాలర్లు), యూరో (రూ.90.80 లేదా 1.09 డాలర్లు), అమెరికన్ డాలర్ (రూ.82.9)గా ఉన్నాయి. 1960 నుంచి కూడా కువైటీ దినార్ ప్రపంచంలోనే అత్యంత విలువైన కరెన్సీగా కొనసాగుతోంది. స్థిరమైన ఆర్థిక వ్యవస్థను కలిగి ఉండటం వల్లనే కువైట్ దినార్ అత్యంత విలువైన కరెన్సీగా కొనసాగుతోందని తెలిసింది. ఐక్యరాజ్యసమితి ప్రపంచంలోని 180 కరెన్సీలను అధికారికంగా గుర్తించింది. ఆయా దేశాల ఎగుమతులు, దిగుమతులు, ఫారెక్స్ రిజర్వులు, బంగారు నిల్వలు, రోజువారీ వాణిజ్యం ఆధారంగా నిత్యం కరెన్సీ విలువ మారుతోంది. ఈ జాబితాలో అమెరికా డాలర్ పదో స్థానంలో ఉండడం గమనార్హం.

ఎన్‌కోర్-ఆల్కమ్ అత్యాధునిక ప్లాంట్

- దేశంలో తొలి ఆటో రోబోటిక్ కేంద్రం



హైదరాబాద్: అల్యూమినియం డోర్స్, విండోస్ తయారీలో ఉన్న హైదరాబాద్ కంపెనీ ఎన్‌కోర్-ఆల్కమ్ గుజరాత్‌లోని సూరత్ వద్ద 1,80,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక ప్లాంటు నెలకొల్పుతోన్నట్లు ప్రకటించింది. ఈ ప్లాంటు కోసం కంపెనీ సుమారు రూ.60 కోట్లు వెచ్చిస్తోన్నట్లు వెల్లడించింది.

అల్యూమినియం డోర్స్, విండోస్ విభాగంలో భారత్‌లో తొలి ఆటో రోబోటిక్ ఫెసిలిటీ ఇదేనని ఎన్‌కోర్-ఆల్కమ్ ఫౌండర్, సిఎండి అవుతు శివ కోటి రెడ్డి తెలిపారు. జర్మనీ సాంకేతికతతో రోజుకు 30వేల చదరపు అడుగుల తయారీ సామర్థ్యంతో మార్చికల్లా ఈ కేంద్రం అందుబాటులోకి రానుందన్నారు. పోటీ కంపెనీలతో పోలిస్తే తమ ఉత్పత్తులు 300 శాతం మెరుగ్గా ఉంటాయన్నారు. తమకు 60 కంపెనీలు క్లయింట్లుగా ఉన్నాయన్నారు. హైదరాబాద్ హెచ్ఐసిసిలో జనవరి 19 నుంచి జరిగే ఏస్‌టెక్ ట్రేడ్ ఫెయిర్‌లో వినూత్న ఉత్పత్తులను ప్రదర్శిస్తామని ఆల్కమ్ డైరెక్టర్ జయంతి భాయ్ మనుభాయ్ తెలిపారు.

స్మార్ట్ మీటర్ల కోసం వికాస్‌లైఫ్ కేర్ కొత్త సంస్థ ఏర్పాటు

హైదరాబాద్ : స్మార్ట్ మీటర్ల తయారీ కోసం రీసైక్లింగ్ సంస్థ వికాస్ లైఫ్‌కేర్ కొత్త భాగస్వామ్యంలో అనుబంధ సంస్థను ఏర్పాటు చేసింది. తన సబ్సిడరీ జెనీసెస్ గ్యాస్ సొల్యూషన్స్‌తో ఇంద్రప్రస్థ గ్యాస్ లిమిటెడ్ భాగస్వామ్యంతో కొత్తగా ఐజిఎల్ జెనీసెస్ టెక్నలాజీస్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీన్ని 49:51 నిష్పత్తితో ఏర్పాటు చేసింది. ఈ భాగస్వామ్యంలో స్మార్ట్ మీటర్ల తయారీ యూనిట్‌ను నెలకొల్పడానికి రూ.108 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడించింది. ఏడాదికి 10 లక్షల స్మార్ట్ మీటర్ల సామర్థ్యంతో 2024 జులై నుంచి అందుబాటులోకి తేనున్నట్లు పేర్కొంది.

కొత్త ఉద్యోగంపై 89 శాతం మంది దృష్టి

- లింక్డ్ ఇన్ అధ్యయనంలో వెల్లడి

న్యూఢిల్లీ : ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో నిపుణులు తమ కెరీర్ భద్రతపై మరింత దృష్టి కేంద్రీకరిస్తున్నారని లింక్డ్‌ఇన్ వెల్లడించింది. దేశంలోని ప్రతీ 10 మందిలో దాదాపు 9 మంది (88%) నిపుణులు 2024లో కొత్త ఉద్యోగాన్ని పరిశీలిస్తున్నారని లింక్డ్‌ఇన్ తాజా 'జాబ్స్ ఆన్ ది రైజ్ లిస్ట్' అధ్యయనంలో పేర్కొంది. ఇది ఏడాదికేడాదితో పోల్చితే 2023లో 4 శాతం పెరిగిందని పేర్కొంది. లింక్డ్‌ఇన్ డాటా దాని ప్లాట్‌ఫారమ్‌లో జాబ్ సెర్చ్ యాక్టివిటీ 2022తో పోలిస్తే 2023 సంవత్సరంలో 9 శాతం పెరిగిందని పేర్కొంది.

సామ్‌సంగ్ ఫ్యూచర్ ఫెస్ట్ ఆఫర్లు

న్యూఢిల్లీ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ తన టెలివిజన్లపై అద్భుత ఆఫర్లను అందిస్తున్నట్లు తెలిపింది. నియో క్యూఎల్ఇడి4కె, 8కె, క్యుఎల్ఇడి, క్రిస్టిల్ 4కె యుహెచ్‌డి తదితర 55 అంగుళాల పైబడిన పెద్ద టివిలపై క్యాష్‌బ్యాక్‌ను ప్రకటించింది. ఆయా టివిలపై రూ.1,24,999 విలువ గల గెలాక్సీ ఎస్23 అల్ట్రా స్మార్ట్‌ఫోన్, రూ,37,990 విలువ చేసే వైర్‌లెస్ సౌండ్‌బార్‌లను ఉచితంగా ఇస్తోన్నట్లు పేర్కొంది.


కేరళ, కర్నాటక, తమిళనాడు, హిమాచల్, గుజరాత్ భేష్

- అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న రాష్ట్రాలుగా ప్రతిభ
- రాష్ట్రాల స్టార్టప్ ర్యాంకింగ్-2022 నాలుగో ఎడిషన్ వెల్లడి

న్యూఢిల్లీ: రాష్ట్రాల స్టార్టప్ ర్యాంకింగ్ (2022) నాలుగో ఎడిషన్‌లో కేరళ, కర్నాటక, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్‌లు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాయి. వర్ధమాన వ్యాపారవేత్తలను ప్రోత్సహించటం కోసం స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయటానికి వారి(రాష్ట్రాల) చొరవలపై ర్యాంకింగ్ ఆధారపడి ఉంటుంది. 'బెస్ట్ పెర్ఫార్మర్' అనేది టాప్ మోస్ట్ స్టార్టప్ ర్యాంకింగ్ స్థాయి. ఆ తర్వాత స్థానం 'టాప్ పెర్ఫార్మర్' టైటిల్‌ది.

బెస్ట్ పెర్ఫార్మర్ జాబితాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉన్నది. గుజరాత్ వరుసగా నాలుగోసారి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచగా, కర్నాటక వరుసగా రెండో ఏడాది ఆ స్థానాన్ని గెలుచుకున్నది. తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్‌లు 'టాప్ పెర్ఫార్మర్' రాష్ట్రాల జాబితాలో ఉన్నాయి. కేరళ గత మూడేండ్లుగా 'టాప్ పెర్ఫార్మర్' టైటిల్‌ను గెలుచుకున్నది.

ఇది గర్వకారణం : కేరళ సీఎం



నాలుగో ఎడిషన్‌లో కేరళ అగ్రస్థానంలో నిలవటం గర్వకారణమని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. స్టార్టప్ మిషన్ కింద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించటంలో కేరళ తిరుగులేని నిబద్ధతకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. ఇది నాలెడ్జ్ ఎకానమీగా మారే మా అవకాశాలను ప్రోత్సహిస్తుందని సీఎం వివరించారు. ఆధునిక సాంకేతికత, విధాన మద్దతుతో శక్తివంతమైన పర్యావరణ వ్యవస్థ, ఇంక్యుబేషన్ సిస్టమ్‌ను కొనసాగించటానికి కట్టుబడి ఉన్న చర్యలను అనుసరించి రాష్ట్రం ఈ ఫలితాన్ని సాధించిందని కేరళ స్టార్టప్ మిషన్(కేఎస్‌యూఎం) చీఫ్ ఎగ్జిక్యూటివ్ అనూప్ అంబికా అన్నారు.

కేరళ కేఎస్‌యూఎం కింద 5,000 స్టార్టప్‌లను నమోదు చేసింది. వాటిలో 250 మార్కెట్‌లోకి ప్రవేశించాయి. 100కి పైగా మహిళా పారిశ్రామికవేత్తలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 50 ఇంక్యుబేటర్లను కలిగి ఉన్నది. పెట్టుబడులను సమీకరించటానికి అవగాహన కార్యక్రమాలు, ప్రాజెక్టులను చురుకుగా ప్రోత్సహిస్తున్నది.

ప్రదర్శనకు హెచ్‌ఏఎల్ హిందుస్థాన్-228 ఎయిర్‌క్రాఫ్ట్







నేటి నుంచి వింగ్స్ ఇండియా

నవ తెలంగాణ - బిజినెస్ బ్యూరో

ప్రభుత్వ రంగంలోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఎఎల్) తన హిందుస్థాన్-228 ఎయిర్‌క్రాఫ్ట్, ధవ్ ఛాపర్‌ను ప్రదర్శనకు పెడుతున్నట్లు ప్రకటించింది. శుక్రవారం నుంచి హైదరాబాద్‌లో ఇన్ వింగ్స్ ఇండియా 2024 ప్రదర్శన ప్రారంభం కానుంది. జనవరి 18-21 వరకు ఇక్కడి బేగంపేట విమానాశ్రయంలో జరుగనుంది. హిందుస్థాన్ 228 ఎయిర్‌క్రాఫ్ట్ అనేది ప్రాంతీయ కనెక్టివిటీ స్కీమ్, ఉడాన్ కింద స్వల్ప దూరపు విమాన మార్గాలలో రిమోట్ ప్రాంతీయ కనెక్టివిటీని అందించడానికి హెచ్‌ఎఎల్ స్వదేశీంగా వీటిని అభివృద్ధి చేసినట్లు హెచ్‌యుఎల్ సిఎండి (అడిషనల్ చార్జ్) సిబి అనంత క్రిష్ణ తెలిపారు. వింగ్స్ ఇండియాలో వివిధ ప్రాజెక్టుల కోసం తమ వ్యాపార భాగస్వాములతో ఒప్పందాలపై సంతకాలు చేయడంతో పాటు ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారులు, కస్టమర్‌లతో వ్యాపార సమావేశాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.

భారతదేశంలో ప్రాంతీయ కనెక్టివిటీని పెంచడానికి 'మేడ్ ఇన్ ఇండియా' ఫిక్స్‌డ్ వింగ్ సివిల్ ఎయిర్‌క్రాఫ్ట్ చొరవను పోత్సహిస్తున్నామని తెలిపారు. "డార్నియర్-228, హెచ్ఎస్-748 టర్బోప్రాప్ ఎయిర్‌లైనర్ వంటి విమానాలను తయారు చేయడంలో కంపెనీ తన బలాన్ని ఉపయోగించుకుంటుంది.

ప్రాంతీయ రవాణా ఎయిర్‌క్రాఫ్ట్ వంటి పౌర విమాన కార్యక్రమాలకు తన సామర్థ్యాలను విస్తరింపజేస్తోంది. హెచ్‌ఎఎల్ కూడా ఎంఆర్‌ఒ (నిర్వహణ, నిర్వహణ, మరమ్మత్తు) కార్యకలాపాలలోకి ప్రవేశించనుంది" అని అనంత క్రిష్ణ తెలిపారు.

విద్యుత్ ఒప్పందాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి

జమ్మూకాశ్మీర్ పాలనా యంత్రాంగానికి సీపీఐ(ఎం) డిమాండ్



శ్రీనగర్ : రాజస్థాన్ ఉర్జా వికాస్ అండ్ ఐటీ సర్వీసెస్ లిమిటెడ్‌తో రాటిల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్, జమ్మూ కాశ్మీర్ విద్యుత్ అభివృద్ధి కార్పొరేషన్లు ఇటీవల కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని సీపీఐ(ఎం) నేత మహ్మద్ యూసుఫ్ తరిగామి తీవ్రంగా వ్యతిరేకించారు. 40ఏండ్లపాటు విద్యుత్‌ను తీసుకోవడానికి కుదిరిన ఈ ఒప్పందం ఎంతమాత్రమూ సమర్థనీయం కాదని పేర్కొన్నారు. పైగా జమ్మూ కాశ్మీర్ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ఈ ఒప్పందం వ్యతిరేకంగా వుందన్నారు. తీవ్ర విద్యుత్ కొరతతో జమ్మూకాశ్మీర్ ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఈ ఒప్పందం కుదిరింది. టారిఫ్‌లు భరించలేని విధంగా పెరగడంతో ప్రజల ఇబ్బందులు మరింత పెరిగాయని తరిగామి పేర్కొన్నారు. నష్టాలను తగ్గించడానికి బదులుగా, మన వనరులను ఇతర రాష్ట్రాలకు అప్పగించడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. జమ్మూకాశ్మీర్ పాలనా యంత్రాంగం తీసుకున్న ఈ నిర్ణయం అన్యాయమైనదని అన్నారు. ప్రజలను మరింత కష్టాల పాల్జేసేలా ఈ ఒప్పందం కుదుర్చుకున్నారని విమర్శించారు. తక్షణమే ఈ ఒప్పందాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించి రాసిన లేఖను విద్యుత్ శాఖ మంత్రిత్వశాఖకు అందజేశారు.

పాక్, ఇరాన్‌ల మధ్య దెబ్బతిన్న దౌత్య సంబంధాలు

ఇరాన్‌లో తమ రాయబారిని వెనక్కి పిలిపించిన పాక్

ఇస్లామాబాద్ : ఇరాన్‌లోని తమ రాయబారిని పాకిస్తాన్ బుధవారం వెనక్కి పిలిపించింది. పాకిస్తాన్‌లో సున్నీ వేర్పాటువాద గ్రూపు స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ దాడులు జరిపిన మరుసటి రోజు పాక్ ఈ చర్య తీసుకుంది. పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి ముంతాజ్ జహ్రా ఈ విషయాన్ని వెల్లడించారు. తమ గగన తలాన్ని ఉల్లంఘించి, ఇద్దరు చిన్నారుల మృతికి కారణమయ్యారంటూ పాకిస్తాన్ ఈ దాడిని తీవ్రంగా నిరసించింది. మంగళవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత ఇరాన్ విదేశాంగ శాఖకు తమ నిరసనను పాక్ తెలిపింది. ఇరాన్ రాయబారిని పిలిపించి పాక్ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించిన ఈ దాడిని తీవ్రంగా ఖండించినట్లు తెలియజేసింది. ఈ దాడి పర్యవసానాలకు బాధ్యత కచ్చితంగా ఇరాన్‌దేనని స్పష్టం చేసింది. ఇస్లామాబాద్‌లోని ఇరాన్ రాయబారి ప్రస్తుతం సొంత దేశంలో పర్యటిస్తున్నారు. ఆయనను తిరిగి పాక్‌కు వచ్చేందుకు అనుమతించేది లేదని పాక్ పేర్కొంది.

ఈ దాడి నేపథ్యంలో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ నెల ఆరంభంలో ఆత్మాహుతి బాంబుదాడులకు పాల్పడి 90మంది మరణానికి కారణమయ్యారంటూ ఇరాక్, సిరియాల్లోని ఇస్లామిక్ స్టేట్ లక్ష్యాలపై ఇరాన్ దాడులు చేసింది.

ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై విచారణ వాయిదా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై విచారణ వాయిదా పడింది. బుధవారం సుప్రీం కోర్టులో విచారణ రాగా ధర్మాసనం కూర్చోవడం లేదని, విచారణకు మరో తేదీని వెల్లడిస్తామని కేసును విచారిస్తున్న జస్టిస్ అనిరుద్ధ బోస్ వెల్లడించారు. ఫైబర్ నెట్ కేసులో తన అనుకూల వర్గానికి కాంట్రాక్ట్ ఇచ్చారని, వందల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఆరోపిస్తూ టీడీపీ అధినేత చంద్రబాబుపై సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా కోర్టు పరిశీలించి ముందస్తు బెయిల్‌ను నిరాకరించింది. దీంతో చంద్రబాబు హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై బుధవారం జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలాఎం. త్రివేదీల ధర్మాసనం విచారణ జరపాల్సి ఉండగా విచారణ వాయిదా వేసింది.

భారత విద్యార్థులకు 'దౌత్య' శాపం



- తక్కువ అనుమతులు జారీ చేస్తున్న కెనడా
- భారతీయులకు స్టడీ పర్మిట్ల సంఖ్య

త్వరలో పెరిగే అవకాశం లేదు : కెనడా స్పష్టీకరణ

న్యూఢిల్లీ : కెనడా, భారత్‌ల మధ్య దౌత్య సంబంధాల వివాదం భారత విద్యార్థుల మీద పడుతున్నది. కెనడా భారతీయ విద్యార్థులకు తక్కువ అధ్యయన అనుమతులను జారీ చేసింది. ఈ అనుమతులు 86 శాతం తగ్గినట్టు సమాచారం. ఈ విషయాన్ని రాయిటర్స్ నివేదించింది.

గతేడాది జూన్‌లో వాంకోవర్‌లో జరిగిన సిక్కు వేర్పాటువాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్యలో భారత ప్రభుత్వ ఏజెంట్ల ప్రమేయం ఉందని కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో ఆరోపించిన తర్వాత, భారత్, కెనడా మధ్య ఇప్పటికే దెబ్బతిన్న సంబంధాలు సెప్టెంబర్ నుంచి చాలా ఉద్రిక్తంగా మారాయి. కెనడా ప్రధాని ఆరోపణలను భారత్ ఆ సమయంలోనే కొట్టిపారేసిన విషయం విదితమే.

2023 మూడో త్రైమాసికంలో భారతీయ విద్యార్థులకు జారీ చేసిన 1.08 లక్షల పర్మిట్ల నుంచి, డిసెంబర్ 31తో ముగిసిన త్రైమాసికంలో ఈ సంఖ్య 86 శాతం తగ్గి 14,910కి పడిపోయిందని ప్రభుత్వ డేటాను ఉటంకిస్తూ రాయిటర్స్ నివేదించింది.

కెనడాలో చదువుకోవటానికి తక్కువ మంది భారతీయ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవటం దీనికి కారణం. అలాగే, అలాంటి అనుమతులను ప్రాసెస్ చేయగల కెనడియన్ దౌత్యవేత్తలను కూడా భారత్ తొలగించింది. భారత ప్రభుత్వం తమ దౌత్యపరమైన మినహాయింపులను ఉపసంహరించుకుంటామని బెదిరించటంతో కెనడా గతేడాది అక్టోబర్‌లో భారత్ నుంచి 62 మంది దౌత్యవేత్తలలో 41 మందిని ఉపసంహరించుకున్నది. "భారతదేశంతో మా సంబంధం నిజంగా భారత్ నుంచి చాలా దరఖాస్తులను ప్రాసెస్ చేయగల మా సామర్థ్యాన్ని సగానికి తగ్గించింది" అని కెనడియన్ ఇమ్మిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ రాయిటర్స్‌తో అన్నారు. భారతీయులకు ఇచ్చే స్టడీ పర్మిట్ల సంఖ్య త్వరలో పెరిగే అవకాశం లేదని మిల్లర్ తెలిపారు.

అంత ప్రతికూలత ఎందుకు?

విద్వేష ప్రసంగాల నిరోధంపై ప్రశ్నించిన సుప్రీం కోర్టు



న్యూఢిల్లీ : విద్వేష ప్రసంగాలు పునరావృతం కాకుండా నిలువరించేందుకు పోలీసులు, స్థానిక అధికారులు తీసుకునే చర్యలను ఎందుకు అంత ప్రతికూలంగా చూస్తున్నారో చెప్పాలంటూ సుప్రీం కోర్టు బుధవారం పిటిషనర్లను కోరింది. షహీన్ అబ్దుల్లా తరపున వాదనలు వినిపిస్తున్న సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ మాట్లాడుతూ, సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలతో విద్వేష ప్రసంగాలు ఆగలేదన్నారు. మతోన్మాద వ్యాఖ్యలు, విమర్శలు కొనసాగుతూనే వున్నాయన్నారు. అలా మాట్లాడిన వారు ఎలాంటి శిక్షలు లేకుండా తప్పించుకుంటున్నారన్నారు. చాలా కేసుల్లో పోలీసు అధికారులు మౌన ప్రేక్షకుల్లా చూస్తూ వూరుకుండిపోతున్నారన్నారు. ఈ విషయంలో తక్షణమే సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని కోరారు. విద్వేష ప్రసంగాలు ప్రతిసారీ కొనసాగుతూనే వున్నాయన్నారు. గతంలో విద్వేష ప్రసంగాలపై అధికారులు చర్యలు తీసుకున్నారని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన బెంచ్ పేర్కొంది. కోర్టు జారీ చేసిన ఆదేశాలతో పరిస్థితులు కొంత మారాయన్నారు. దాన్ని ఎందుకు ప్రతికూలంగా చూస్తున్నారని కోర్టు ప్రశ్నించింది. "మేం దాన్ని వ్యతిరేకంగా చూడడం లేదని, భవిష్యత్ గురించి ఆందోళన చెందుతున్నాం" అని సిబల్ చెప్పారు. సిబల్ క్లయింట్ దాఖలు చేసిన పిటిషన్‌పై బెంచ్ విచారణ జరిపింది. హిందూ జనజాగృతి సమితి నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల్లో వక్తలు బహిరంగంగానే ముస్లింలను చెడ్డగా చిత్రీకరిస్తూ,, వారిని బహిష్కరించాల్సిందిగా పిలుపిస్తున్నారని ఆ పిటిషన్ పేర్కొంది. చివరగా జనవరి 3వ తేదీన మహారాష్ట్ర షోలాపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ముస్లింలను లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు చేశారని సిబల్ పేర్కొన్నారు. హిందూ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలనే పిలుపుతో తిరిగి జనవరి 7వ తేదీన కూడా అదే సంస్థ అనేక కార్యక్రమాలను నిర్వహించిందన్నారు. ముస్లింలు లవ్ జిహాద్‌లకు పాల్పడుతున్నారంటూ ప్రజల్లో ప్రచారం కల్పించాలనే పేరుతో అనేక పుస్తకాలను ప్రచురించారన్నారు. గురువారం (18న) మహారాష్ట్రలోని యవత్మాల్‌లో బహిరంగ కార్యక్రమాలు నిర్వహించాలని కూడా ఈ సంస్థ ప్రణాళిక వేసిందని సిబల్ పేర్కొన్నారు. అటువంటి కార్యక్రమాలకు అస్సలు అనుమతి ఇవ్వకుండా రాష్ట్రాల్లోని అధికారులను ఆదేశించాలని ఆయన సుప్రీం కోర్టును కోరారు. పిటిషన్‌లో పేర్కొన్న వ్యక్తులు సుప్రీం కోర్టులో పక్షాలుగా హాజరయ్యారా అని జస్టిస్ దత్తా, సిబల్‌ను ప్రశ్నించారు. 'వారిని విచారించకుండానే మేం ఆదేశాలు జారీ చేయాలని మీరనుకుంటున్నారా? విచారణకు కూడా కొన్ని ప్రాథమిక సూత్రాలుంటాయి.' అని అన్నారు. రక్షణ కల్పించాల్సిన ప్రాథమిక హక్కులు కూడా వుంటాయని సిబల్ అన్నారు.

పాలస్తీనా ఏర్పడకపోతే ఇజ్రాయిల్‌కు భద్రత లేదు

- అమెరికా వ్యాఖ్యలు
- ఇజ్రాయిల్‌కు భద్రతా సాయంపై షరతులు వద్దు
- అమెరికా సెనెట్‌లో వీగిన తీర్మానం
- తుల్కారెమ్ శరణార్థి శిబిరంపై 9గంటలకుపైగా దాడులు

దావోస్ (స్విట్జర్లాండ్), గాజా : పాలస్తీనా దేశం ఏర్పడేందుకు ఒక మార్గాన్ని రూపొందించాల్సిన అవసరం వుందని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ అన్నారు. స్విస్ రిసార్ట్ డావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యుఇఎఫ్) వార్షిక సమావేశాల్లో ఆయన ప్రసంగించారు. పాలస్తీనా దేశ ఏర్పాటుకు మార్గాన్ని రూపొందించలేకపోతే ఇజ్రాయిల్‌కు నిజమైన భద్రత రాదని ఆయన వ్యాఖ్యానించారు. ఇజ్రాయిల్‌ను మధ్య ప్రాచ్యంలోకి తీసుకువచ్చినట్లైతే, ఇరాన్‌ను, అలాగే దాని మిత్రులను ఏకాకిని చేసేందుకు ఆ ప్రాంతమంతా ఒకటిగా అవుతుందని బ్లింకెన్ పేర్కొన్నారు. దీంట్లో చాలా క్లిష్టమైన, సవాలు చేసే నిర్ణయాలు వున్నాయన్నారు. ఇలాంటి వాటికి పారదర్శకమైన దృక్పథం అవసరమని అన్నారు. ఇజ్రాయిల్‌ను ఈ ప్రాంతంలోకి కలుపుకోవడంపై అరబ్, ముస్లిం నేతల వైఖరి విరుద్ధంగా వుందన్నారు. ప్రస్తుతం మధ్య ప్రాచ్యంలో నెలకొన్న అత్యవసర పరిస్థితుల్లో ఇది చాలా అవసరమై వుందని ఆయన వ్యాఖ్యానించారు.

ఇజ్రాయిల్‌కు భద్రతాపరమైన సాయాన్ని అందించడంపై షరతులు విధించాలని కోరుతున్న తీర్మానాన్ని అమెరికా సెనెట్ తిరస్కరించింది. మంగళవారం పొద్దుపోయిన తర్వాత సెనెటర్లు మెజారిటీ సంఖ్యలో ఈ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేశారు. గాజాలో సాగిస్తున్న సైనిక ఆపరేషన్లలో మానవ హక్కుల ఉల్లంఘనలకు ఇజ్రాయిల్ పాల్పడిందా? లేదా? అని పరిశీలిస్తూ 30రోజుల్లోగా విదేశాంగ శాఖ నివేదిక ఇవ్వాలని, ఉల్లంఘనలకు పాల్పడితే ఇజ్రాయిల్‌కు భద్రతాపరమైన సాయాన్ని స్తంభింప చేయాలని ఆ తీర్మానం కోరుతోంది. వందమంది సభ్యులు గల సెనెట్‌లో ఆ తీర్మానాన్ని పక్కకు పెట్టాలంటూ 72మంది సెనెటర్లు ఓటు వేశారు. 11మంది మాత్రమే తీర్మానానికి మద్దతుగా ఓటు వేశారు.

వెస్ట్‌బ్యాంక్‌లో డ్రోన్ దాడులు, సైనిక బలగాల దాడి

ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయిల్ మిలటరీ డ్రోన్ దాడులను ముమ్మరం చేసింది. మరోవైపు పదాతి దాడులతో కూడా చెలరేగిపోతోంది. ఈ దాడుల్లో ఏడుగురు మరణించగా, అనేకమంది గాయపడ్డారు. ఖాన్ యూనిస్‌లోని తమి మిలటరీ ఫీల్డ్ ఆస్పత్రి తీవ్రంగా దెబ్బతిందని జోర్డాన్ ఆర్మీ ప్రకటించింది. ఇజ్రాయిలీ బందీలకు ఔషధాలను అందించడానికి ప్రతిగా గాజాలోకి మందులు, ఇతర సహాయాన్ని పంపించేందుకు ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ఖతార్ తెలిపింది. ఇప్పటివరకు వరకు గాజాలో 24,448మంది మరణించగా, 61,504మంది గాయపడ్డారు. గాజాలో ప్రతి ఒక్కరూ ఆకలితో బాధ పడుతున్నారని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల నిపుణులు తెలిపారు. గాజాను దిగ్బంధించి, సహాయం అందకుండా చేయడంతో పరిస్థితుల దారుణంగా వున్నాయన్నారు.

తుల్కారెమ్ శరణార్థి శిబిరంపై తొమ్మిది గంటల నుండి ఏకధాటిగా దాడులు కొనసాగుతునే వున్నాయి. ఇజ్రాయిల్ సైనికులు ఇంటింటికీ తిరుగుతూ కనిపించిన వారందరిపై దాడి చేస్తున్నారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. తలుపులు తెరవకపోతే బలవంతంగా బద్దలు కొట్టి మరీ లోపలకు ప్రవేశిస్తున్నారని చెప్పారు. మూకుమ్మడిగా బంధించి, పొలాల్లో వారిని విచారిస్తున్నారన్నారు.

భూగర్భ జలం కలుషితమయం

- హర్యానాలోని 18 జిల్లాల్లో ఇదే పరిస్థితి
- అధిక స్థాయిలో ఆర్సెనిక్, ఫ్లోరైడ్‌లు

చండీగఢ్ : బీజేపీ పాలిత రాష్ట్రం హర్యానాలో స్వచ్ఛమైన నీరు దొరకటమే కష్టంగా మారుతున్నది. ప్రమాదకర మూలకాల కారణంగా ఇక్కడి భూగర్భ జలాలు విషపూరితంగా మారుతున్నాయి. హర్యానాలోని 18 జిల్లాల్లోని 51 ఆవాసాలలో భూగర్భ జలాలు ఆర్సెనిక్‌తో కలుషితమైనట్టు నిర్ధారణ అయింది. ఉండాల్సిన స్థాయి కంటే అనేక రెట్లు అధికంగా విషపూరిత మూలకాలు ఉన్నట్టు వెల్లడైంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ఆర్సెనిక్‌ను విషపూరిత మూలకంగా గుర్తించింది. త్రాగునీటిలో అధిక ఆర్సెనిక్ స్థాయిలు.. క్యాన్సర్, చర్మ గాయాలు, హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహంతో ముడిపడి ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

పెండింగ్ ఉపకారవేతనాలు ఇప్పించండి

- డీఎంఈకి టీజూడా వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు, జూనియర్ రెసిడెంట్ డాక్టర్లకు ఉపకారవేతనాలు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (టీజూడా) ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు బుధవారం అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కౌశిక్ కుమార్ పింజరాల, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.కె.అఖిల్ కుమార్ నేతృత్వంలో నాయకులు రాష్ట్ర వైద్యవిద్య సంచాలకురాలు డాక్టర్ త్రివేణికి వినతిపత్రం సమర్పించారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు నాలుగు నెలల నుంచి ఉపకారవేతనాలు చెల్లించలేదని తెలిపారు. ఇతర పోస్ట్ గ్రాడ్యుయేట్లకు రెండు నెలల నుంచి పెండింగ్‌లో ఉండటంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతూ ఆందోళనకు గురవుతున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రతి నెలా 15 వరకు ఉపకారవేతనాలు అందేలా గ్రీన్ ఛానల్‌ను ఏర్పాటు చేస్తామని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ హామీ ఇచ్చారని వారు గుర్తుచేశారు. అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న రెసిడెంట్ డాక్టర్ల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో టీజూడా నాయకులు డాక్టర్ దీపాంకర్, డాక్టర్ లౌక్య, డాక్టర్ వంశీ, డాక్టర్ ఇస్సాక్ ఉన్నారు.